PUBLISHED FROM RAJAHMUNDRY, TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

9-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 98, పేజీలు : 12 వెల : 6.50



## మణిపూర్ నుంచి
# తిరిగివచ్చిన విద్యార్థులు
### ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్ చేరిక

**విజయవాడ, మే8, ప్రభాతవార్త ప్రతినిధి:** మణిపూర్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సురక్షితంగా సోమవారం ప్రత్యేక విమానాల్లో హైదారాబాద్, కోలకత్తాచేరుకున్నారు. వారిని తిరిగి వారి వారి స్వస్థలాలకు పంపించేందుకు ఎపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. మణిపూర్‌లో అక్కడి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో హింస చెలరేగింది. గిరిజనులు, గిరిజనేతరుల మధ్య హింసాత్మక ఘర్షణలతో ఆరాష్ట్రం అట్టుడుకుతోంది. ప్రార్థనా స్థలాలు, వాహనాలకు నిరసన కారులు నిప్పంటించి భారీగా ఆస్తి, ప్రాణనష్టం కలిగించారు. ఈ పరిస్థితుల్లో తెలుగు విద్యార్థులు భయానకమైన

≫2

# సిక్కుల సంక్షేమానికి కార్పొరేషన్



సోమవారం సిఎం జగన్‌ను కలిసిన సిక్కుమత పెద్దలు

## గురునానక్ జయంతి సందర్భంగా కార్తీక పౌర్ణమినాడు సెలవు
## సిక్కులకోసం మైనారిటీ విద్యా సంస్థ ఏర్పాటుకు సహకారం: సిఎం జగన్

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిక్కుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తామని, ఇందుకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.వచ్చే మంత్రివర్గంలో ఇందుకు సంబంధించి తీర్మానం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రానికి చెందిన పలువురు సిక్కుమత పెద్దలు ఏపీ స్టేట్ మైనార్టీస్ కమీషన్ సభ్యుడు జితేందర్‌జిత్‌సింగ్ నేతృత్వంలో సిఎం వైఎస్ జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలిసారు.సిక్కు మత పెద్దలు సిఎం జగన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి సన్మానించారు.ఆయనను ఘనంగా సన్మానించారు.సిక్కు సంప్రదాయసిద్ధంగా ఆయన శిరస్త్రాణం పెట్టారు. సంప్రదాయక కరవాలాన్ని అందించారు.

అనంతరం సిఎం జగన్ వారితో సమావేశమయ్యారు. వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పందర్భంగా సిక్కుపెద్దలు ఒక శతాబ్దం కిందటి నుంచి రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో తమ సిక్కు మతస్తులందరం నివాసముంటున్నట్లు సిఎం జగన్‌కు తెలిపారు. వాణిజ్య, సామాజిక, ఆర్థిక రంగాల్లోను, ఆధ్యాత్మికంగా తాము కీలకంగానే ఉంటున్నామన్నారు. అయితే తమలో అనేక కుటుంబాలు సామాన్య, మధ్యతరగతి జీవనాన్ని సాగిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగాను, విద్యా, వైద్యం పరంగాను అనుకున్నంత ప్రగతిని

≫2

# తిరుమలలో మళ్లీ నిఘా వైఫల్యం!



### మొన్న డ్రోన్ కెమెరా చిత్రీకరణ.. ఉగ్రవాదుల పేరుతో మెయిల్... నేడు సెల్‌ఫోన్ కెమెరాలో ఆనందనిలయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందు పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతపై ఇటీవల కాలంలో నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు ప్రస్ఫుటమవుతోంది. పోలీసు, విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి, ఆక్టోపస్ బల గాలతో బాటు టిటిడి సెక్యూరిటీ వ్యవస్థ 24 గంటలూ అప్రమత్తంగానే వ్యవహరిస్తున్నట్లు చెబుతున్నా ఆలయ భద్రత విషయంలో లోపాలు వెలుగు చూస్తున్నాయి. ఓ వైపు మూడంచెల తనిఖీలు నిర్వహిస్తూ...చీమ చిటుక్కుమన్నా ఆగమేఘాలపై రంగం లోకిదిగే భద్రత దళాలు అప్రమత్తంగా ఉంటున్నా .... చిన్నపాటి లోపాలు ఏడుకొండలస్వామి ఆలయ రక్షణకు అవాంతరాలుగా మారుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా నాలుగు నెలల క్రిందట ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన సిబ్బంది డ్రోన్‌కెమెరాను ఏకంగా గోవిందుని ఆలయం ముందు ఆస్థానమండపం వద్ద నుంచి ఆలయం పైభాగం పరిసరాలు చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రసారం చేయ

≫2

## నేటి నుంచి 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

**విజయవాడ, మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** సంతృప్త స్థాయిలో ప్రజావినతుల పరిష్కారమే లక్ష్యంగా ఎపి ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమాన్ని అమలులోకి తెస్తోంది. "జగనన్నకు చెబుదాం" పేరిట ఈ కార్యక్రమం అమలులోకి వస్తోంది. 1902 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా నేరుగా సిఎం జగన్‌కు తమ సమస్యలను ప్రజలు వివరించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తోంది. సిఎం జగన్ ఈ కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభిస్తారు.ప్రతి వినతి పరిష్కారం అయ్యే విధంగా ఈ కార్యక్రమంలో ట్రాకింగ్ ఉంటుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుఐన నాణ్యమైన పరిష్కారం

≫2

## హిందుపురం వన్‌టౌన్ సిఐ ఇస్మాయిల్‌పై
# హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** హిందుపురం వన్‌టౌన్ సిఐ ఇస్మాయిల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అడ్వకేట్ కమీషనర్‌గా వెళ్లిన న్యాయవాది,కోర్టు సిబ్బందిపై సిఐ దురుసు ప్రవర్తనను హైకోర్టు ధర్మాసనం సుమోటో ఫిర్యాదుగా తీసుకుని విచారణ జరిపింది. జ్యూడిషియల్ అధికారిపై దాడి, సీఐ ప్రవర్తన కోర్టు విధులను ఆటంక పరచడమేనని వ్యాఖ్యానించింది. హిందుపురం సీఐపై కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది.హిందుపురం వన్‌టౌన్ పరిధిలో ఓ వ్యక్తిని పోలీసులు అక్రమ నిర్భందంలో ఉంచారన్న ఆరోపణలు రావడంతో అక్కడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అడ్వేకేట్ కమీషన్‌ను ఏర్పాటు చేసారు..అడ్వకేట్ కమిషనర్ న్యాయవాది పి.ఉదయ్‌సింహారెడ్డిని నియమించారు.నిర్భందంలో ఉంటే ఆ వ్యక్తిని తమ ముందు హాజరుపరచాలని కోర్టు ఆదేశించింది.దీంతో కోర్టు ఆదేశాల మేరకు 2022 అక్టోబర్ 1 హిందుపురం వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు.గిరిష్ అనే వ్యక్తి అక్రమ నిర్భంధంలో ఉన్నారని, పోలీసులు కొట్టినట్లు గుర్తించారు. గిరీష్‌ను కోర్టుకు తీసుకు

≫2




# కర్ణాటకలో ముగిసిన ఎన్నికల ప్రచారం



కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా సోమవారం బెంగళూరులో ఒక బస్సులో ఎక్కి ప్రయాణికులతో మాట్లాడుతున్న రాహుల్

**● చివరి రోజున రాహుల్ వినూత్న ప్రచారం ● బస్సులో మహిళలతో ముచ్చటించిన కాంగ్రెస్ నేత**

**బెంగళూరు, మే 8:** కర్నాటకలో ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. కర్నాటక అసెంబ్లీలో మొత్తం 224 స్థానాలుండగా..ఈ నెల 10న ఒకే విడతలో పోలింగ్ జరగనున్నది. 13న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 2613మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను ఎన్నికల సంఘం ఇప్పటికే పూర్తి చేసింది. అవసరమైన భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించింది. ముందస్తు సర్వేల ప్రకారం ప్రధాన పోటీ అధికార బీజేపీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్యేనని వెల్లడైంది. అయితే, జెడి(ఎస్) కూడా కొన్ని స్థానాలు గెలుచుకోనున్నది. చివరిరోజు ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఒకింత వెరైటీని ప్రదర్శించారు. బెంగళూరు కన్నింగ్‌హామ్ రోడ్డు పక్కన ఉన్న 'కేఫ్ కాఫీ డే' పాయింట్‌లో ఒక కప్పు కాఫీ తాగారు. పక్కనే బీఎంటీసీ బస్టాప్ ఉండగా, అక్కడ ఉన్న విద్యార్థులు, మహిళా ఉద్యోగులతో ఆ రాష్ట్ర సమస్యలపై ముచ్చటించారు. ఆ తర్వాత బస్సులో ప్రయాణిస్తూ మహిళలతో మాట కలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపడితే మహిళలకు ప్రకటించిన గృహలక్ష్మి పథకం, రాష్ట్రంలోని బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి వారికి వివరించారు. గృహలక్ష్మి పథకం కింద ఇంటి యజమానురాలికి నెలకు రూ.2000 చొప్పున ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొంది. కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించినవారిలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, పీసీసీ అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సీఎం సిద్దరామయ్య, తదితరులున్నారు.

**25 నియోజకవర్గాల్లో ప్రధాని మోదీ ప్రచారం**

మరోవైపు కర్నాటకలో మరోసారి అధికారం చేపట్టేందుకు బీజేపి తన సర్వశక్తుల్నీ వడ్డింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన నినాదాన్నే ఇక్కడా వల్లె వేసింది. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి..వాటిని లింగాయతులు, వక్కలిగ వర్గాలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. చివరి దశ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీని రంగంలోకి దించింది. 25 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో భారీ బహిరంగసభలు, మెగా రోడ్‌షోలను ప్రధాని నిర్వహించారు. బీజేపి జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ, యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, అస్సాం సీఎం బిశ్వశర్మ, కర్నాటక సీఎం బసవరాజ్ బొమ్మై, మాజీ సీఎం యెడియూరప్ప,కన్నడ సినిమా హీరో కిచ్చా సుదీప్, తదితర నేతలు తమ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం సాగించారు. జెడిఎస్ ప్రచారం మాత్రం ఏమంత హడావుడి లేకుండా సాగింది. రైతులకు పలు సంక్షేమ పథకాలను ఈ పార్టీ ప్రకటించింది. ప్రధానంగా రైతులు, వ్యవసాయ రంగం అభివృద్ధి ఎజెండాను ఈ పార్టీ తమ ఎన్నికల ప్రచారంలో చెప్పుకుంది. జెడిఎస్ వ్యవస్థాపకుడు హెచ్‌డి దేవెగౌడ, ఆయన కుమారుడు, మాజీ సీఎం కుమారస్వామి, తదితర నేతలు తమ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు.



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ యువసంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ. చిత్రంలో రేవంత్ రెడ్డి తదితరులు

## హైకోర్టు తీవ్ర ఆగ్రహం

>>వెల్లానని చెప్పగా, సిఐ ఇస్మాయిల్ అడ్వకేట్ కమిషనర్‌నూ దురుసుగా ప్రవర్తించారు. ఆయనపై చేయిచేసుకున్నారు. ఈ వ్యవహారంపై ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు గతంలో సీఐ ఇస్మాయిల్‌ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు వివరణ ఇవ్వాలని కోరింది.సిఐ ఇస్మాయిల్ ఇచ్చిన సమాధానం పట్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు సంతృప్తి చెందలేదు.ఈ అంశంలో డిజిపి నుంచి రెండు వారాల్లో వివరణ కోరాలని అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జితో పాటు అప్పటి జస్టిస్ బట్టు దేవానంద్ రిజిస్ట్రీకి స్పష్టం చేసారు.సకాలంలో డీజీపీ నుంచి సమాధానం రాలేదని న్యాయమూర్తి హైకోర్టు హైకోర్టు రిజిస్ట్రీ గతంలోనే తెలిపింది.తాజాగా ఈ కేసుపై విచారణను జరిపిన హైకోర్టు సీఐపై కోర్టు ధిక్కరణ చేపట్టాని ఆదేశాలు జారీ చేసింది.

## తిరిగివచ్చిన విద్యార్థులు

>>పరిస్థితులు చవిచూసారు.వారిని రాష్ట్రానికి రప్పించేందుకు అన్ని సహాయక చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేసారు.విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అక్కడ 161 మంది ఏపి విద్యార్థులున్నారని గుర్తించామని ప్రకటించారు.వారిని మణిపూర్‌లోని ఇంఫాల్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్, కోల్‌కత్తా తరలిస్తామని తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వ అధికారులు ఏవియేషన్ అధికారులతో సంప్రదించి,ప్రత్యేక విమానాల్లో రాష్ట్రానికి రప్పించడానికి అనుమతి తీసుకున్నారు.దీంతో మణిపూర్ నుంచి ప్రభుత్వ ఖర్చులతో విమానాల్లో విద్యార్థిని, విద్యార్థులు నేటి మధ్యాహ్నానికి హైదరాబాద్,కోల్‌కత్తా చేరుకున్నారు. మరి కొంతమంది విద్యార్థులు సాయంత్రానికి,రాత్రికి వారి,వారికి నిర్దేశించిన విమానాశ్రయాలకు చేరుకుంటారు.అక్కడ నుండి వారిని ప్రత్యేక బస్సుల్లో వారి పట్టణాలు, నగరాలకు తరలిస్తారు. ఏపి సమాచార శాఖ అందించిన వివరాలను అనుసరించి 106 మంది ఏపి విద్యార్థులు మణిపూర్ నుంచి హైదారాబాద్‌కు నేటి మధ్యాహ్నం చేరుకున్నారు.వారికి ఎంపీ మార్గాని భరత్ స్వాగతం పలికారు. అందరిని తమ స్వస్థలాలకు చేరుస్తామని తెలిపారు. మరో వైపు మణిపూర్‌నుంచి 55మంది విద్యార్థులు కోల్‌కత్తా చేరుకున్నారు. అక్కడనుంచి మొదట 27 మంది విద్యార్థులు మొదట విమానంలోనే హైదారాబాద్ చేరుకుంటారు. మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతానికి మరో 15 మంది విద్యార్థులు హైదరాబాద్‌కు విమానంలో చేరుకుంటారు.రాత్రికి మరో 13 మంది విద్యార్థులు కోల్‌కతా నుంచి హైదారాబాద్ చేరుకుంటారు.మన రాష్ట్రానికి చెందిన తెలుగు విద్యార్థులతో పాటు తెలంగాణా స్టూడెంట్స్‌ను హైదరాబాద్‌చేర్చారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు సమన్వయంతో ప్రత్యేక బస్సుల్లో విద్యార్థు లను స్వస్థలాలకు పంపిస్తున్నాయి. తమ పిల్లలను సురక్షితంగా రాష్ట్రానికి తరలించిన ఎపఇ ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు. సిఎం జగన్ ఈవిషయంలో అత్యంత సమన్వయంతో వ్యవహరించి, తమపిల్లలను క్షేమంగా రాష్ట్రానికి రప్పించడం సంతోషంగా ఉందని పలువురు తల్లిదండ్రులు వ్యాఖ్యానించారు. విద్యార్థులు మణిపూర్‌నుంచి రాష్ట్రానికి చేరకునేంతవరకు సిఎం జగన్ అధికార యంత్రాంగంతో పూర్తి సమన్వయంతోఉన్నారని సిఎం కార్యదర్శి ముత్యాలరాజు తెలిపారు.

## ఆనందనిలయం చిత్రీకరణపై చట్టరీత్యా చర్యలు: టిటిడి

**తిరుమల,మే 8(ప్రభాతవార్తప్రతినిధి):** తిరుమల ఆనందనిలయం పరిసరాలను చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని టిటిడి సివి ఎస్ఓ నరసింహకిషోర్ హెచ్చరించారు. దేవాదాయ శాఖ టిటిడి నిబంధనల మేరకు తిరుమల ఆలయం లోనికి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్లు, వీడియో చిత్రీకరణ పరికరాలు తీసుకెళ్లడం నిషేధం. అలాంటిది ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసిందని, దాదాపు రెండుగంటలు విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో భక్తులెవరో పెన్ కెమెరాతో వచ్చి ఇలా చేశారని అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. సిసిటివీల పుటేజీ ద్వారా సదరు భక్తుని గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పిన సివిఎస్ఓ సోమ వారంరాత్రికిరాత్రే ఓమహిళభక్తురాలని ఎలా చెప్పే శారనేదికూడా ఇప్పుడు అనుమానాలకు తావి స్తోంది. ఏది ఏమైనా ఈ భారీలోపం తప్పిదంపై టిటిడి ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇలాంటివాటిని అరికట్టలేరనేది భక్తులనుంచి వినిపిస్తున్న వాదనలు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:08/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 187148
2nd Prize Rs.7000/- 10186
3rd Prize Rs.3500/-
17016 18800 19047 22636 24415
25689 51953 58263 84196 89772
4th Prize Rs.200/-
1033 2756 3785 3832 4579 4873 5545
7311 8756 9667
5th Prize Rs.100/-
0620 0912 1930 3213 3923 4320 5746
6339 7023 8527
6th Prize Rs.50/-
0001 1089 3037 4504 5776 7485 9222
0008 1491 3238 4758 5865 7496 9242
0073 1629 3326 4835 5900 7513 9414
0097 1634 3418 4933 5910 7516 9446
0254 1790 3528 5011 6049 7540 9572
0315 1819 3716 5072 6127 7667 9590
0328 2083 3786 5092 6252 7735 9654
0492 2188 3807 5210 7070 8311 9742
0532 2244 3812 5234 7078 8419 9801
0557 2331 4054 5243 7101 8683 9923
0700 2795 4110 5334 7180 8862
0788 2891 4141 5355 7203 8961
0914 2910 4341 5523 7264 8986
1057 2977 4494 5525 7344 9041
1083 3008 4502 5578 7449 9104

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 568793
2nd Prize Rs.7000/- 46297
3rd Prize Rs.3500/-
43636 52129 52627 54217 57131
71978 90774 93737 94669 98746
4th Prize Rs.200/-
0891 1922 3148 3914 4260 5408 5498
9224 9244 9933
5th Prize Rs.100/-
0304 3391 4009 4407 5025 5314 5418
5611 6277 6574
6th Prize Rs.50/-
0023 1932 2937 4352 5637 6636 8850
0099 2053 3046 4463 5638 6637 8855
0314 2087 3120 4572 5666 6662 8923
0604 2117 3204 4670 5749 6796 8962
0650 2245 3254 4788 5869 6840 9255
0756 2317 3343 4823 5880 6883 9328
0791 2410 3384 4844 5999 6891 9356
0853 2469 3467 4881 6020 7647 9626
1113 2545 3556 4942 6032 7874 9673
1174 2578 3617 5031 6330 7962 9800
1367 2604 3625 5034 6349 8156
1394 2668 3901 5172 6427 8198
1744 2705 4088 5277 6470 8317
1781 2867 4104 5427 6488 8445
1785 2932 4168 5519 6562 8754

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:08/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 419442
2nd Prize Rs.7000/- 00931
3rd Prize Rs.3500/-
00926 06204 15716 16060 18648
20944 21307 33045 64580 66531
4th Prize Rs.200/-
2278 2496 3077 3733 4536 4623 6135
6957 9069 9734
5th Prize Rs.100/-
1095 3251 4848 5109 5290 5990 6144
8575 9830 9898
6th Prize Rs.50/-
0089 1454 2609 4018 5508 7702 9204
0133 1489 2839 4028 5524 7786 9326
0181 1650 2902 4052 5630 7807 9362
0222 1795 2928 4072 5707 7865 9486
0223 1818 2936 4326 5726 7916 9567
0343 1837 3079 4416 5952 7998 9585
0450 1871 3093 4428 6055 8260 9693
0454 1885 3423 4532 6339 8373 9808
0659 1888 3446 4686 6420 8585 9952
0685 1917 3585 4921 6753 8636 9964
0718 2055 3859 5032 6826 8649
0748 2112 3896 5069 7147 8660
0833 2211 3942 5214 7203 8720
1115 2506 3976 5249 7207 8738
1128 2578 3988 5265 7598 8770

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 836827
2nd Prize Rs.7000/- 98098
3rd Prize Rs.3500/-
13960 22952 26995 32924 43336
60634 68469 78079 87465 94449
4th Prize Rs.200/-
0389 0430 0733 1351 4984 5478 5692
6899 8338 9443
5th Prize Rs.100/-
0926 2016 2358 4288 5092 5251 5312
7731 8263 8772
6th Prize Rs.50/-
0056 2072 3857 5041 6171 7805 9046
0203 2149 3861 5413 6239 7874 9047
0225 2218 3947 5440 6328 7907 9087
0392 2401 4033 5455 6387 7976 9208
0534 2414 4158 5583 6509 8028 9317
0562 2537 4233 5730 6529 8052 9619
0645 2608 4374 5811 7027 8148 9653
0920 2690 4441 5860 7098 8166 9742
0984 2782 4478 5885 7143 8168 9799
0993 2821 4587 5895 7171 8242 9947
1157 3068 4600 5916 7242 8523
1244 3099 4644 5918 7525 8542
1246 3161 4707 6073 7531 8896
1247 3250 4886 6083 7605 8959
1730 3539 4971 6100 7709 8961

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:08/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 162134
2nd Prize Rs.7000/- 38605
3rd Prize Rs.3500/-
14652 26442 34228 35497 39613
49299 54692 65648 65961 89970
4th Prize Rs.200/-
0078 0943 1928 2522 3098 4376 4387
4865 6647 8007
5th Prize Rs.100/-
1306 2596 2629 2648 3407 4243 4365
8781 9018 9027
6th Prize Rs.50/-
0116 2004 4022 4934 5886 7008 8484
0306 2054 4025 4975 5889 7105 8688
0491 2175 4105 4979 6068 7290 8771
1062 2297 4131 5147 6077 7577 8951
1194 2729 4143 5313 6334 7857 9020
1253 2953 4258 5394 6337 7864 9186
1298 3267 4545 5500 6344 7928 9418
1345 3436 4597 5505 6388 8000 9509
1454 3445 4645 5581 6511 8011 9662
1485 3635 4664 5696 6518 8041 9678
1512 3718 4738 5750 6589 8080
1688 3729 4747 5772 6822 8270
1782 3755 4760 5784 6935 8331
1843 3863 4837 5825 6958 8354
1938 3906 4847 5845 6966 8364

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 276185
2nd Prize Rs.7000/- 34754
3rd Prize Rs.3500/-
02188 15130 22100 24494 31475
39195 44573 63806 85828 93918
4th Prize Rs.200/-
0348 1993 2429 3320 4029 4121 4944
4970 6460 8826
5th Prize Rs.100/-
0921 1033 1910 2065 2555 3173 5167
6585 7503 9098
6th Prize Rs.50/-
0059 1322 3022 4916 6591 7831 8858
0134 1426 3104 5046 6700 7880 8865
0213 1461 3127 5148 6737 7937 8921
0229 1496 3565 5184 6750 7962 8975
0302 1574 3676 5353 6837 8259 9007
0385 1636 3731 5376 6980 8316 9497
0391 1638 3943 5444 7167 8332 9541
0400 1795 3978 5491 7177 8430 9742
0475 1922 4280 5693 7325 8439 9911
0556 1934 4346 5800 7407 8457 9977
0754 1985 4619 5881 7550 8491
0864 2533 4746 5900 7578 8538
1219 2796 4813 6216 7582 8666
1252 2856 4833 6298 7693 8687
1307 2931 4849 6519 7771 8800

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:08/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 314967
2nd Prize Rs.7000/- 24860
3rd Prize Rs.3500/-
02814 05697 29260 45347 50457
50941 76450 76820 90856 92572
4th Prize Rs.200/-
2187 4657 5150 5434 6896 7162 8044
9196 9268 9668
5th Prize Rs.100/-
1100 1398 2864 3070 4336 5015 6903
7857 8703 9413
6th Prize Rs.50/-
0213 2230 3641 4812 6034 7689 8972
0219 2409 3646 4866 6121 7770 9029
0280 2419 3683 4919 6222 7785 9044
0338 2497 3694 5218 6304 7937 9053
0449 2662 3703 5222 6383 7958 9088
0543 2733 3704 5229 6479 7967 9215
0630 2836 3964 5235 6525 8191 9316
0696 3091 3965 5306 6802 8346 9519
0885 3103 4000 5411 7225 8465 9520
1261 3110 4062 5490 7238 8595 9628
1437 3119 4260 5645 7257 8610
1510 3248 4395 5730 7271 8825
1612 3565 4597 5749 7347 8830
1849 3596 4693 5876 7530 8840
2160 3600 4807 5940 7671 8890

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 593355
2nd Prize Rs.7000/- 60331
3rd Prize Rs.3500/-
20898 24212 36996 57121 63620
67269 83460 93224 96377 99842
4th Prize Rs.200/-
0856 1413 1597 2024 5801 6189 6730
7250 7384 8883
5th Prize Rs.100/-
1644 3106 4774 4896 5448 5932 6047
7693 7965 8312
6th Prize Rs.50/-
0058 0871 2272 3785 5420 6760 8656
0078 0997 2335 4363 5852 6852 8861
0113 1217 2392 4427 5860 6862 8976
0133 1392 2497 4429 5966 6868 9216
0227 1460 2507 4470 6104 6987 9524
0304 1563 2565 4600 6186 7041 9593
0369 1565 2645 4676 6425 7182 9664
0635 1768 3096 4835 6451 7295 9779
0679 1840 3163 4866 6461 7361 9799
0704 1976 3212 4982 6481 7441 9984
0708 1977 3229 5044 6540 7595
0732 2017 3362 5157 6608 7893
0828 2045 3395 5192 6699 8322
0839 2080 3577 5202 6735 8329
0848 2197 3745 5203 6744 8469

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:08/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 168345
2nd Prize Rs.7000/- 78644
3rd Prize Rs.3500/-
25157 28818 29602 30564 39569
47295 59637 66093 79029 97757
4th Prize Rs.200/-
0372 0622 1410 1943 2626 3186 6026
8029 9671 9985
5th Prize Rs.100/-
0544 0631 1163 1550 3840 4687 4717
4957 7715 7805
6th Prize Rs.50/-
0006 1991 3170 4978 6062 7862 9103
0163 2087 3383 5148 6122 7894 9201
0222 2103 3528 5169 6126 7954 9378
0313 2116 3707 5183 6185 8068 9381
0590 2138 3794 5243 6193 8158 9407
0612 2237 4055 5503 6271 8275 9531
0653 2321 4223 5506 6278 8342 9571
0821 2533 4310 5510 6320 8481 9582
0987 2631 4514 5533 6529 8521 9598
1133 2653 4563 5541 6752 8629 9752
1179 2708 4651 5583 6763 8761
1209 2718 4720 5639 6818 8801
1279 2735 4850 5664 6941 8803
1581 2918 4929 5674 7450 8900
1699 3082 4956 6015 7624 8930

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 643133
2nd Prize Rs.7000/- 34317
3rd Prize Rs.3500/-
03766 06356 18224 29101 41669
46239 48435 52957 58506 81282
4th Prize Rs.200/-
0867 2932 3086 4862 5160 5727 6377
9232 9672 9792
5th Prize Rs.100/-
1139 1442 2330 3704 3739 4318 5271
6598 8946 9926
6th Prize Rs.50/-
0011 1649 2928 4359 5997 7394 8960
0085 1832 2941 4411 6104 7453 9095
0089 1842 3256 4655 6126 7625 9106
0292 1885 3284 4798 6166 7790 9160
0434 1897 3321 4808 6178 7824 9388
0484 2044 3450 4894 6246 8000 9416
0524 2069 3484 4899 6604 8005 9524
0642 2073 3721 4998 6710 8041 9574
0704 2086 3856 5207 6783 8175 9700
0751 2228 4062 5225 6825 8284 9739
1237 2253 4141 5394 6866 8656
1455 2580 4183 5491 7144 8672
1475 2648 4205 5527 7153 8674
1500 2791 4264 5811 7306 8717
1614 2854 4352 5918 7331 8908

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:08/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 532728
2nd Prize Rs.7000/- 65136
3rd Prize Rs.3500/-
19148 21207 32516 43429 54352
65620 76217 76674 87868 98913
4th Prize Rs.200/-
0094 1708 3137 3579 3766 4001 5051
6565 7361 7450
5th Prize Rs.100/-
0847 1013 1996 2147 2803 3563 7183
7824 8333 9886
6th Prize Rs.50/-
0066 1541 3216 4603 6117 7614 9150
0137 1570 3221 4722 6123 7712 9160
0395 1751 3391 4733 6393 7896 9194
0557 1913 3649 4905 6499 7988 9382
0631 2022 3884 4932 6548 8005 9420
0782 2069 4145 5092 6587 8081 9481
0960 2131 4189 5109 6637 8173 9542
1191 2132 4225 5447 6821 8519 9568
1224 2219 4290 5619 6882 8533 9655
1250 2815 4329 5642 6946 8535 9975
1260 2839 4341 5842 7028 8585
1297 2960 4357 5937 7054 8865
1347 3120 4538 6045 7057 9074
1442 3158 4551 6056 7391 9080
1444 3192 4559 6109 7464 9102

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 218221
2nd Prize Rs.7000/- 42921
3rd Prize Rs.3500/-
18836 29200 29985 31711 42404
53490 64704 75592 86331 97183
4th Prize Rs.200/-
1180 3603 3618 4174 5387 6161 6504
8271 8872 9800
5th Prize Rs.100/-
1800 2184 3060 3607 3997 4383 7770
8158 8371 8525
6th Prize Rs.50/-
0002 2045 3244 4609 6125 7370 8748
0034 2143 3289 4667 6137 7385 8900
0062 2380 3451 4730 6171 7451 8908
0206 2387 3581 4758 6172 7494 8947
0325 2637 3646 4949 6220 7541 9121
0497 2703 3664 4955 6452 7545 9212
0527 2743 3676 5319 6540 7558 9353
0585 2755 3777 5512 6619 7653 9412
0710 2757 3991 5578 6621 7666 9903
0769 2784 4069 5848 6739 7976 9992
0857 2895 4105 5928 6741 8129
1067 2969 4111 5935 6766 8319
1329 2998 4120 6003 6939 8334
1553 3017 4275 6042 7009 8376
1836 3028 4472 6092 7247 8493

# మళ్లీ నిఘా వైఫల్యం!

>>డంతో పెద్ద దుమారాన్ని రేపింది. ఈ తప్పిదంపై టిటిడి అధికారులు చేతులు కాలాక ఆకులుపట్టుకున్న చందంగా ఆలయం ముందు అత్యాధునిక నిఘానేత్రాలు ఉన్నా కనిపెట్టలేకపోగా డ్రోన్‌తో చిత్రీకరించిన సిబ్బంది ఫోటోలను సామాజికమాధ్యమాల్లో పోస్టుచేయడంతో సంచలనం కలిగించింది. ఈ వ్యవహారంపై టిటిడి అధికారులు తప్పిదాలను కప్పిపుచ్చుకునేలా పొరబాటు జరిగిందని సమర్థించుకున్నారు. అంతేగాక తప్పిదమనే వివరణతో సరిపెట్టుకున్నారు. ఆరోజు ఘటనలో భద్రత సిబ్బందిపై చర్యలు తీసుకునివుంటే తరచూ ఇలాంటి తప్పిదాలు జరగవనే వాదన వేలాదిమంది భక్తుల నుంచి వ్యక్తమవుతోంది. అంతేగాక పవిత్రమైన తిరుమలకు నిషేధమున్న మద్యం,మాంసం,ధూమపానం,చివరకు గంజాయికూడా కాంట్రాక్టు సిబ్బంది చేరవేస్తున్నారంటే టిటిడిలో విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం, ఎస్‌పిఎఫ్ విభాగం పనితీరు ఏ పాటిదో తెలుస్తుంది. ఈ రెండు విభాగాల్లో మితిమీరిన జోక్యం....ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, పోలీసుశాఖనుంచి డిప్యూటేషన్‌పై తీసుకున్న హోమ్‌గార్డులు ఇలా ఎవరి ఇష్టానుసారం పెత్తనం చేస్తుండటమే భద్రతపై సమన్వయలోపం తేటతెల్లంచేస్తోంది. ఈ బలమైన ఆధారాలు వెల్లడువుతున్న తరుణంలో పటిష్టంగా విధులు నిర్వహించాల్సిన నిఘాభద్రత విభాగం, ఎస్‌పిఎఫ్ విభాగాలు సామాన్యభక్తుల పట్ల చేస్తున్న తనిఖీలు అనుమానితులపై ఉండటం లేదనేది బహిరంగ సత్యం. అంతేగాక నాలుగురోజుల క్రిందట ఏకంగా తిరుమలలో పారిశుధ్యకార్మికుల పేరుతో ఉగ్రవాదులు మకాం వేశారనే పోలీసులకు అందిన మెయిల్ ఆధారంగా పుకార్లు సృష్టించారు. ఈ పుకార్లతో తిరుమలలో హల్‌చల్ చేసిన పోలీసు,భద్రత విభాగం నిజంగా దీనిపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లిప్తంగా ఉంటుందనే విమర్శలు లేకపోలేదు. ఇందుకు మళ్లీ తాజాగా కొందరు భక్తులు తమవెంట సెల్‌ఫోన్ (పెన్‌కెమెరా అంటున్న టిటిడి భద్రత విభాగం)ను ఆలయంలోనికి తీసుకెళ్లి ఏకంగా ఏడుకొండలవాడు కొలువైన ఆనందనిలయం నాలుగువైపులా చిత్రీకరించారంటే భద్రత వైఫల్యం ఏంటనేది అర్థమవుతుంది. అసలు సెల్‌ఫోన్‌నే వెంట తీసుకెళ్లారా?లేక పెన్‌కెమెరాతో ఆలయం లోపలకు చేరారా అనేది స్పష్టంగా వెల్లడించలేకపోతున్న టిటిడి నిఘాభద్రత విభాగం అధికారుల పనితీరు మాత్రం ఆందోళనకరంగా మారింది. ఇందుకోసమే పటిష్టభద్రత వ్యవస్థను తిరుమలలో నెలకొల్పారు. అంతకుమించి ఆక్టోపస్ భద్రత దళాలు అనుక్షణం తమ డేగకళ్లతో పహారాకాస్తున్నా చిన్నచిన్న తప్పిదాలు మాత్రం దేశవిదేశాల్లోని వెంకన్న భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. దీనికంతటికీ టిటిడి నిఘాభద్రత (విజిలెన్స్ సెక్యూరిటీ)విభాగంలో ఏళ్ళతరబడి తిష్టవేసిన డిప్యూటేషన్ అధికారులు, ఏదో మొక్కుబడిగా తమ విధులు నిర్వహించి, తమ పని చక్కబెట్టుకున్నామనుకుంటున్న అధికార వ్యవస్థ లోపాలేననేది అవగతం చేసుకోవాలి. దాదాపు నాలుగువేలమందిపైగా భద్రత బలగాలు కొండపై ఆలయ భద్రతకు ఉన్నా తప్పిదాలను నియంత్రించలేకపోతుండటం విచారకరం. ఆలయంలోపలకు సెల్‌ఫోన్ తీసుకెళ్లినా, పెన్‌కెమెరా తీసుకెళ్లినా ఆనందనిలయం పరిసరాల్లో నిఘానేత్రాల పర్యవేక్షించే సిబ్బంది నిద్రపోయారా? కనిపెట్టలేకపోవడం వెనుక లోపం ఎవరిదనేది ఇప్పుడు సంచలనంగా మారింది.పైగా అకాల భారీవర్షానికి రెండుగంటలు విద్యుత్‌సరఫరా అంతరాయంతోనే ఇలా జరిగిందని టిటిడి భద్రత విభాగం ప్రకటించడం మరీ కోసమెరుపు.

# సిక్కుల సంక్షేమానికి కార్పొరేషన్

>>సాధించని స్థితిలో ఉన్నామన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఆటోమొబైల్‌రంగంలో వ్యాపారాభివృద్ధికి తమకు సహకరించాలని కోరారు.తమలో కొందరు సంచార వ్యాపారాలు సాగించే సందర్భంలో పలు సమస్యలు ఎదుర్కోంటున్నట్లు తెలిపారు.తమ సిక్కులను ఆదుకునేందుకు సామాజికంగా అండగా ఉండేందుకు ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవశ్యకతను వారు సిఎం జగన్‌కు వివరించారు. ప్రత్యేకంగా తమ కోసం కార్పోరేషన్ ఉండటం వలన తమ వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.సిఎం జగన్ సిక్కు మత పెద్దల విజ్ఞప్తికి స్పందిస్తూ సిక్కులు రాష్ట్ర సాంస్కృతిక జీవనంలో అంతర్భాగంగా మారారన్నారు.వారు ఆయా రంగాల్లో సాధిస్తున్న ప్రగతి అభినందనీయమన్నారు. కచ్చితంగా అతి త్వరలోనే సిక్కుల కోసం ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసారు. త్వరలో జరుగబోయే మంత్రివర్గ సమావేశంలో సిక్కు కార్పొరేషన్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటా మన్నారు.ఆ వెంటనే ఆర్డినెన్స్ కుడా తీసుకుని వస్తామన్నారు.సిక్కు మత పెద్దలు కోరినట్లే గురుద్వారాలకు ఆస్తి పన్ను నుంచి మినహాయింపు ఇస్తామన్నారు.వాటి అభివృద్ధి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. గురుద్వారాల్లో పూజారులైన గ్రందీలకు,పుజారులు,పాస్టర్లు, మౌల్వీల్లానే అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తామన్నారు.గురునానక్ జయంతి రోజైన కార్తీక పౌర్ణమి నాడు సెలవుదినంగా ప్రకటించేందుకు కుడా అంగీకారం తెలుపుతున్నట్లు సిఎం జగన్ తెలిపారు.ఇందుకు అనుగుణంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు.సిక్కుల కోసం ఒక మైనార్టీ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని సిఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.అన్ని రంగాల్లోను మైనార్టీలు అభివృద్ధిని సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యా, వైద్యరంగాల్లో మైనార్టీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం జగన్ తెలిపారు. ఆయా రంగాల్లో ఆసక్తిని చూపించే మైనార్టీ వర్గాలకు తమ ప్రభుత్వం ఆర్థికంగా సహకారం అందిస్తోంద న్నారు. మైనార్టీలకు చెందిన ఆస్తులను పరిరక్షిస్తుందన్నారు.

ఈ విషయంలో ఒక స్థిరమైన కార్యచరణతో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. అదే దిశలో సిక్కులందరికి ప్రభుత్వం ప్రయోజనాలను కల్పిస్తుందన్నారు. సిక్కులు సూక్ష్మ,చిన్న,మధ్యతరగతి పారిశ్రామికరంగంలో ముఖ్యంగా కీలక పాత్ర వహిస్తున్నారు. వారికి ఈ రంగంలో ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. ఈరంగంలో అభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. పారిశ్రామిక రంగాల్లోను సిక్కులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సిక్కులు రాష్ట్రాభ్యున్నతికి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు.కచ్చితంగా అన్ని సందర్భాల్లోను వారికి అండగా ఉంటామన్నారు.

# టెక్సాస్ కాల్పుల్లో తెలుగు యువతి మృతి



**హైదరాబాద్ (ఎల్.బి.నగర్,) మే 8 ప్రభాతవార్త :** అమెరికాలో మరోసారి తుపాకీ పేలింది. ఈ తుపాకీ పేలుళ్లలో హైదరాబాద్ యువతి మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది. అమెరికాలో విద్యాభ్యాసం కోసం వెళ్లి అక్కడే ఉద్యోగం చేస్తూ ఆ యువతీ స్థిరపడింది. కూతురి మరణం వార్తతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

నగరంలోని సరూర్‌నగర్‌కు చెందిన రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి నర్సిరెడ్డి అరుణల కూతురు తాటికొండ ఐశ్వర్యారెడ్డి(27) టెక్సాస్‌లోని ప్రీమియం అవుట్‌లెట్ మాల్‌లో జరిగిన కాల్పుల్లో మృతి చెందింది. వీరి స్వస్థలం నల్గొండ జిల్లా నేరేడుచర్ల. కాగా మృతురాలి తండ్రి నర్సిరెడ్డి న్యాయవాది వృత్తి చేస్తూ అంచలంచెలుగా ఎదిగి రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. న్యాయమూర్తి నర్సిరెడ్డికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉంది. ఐశ్వర్యరెడ్డి 2018లో పైచదువుల కోసం వెళ్లి అక్కడే పర్ఫెక్ట్ జనరల్ కాంట్రాక్టర్స్ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌కు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలెన్ ప్రీమియం అవుట్‌లెట్స్ అనే పెద్ద మాల్‌లో స్థానిక కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ ఘటన జరిగింది. కాగా సరూర్ నగర్‌లోని న్యాయమూర్తి నివాసం వద్ద లోపలికి రావడానికి ఎవరిని అనుమతించడం లేదు, ఎటువంటి వివరాలు కూడా వెల్లడించడం లేదు.

# 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

>>చూపాలన్న తపనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.సంక్షేమ పథకాలు అందుకోవడంలో ఇబ్బందులున్నా, పెన్షన్‌కానుకల్లో సమస్యలు ఎదురైనా, ఆరోగ్యశ్రీ సేవలు పొందడంలో అవాంతరాలు ఎదురైనా రైతన్నలకైనా. అక్కచెల్లెమ్మలకైనా అవ్వాతాతలకు ఇతర ఇబ్బందులున్నా 'జగనన్నకు చెబుదాం' ద్వారా పరిష్కరించుకునే వీలు కలుగుతుంది. రెవెన్యూ రికార్డులకు సంబంధించి ఏమైనా సమస్యలున్నా, ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత ఇబ్బందులున్నా, 'జగనన్నకు చెబుదాం' ద్వారా సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళవచ్చు.

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయగానే కాల్‌సెంటర్ ప్రతినిధి సంప్రదింపులోకి వస్తారు.ఆయనకు సమస్యను చెప్పగానే ఫిర్యాదు నమోదు చేసుకుని వైఎస్సాం (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడిని కేటా యిస్తారు. ఎప్పటికప్పుడు అర్జీ స్టేటస్ గురించి ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదికి అప్డేట్ అవుతుంది. సమస్య పరిష్కారం అయిన తరువాత ప్రభుత్వ సేవలుపై అభిప్రాయాన్ని పంచుకోవడానికి వీలు లభిస్తుంది. ఈ కార్యక్రమాన్ని మంగళవారం సిఎం జగన్ తన కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభిస్తారు.

## వారం - వర్జ్యం

**9-5-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి
చవితి సా.05-25; మూల రా.07-11
వర్జ్యం సా.05-39 ల 07-11
తిరిగి తె.04-13 ల 05-43
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు యథాతథం. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**వృషభం:** సామాన్య ధన లాభం. శుభ కార్యాలకు అనుకూలం.

**మిథునం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ అధికం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విద్యార్థులకు అపూర్వ విజయం.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** వాహన యోగం. సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఖర్చులను నియంత్రిస్తారు.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** ఖర్చులధికం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** రుణాలు చేస్తారు. చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**కుంభం:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలుస్తున్నాం

## దువ్వాంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి బొత్ససత్యనారాయణ

**విజయనగరం(గరివిడి), మే8 (ప్రభాత వార్త) :** పేద ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ.. సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అటు అభివృద్ధికి, ఇటు సంక్షేమానికి చిరునామాగా నిలుస్తున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి వారికేం కావాలో అవి అందజేస్తున్నామని గుర్తు చేశారు. గరివిడి మండలంలోని దువ్వాం గ్రామంలో సోమవారం చేపట్టిన గడప గడపకుమన ప్రభుత్వం, రోడ్డు పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. దీనిలో భాగంగా ముందుగా రూ.2 కోట్ల అంచనాతో నిర్మించనున్న గరివిడిబొప్పడాం రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో సేరిపేట, దువ్వాం గ్రామాలకు అంతర్గత రోడ్ల నిమిత్తం మరొక రూ.20 లక్షలు కేటాయిస్తూ ప్రకటన చేశారు. దువ్వాంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి బొత్స పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై, చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలను ఆరా తీశారు. సేవల అందుతున్న తీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందిని వేదిక ముందుకు పిలిచి వారు అందిస్తున్న సేవల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రజల నుంచి కొన్ని విజ్ఞప్తులు రాగా మంత్రి స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన వాటిక నిమిత్తం పంట భూములు పోతున్నాయని కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా.. భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న జగనన్నకు చెబుదాం ప్రజలు వారి కష్టాలు, ఇతర సమస్యలు చెప్పుకునేందుకు ఓ చక్కని వేదిక అని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రజలతో ముఖాముఃః నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గరివిడిబొప్పడాం రోడ్డు పనులకు శంకుస్థాపన

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయ అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం: భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్స వానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయునికిషోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.

# వైఎస్సార్సీ సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య ప్రభుత్వ హత్యే



## ఈ సంఘటనకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలి - అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

**అద్దంకి, మే 8, ప్రభాతవార్త** పెండింగ్ బిల్లులు ప్రభుత్వం నుండి రాక ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం రామచంద్రాపురం గ్రామానికి చెందిన అధికార పార్టీ మహిళా సర్పంచ్ ధనలక్ష్మి ఉరివేసుకొని తనువు చాలించిందని ఈ ఆత్మహత్య ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వ హత్యే అని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సర్పంచ్ ఆత్మహత్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలని రవికుమార్ సోమవారం విడదల చేసిన ప్రకటనలో పెర్కొన్నారు. పెండింగ్ బిల్లులు రాక ఆదివారం దర్శిమండల రామచంద్రాపురం సర్పంచ్ బాదం ధనలక్ష్మి చేసిన అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక, ఇంట్లోనే బాధతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడటం ఈ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శమని గొట్టిపాటి విమర్శించారు. వైసిపి నేతృత్వంలోని జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వైసిపి సర ్పంచ్‌కే ఇటువంటి దుస్థితి ఏర్పడటం ఈ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాల్సిన అంశమని గొట్టిపాటి పెర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి 8660 కోట్లు విడదలైతే వాటి దారిమల్లించి రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకోవడమే ఈ దుస్థితికి కారణమని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్ళు తెరచి రాష్ట్రంలో 12918మంది అధికార, ప్రతిపక్ష సర్పంచ్‌లు చేసిన పనుల తాలుకు బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లు ఏకతాటిపై నిలిచి వారి హక్కుల సాధనకు సర్పంచ్‌లు పోరాటం చేయాలని అందుకు తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సిఎం కెసిఆర్ 'ది కేరళ స్టోరీ" సినిమా చూడాలి :బండి సంజయ్

**హైదరాబాద్, మే 8 ప్రభాతవార్త** : మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సిఎం కెసిఆర్ "ది కేరళ స్టోరీ" సినిమా చూడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ అన్నారు. సోమవారం కాచిగూడలోని తారకరామ థియేటర్‌లో బిజెపి నేతలతో కలిసి "ది కేరళ స్టోరీ" సినిమాను చూశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ది కేరళ స్టోరీ లాంటి సినిమాలు వారానికి ఒకటీ తీస్తామని ప్రకటించారు. ది కేరళ స్టోరీ వంటి సినిమాలకు టాక్స్‌లో మినహాయింపు ఇస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో మైనర్ ముస్లిం అమ్మాయిలను..సౌదీ షేక్ వచ్చి పెళ్లి చేసుకుని తీసుకు వెళ్తున్నారని, పాతబస్తీ మహిళలకు రక్షణ ఇవ్వకుండా మజ్లిస్ ఏం చేస్తోంది అని బండి సంజయ్ ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చాకనే అన్ని వర్గాల మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ది కేరళ స్టోరీ సినిమా డైరెక్టర్, నిర్మాతకు బెదిరింపులు కాల్స్ వస్తున్నాయని పేర్కొన్నారు. 14న కరీంనగర్‌లో నిర్వహిస్తోన్న హిందూ ఏక్తా యాత్రకు ది కేరళ స్టోరీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ వస్తున్నారని తెలిపారు.

# అట్టహాసంగా మహిళా పార్కు ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా విచ్చేసిన పర్యాటక మంత్రి ఆర్.కె.రోజా

### స్ఫూర్తి చాటుతూ మూడు కి.మీ. మేర ర్యాలీగా సాగిన వేలాది మంది మహిళలు

### భాగస్వామ్యమైన మంత్రి బొత్స, జడ్పీ ఛైర్మన్, ఎంపీ, ఎమ్మెల్సీలు, కలెక్టర్ తదితరులు

**విజయనగరం, మే8 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలోనే మహిళల కోసం ప్రత్యేకంగా రూ.92.58 లక్షలతో విజయనగరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిర్మించిన ప్రకాశం పంతులు మహిళా పార్కు ప్రారంభోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఆధునిక వసతులు, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు తదితర సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొచ్చిన పార్కును రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, విజయనగరం కార్పొరేషన్ పాలకవర్గ ప్రతినిధులు భాగస్వామ్యమయ్యారు. మహిళా పార్కు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియం నుంచి నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా సాగింది. మంత్రి ఆర్.కె.రోజా, డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, ఎంపీ ఇతర ప్రముఖులు ముందు నడవగా వేలాది మంది మహిళలు వెనుక ర్యాలీగా సాగారు. సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ నిర్వహించిన ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ బృందాలు ప్రత్యేక వాయిద్యాలు, గరగ నృత్యాలు, థింసా నృత్యాలతో చూపరులను ఆనందింపజేశారు. ఆనంద గజపతి ఆడిటోరియం నుంచి ప్రారంభమైన ర్యాలీ సింహాచలం మేడ, కోట జంక్షన్, మూడు లాంతర్లు జంక్షన్, గంట స్తంభం కూడలి మీదుగా ప్రకాశం పంతులు మహిళా పార్కు వరకు కోలాహలంగా సాగింది. అనంతరం అక్కడ రిబ్బన్ కత్తిరించి మంత్రి ఆర్.కె.రోజా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యానారాయణ, డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, ఎంపీలతో కలిసి పార్కును ప్రారంభించారు. అనంతరం ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, పిల్లల ఆట పరికరాలను, హోం థియేటర్లను పరిశీలించారు.

**వివిధ ప్రాజెక్టుల రాకతో జిల్లా ఖ్యాతి మరింత పెరిగింది : మంత్రి రోజా** ఈ సందర్భంగా పార్కు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ, అభిమానం వల్ల విజయనగరం జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని, దీని వల్ల జిల్లా ఖ్యాతి మరింత పెరిగిందని పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మెడికల్ కాలేజీ, గ్రీన్ ఫీల్డ్ హైవే, ఇతర ప్రాజెక్టులు జిల్లాకు మణిహారంగా నిలుస్తాయన్నారు.



సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు.

**అందరి సమన్వయంతో ముందుకెళ్తున్నాం : డిప్యూటీ స్పీకర్** అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారుల సమన్వయంతో, సహకారాలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. విజయనగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో,

గ్రామీణ పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన పనుల గురించి డిప్యూటీ స్పీకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, వరుదు కల్యాణి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, నగర మేయర్ విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, రేవతి ఇతర ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# అమరావతి పరిధిలో ఆర్-5 జోన్‌పై సుప్రీం కోర్టులో వచ్చేవారం విచారణ

**విజయవాడ,మే8.ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి పరిధిలోని ఆర్-5 జోన్ విషయంలో దాఖలైన ఫిరా ్యదుపై వచే ్చవారం సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుంది.రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి ఎలక్ట్రానిక్ సిటీ నిర్మాణానికి కేటాయించిన భూమిని ఇళ్ళ స్థ లాలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలను నిలుపుదల చేయడానికి నిరాకరిస్తూ ఏపీ హైకోర్టు గతవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాజధాని రైతులు సుప్రీం కోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ దాఖలు చేసారు.రైతులు స్వచ్ఛంధంగా ఇచ్చిన భూములను ప్రభుత్వం ఒప్పందానికి విరుద్దంగా కేటాయించడంపై స్టే విధించాలని సుప్రీం కోర్టును కోరారు.అమరావతి రైతుల పక్షాన కట్టా రాజేంద్రప్రసాద్ వర్సె ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పేరున దాఖలైన ఈ పిటిషన్‌పై వెంటనే విచారణ చేపట్టాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ముందు పిటిషనర్ తరపు న్యాయవాదులు స్పష్టం చేసారు.దీనిప స్పందించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పిటిషన్‌పై వచ్చే వారం విచారణను చేపడతామని ప్రకటించారు.సీఆర్డీఏ పరిధిలో అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాలను కేటాయించేందుకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇళ్ళ స్థలాల కేటాయింపు ఆర్-5 జోన్‌ఏర్పాటు చేసింది.ఈ జోన్ ఏర్పాటు.పేదలకు ఇళ్ళ స్థలాల కేటాయింపు అంశంపై అమరావతి రైతులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ ఉత్తర్వులపై ఇంటీరియమ్ స్టే ఇవ్వాలని ఏపీ హైకోర్టును రైతులు కోరారు.అయితే వారి పిటిషన్‌ను గత వారం ఏపీ హైకోర్టు కొట్టేసింది.దాంతో రైతులు గతవారంతంలో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసారు.దీనిపై వచ్చే వారం విచారిస్తామని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవి చంద్రచూడ్ సోమవారం ప్రకటించారు.

# రాబోయే ఎన్నికల్లో టిడిపికి ప్రజలే బుద్ధిచెబుతారు

## - రాష్ట్రపురపాలక మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న నవరత్నాల పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం-2వ పరిధిలోని పుల్లలచెరువు రోడ్డు, గాయత్రి దియేటర్ పలు ప్రాంతాలల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చే సమస్యలకు పరిష్కరించే విధంగా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గాయత్రి దియేటర్‌కు వెళ్ళే రహదారిలో ఉన్న విద్యుత్ పెద్దలైను తమ ఇండ్లపై ఉందని కాలనీ ప్రజలు మంత్రిదృష్టికి తీసుకురాగా వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఎఇని ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జగనన్న కాలనీ ద్వారా పేదోళ్ల ఇంటి కళ నెరవేర్చుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన అన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు ఏమి లేక చంద్రబాబు ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై విమర్శలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ కాలంలో అనేక స్కాంలు జరిగాయని వాటిపై విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసిందన్నారు. నాడు చంద్రబాబు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేశారని.. అందుకే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీని నామరూపాలు లేకుండా చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టి అడ్రస్ లేకుండా చేసేందుకు ప్రజలు సిద్ధం అవుతున్నారని, మరోసారి జగనన్నను సీఎం చేసుకోడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జడ్పిటీసీ చేదూరి విజయభాస్కర్, సర్పంచ్ అరుణాబాయి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# చెరువులో చేపలు చనిపోవడంపై దర్యాప్తు

### - బాధితులను ఆదుకుంటాం

### - రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు

**కాకినాడ బ్యూరో, మే 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పెదాపురం ఆర్బిపట్నంలో రాఘవమ్మ చెరువులో చేపలు మృతిచెందిన సంఘటనపై ఘటనా స్థలాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 70 టన్నులకు పైగా చేపలు మృతి చెంద డంతో సంబంధిత విషయం పై మంత్రి సిదిరి అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం జరుగుతుందని చెరువులో విష ప్రయోగం వలన కానీ చుట్టు పక్కల ఫ్యాక్టరీ వ్యర్ధజలాల వలన కానీ చేపలు మృతి చెందాయి అనే విషయాన్ని అధికారులు నిర్ధారించిన తర్వాత కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని దొరబాబు తెలిపారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి అనునిత్యం వాటిని పరిశీలించుకుంటూ మంచి లాభం వస్తుందని ఆశగా ఉన్న తరుణంలో గుర్తుతెలియని వ్యక్తులు కలుషిత వ్యర్థాలు కలపడం వల్లే తమ చెరువులో చేపలు చనిపోయాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.



# రైల్వే ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు, వెల్కమ్ కిట్ల అందజేత

**గుంతకల్లు రైల్వే, మే 8 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల, వినియోగదారుల రక్షణ, భద్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రతి రైల్వే ఉద్యోగి నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులను సక్రమంగా నిర్వర్తించాల్సి ఉంటుందని డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి అన్నారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసే ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. రైల్వే శాఖ జాతీయ స్థాయిలో, 2021లో గ్రూప్-సి, 2022 గ్రూప్-డి ఖాళీల భర్తీకై పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులలో 1850 మంది అభ్యర్థులకు గుంతకల్లు రైల్వే డివిజన్‌కు కేటాయించారు. ఏప్రిల్ 13న స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో జరిగిన మెగా రోజ్‌గార్ మేళలో 1200 మందికిగాను 550 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. మిగిలిన 650 మంది అభ్యర్థులకు సంబంధించిన నియామక పత్రాలను ఈ నెల 16 తర్వాత అర్హులైన అభ్యర్థులకు పంపిణీ చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు రైల్వే జోనల్ ఉన్నతాధికారులు, కీలకమైన భద్రతా విభాగాలైన ఇంజినీరింగ్, ఆపరేటింగ్ విభాగాలలో ముందస్తుగా 300 ట్రాక్ మెన్‌లతో పాటు మరో 300 పాయింట్స్ మెన్ పోస్టులను గుంతకల్లు డివిజన్‌కు కేటాయించారు. ఈ నేపథ్యంలో స్థానిక డిఆర్ఎం కార్యాలయం సమీపంలో కొత్తగానిర్మించిన రైల్వే క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగంలో అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి సంబంధించి రోజుకు వంద మందికి చొప్పున నియామక ప్రక్రియను పూర్తి చేసి, అందుకు సంబంధించిన వెల్కమ్ కిట్లను అందజేస్తున్నామని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, డిపిఓ సెల్వకుమార , ఆయా విభాగాల సంబంధిత అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పర్సనల్ బ్రాంచి విభాగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.



అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి

# ఎవరితోనో మాట్లాడించడం కాదు దమ్ముంటే నువ్వే చర్చకు రా

## చంద్రబాబుకు మంత్రి మేరుగు నాగార్జున సవాల్

**సచివాలయం,మే8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళిత సంక్షేమం గురించి ఎవరితోనో మాట్లాడించడం కాదు నువ్వు మనిషివైతే.. రాజకీయాల్లో కొనసాగాలని అనుకుంటే నువ్వే బహిరంగ చర్చకు రా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు సవాల్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే చర్యలు చేపడుతుంటే చంద్రబాబు నాయుడు రైతుల వద్దకు వెళ్లి బురద రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో ఇలాంటి ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు ఆయన ఎప్పుడూ కనీసం స్పందించిన దాఖలాల్లేవని ఆరోపించారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో కంటే వైసీపీ మూడున్నరేళ్ల కాలంలోనే దళిత సంక్షేమానికి ఎక్కువ నిధులు ఖర్చు చేసిందని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎస్సీ కార్పోరేషన్ గురించి మాట్లాడుతున్న చంద్రబాబు, లోకేష్‌కు దమ్ముంటే టీడీపీ హయాంలో ఎస్సీ కార్పోరేషన్‌లో జరిగిన అవినీతిపై చర్చించడానికి రావాలని కూడా నాగార్జున సవాల్ చేశారు. బహిరంగ చర్చకు ఎప్పుడు ఏ సమయానికి ఎక్కడికి రావాలన్నా తాము సిద్ధమేనని ప్రకటించారు.

# దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడు : ఆచార్య సర్వోత్తమరావు

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** నవవిధభక్తి మార్గాలలో ఒకటైన దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడని తిరుపతి ఎస్వీవిశ్వవిద్యాలయం తెలుగు విశ్రాంత ఆచార్యులు కె. సర్వోత్తమరావు అన్నారు. సోమవారం అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షవహించి అన్నమయ్య-హనుమత్ కీర్తనలు అనే అంశంపై ప్రసంగించారు.శ్రీవారి అవతారమైన శ్రీరాముడు, హనుమంతుడు మధ్య దాస్య భక్తిని, శరణాగతిని తెలియజేస్తూ అన్నమయ్య పలు సంకీర్తనలు రచించారన్నారు. హనుమంతుడిని సేవకుడిగా, నమ్మినబంటుగా, బలశాలిగా,ధైర్యశాలిగా, వ్యాకరణవేత్తగా, పండితుడిగా అన్నమయ్య కీర్తించారని తెలిపారు.తిరుమలలోని అంజనాద్రిలోనే హనుమంతుడు జన్మించారని చెప్పేందుకు బలమైన ఆధారాలు ఉన్నాయన్నారు.అనంతరం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు నల్లన్న అన్నమయ్య-గ్రామీణ జీవనం అనే అంశంపై ఉపన్యసించారు. గ్రామీణ జీవితంలోని మాధుర్యాన్ని ,జానపదాలను, గ్రామాల్లోని సామెతలను, నానుడులను అన్నమయ్య తన సంకీర్తనల్లో పొందుపరిచారని వివరించారు. అన్నమయ్య సంకీర్తనల్లో పౌరాణిక అంశాలకు పెద్దపీట వేశారని ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అన్నమయ్య-పౌరాణికత అనే అంశంపై ప్రసంగించారు.తదనంతరం



సాయంత్రం తిరుపతికి చెందిన ఆర్.బుల్లెమ్మ బృందం సంగీత సభ, సీతాలక్ష్మీ బృందం హరికథా గానం వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు ఆకెళ్ల విభీషణ శర్మ ,అధికారులు, కళాకారులు,భక్తులు పాల్గొన్నారు.

# కులాన్ని చూసి ఓటేయ్యొద్దు - విలువలు గల జీవితంతో విజయాలు

## - ఎఎన్‌యు పూర్వవిద్యార్థి పోసాని కృష్ణ మురళి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే8, ప్రభాతవార్త:** సమాజంలో కులాభిమానం, ప్రాంతీయతత్వం, మతాభిమానం ఉండటం సహజమే అయినా కులాన్ని చూసి ఓటేయడం మంచి పరిణామం కాదని ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత, నటుడు, ఏపి ఫిల్మ్‌డెవలప్‌మెంట్ చైర్మన్ పోసాని కృష్ణ మురళి విద్యార్థులకు సూచించారు. యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల వార్షికోత్సవ వేడుకలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న వర్సిటీ పూర్వ విద్యార్థి అయిన పోసాని కృష్ణ మురళి మాట్లాడుతూ నైతిక విలువలు, వ్యక్తిత్వం విజయానికి బాటలు వేస్తాయని, సమాజంలో నిజాయితీగా ఉంటే విజయాలు వస్తాయన్నారు. నిజాయితీని మించిన అస్త్రం మరొకటి లేదన్నారు. ఒకరిని మోసం చేయాలనే ఆలోచనలో ఉండొద్దని అది నిన్ను నిర్వీర్యం చేస్తోందన్నారు. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ విద్యార్థులుగా ఉన్న మీకు సమాజంలో ఏం జరుగుతుందో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రతీ అంశంలో మీకు అవగాహన ఉంటుందన్నారు. నిజాయితీ విలువైన జీవితాన్ని ఇచ్చేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. చదువులు పూర్తిచేసుకుని సమాజంలోకి వచ్చే మీకు పౌరునిగా ఎలా ఉండాలో కనీస అవగాహన ఉండాలన్నారు. నీలాగ నువ్వుండు, ఇతరులను ఇబ్బంది పెట్టనంతకాలం నీ ఉన్నతి ఎక్కువగానే ఉంటుందన్నారు. ముప్పై ఐదేళ్ళ తర్వాత వర్సిటీకి వచ్చానని నేను ఇక్కడే ఎంఎ తెలుగు కోర్సు చేశానని, తన విద్యార్థి దశలో జరిగిన కొన్ని సంఘటనలు గుర్తుచేసుకున్నారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ కోర్సులు పూరిచేసుకుని జీవితంలోకి వెళ్తున్న విద్యార్థులు సమాజంలో మీ వ్యక్తిత్వాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రపంచం మీకై ఎదురుచూస్తుందన్నారు. అలాగే దేశంలో ఆయా రంగాల్లో మీ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అందుకు ఎక్కువ భాషలపై పట్టుసాధించాలన్నారు. భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఉన్నత నైతిక విలువలను ప్రదర్శించి లక్ష్యాలను సాధించాలన్నారు. సత్యంకోసం నిలబడాలని తద్వారా మీకున్న లక్ష్యాలు, మీ తలిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాలు నెరవేరుతాయన్నారు.



మాట్లాడుతున్న పోసాని కృష్ణ మురళి

వార్త


ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే ఈసూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.

- సాధి

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు!

పేదరికం, వ్యాధులు, ధనం వస్తూంటాయి, పోతూంటాయి. కానీ కీర్తి, జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే కాలం, యవ్వనం, పరువుపోతే రావు. ఇక పాపపుణ్యాలు నీడలా వెంటవస్తాయని పెద్దలంటారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణేకాదు వేషభాషల పట్ల కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలి ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయనే జంకు,భయం వారిలో ఉండేవి. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు.నేరచరితుల పక్కన కూర్చోడానికి కూడా భయపడేవారు. ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్ని రంగాలతోపాటు రాజకీయరంగంకూడా కలుషితమైపోతున్నది. నేరచరితులు రాజకీయాల్లో ప్రవేశించకుండా అటు అత్యున్నత న్యాయస్థానం, ఇటు ఎలక్షన్ కమిషన్ ఇంకెందరో ప్రజాస్వామ్యవాదులు ఎన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నా నిరోధించలేకపోతున్నారు. ఎప్పటికప్పుడు పెరిగిపోతూనే ఉన్నాయి. నేరచరితులకు టిక్కెట్లు ఇవ్వకూడదని వివిధ పార్టీనేతలు చెప్తున్న మాటలు ఆచరణరూపం దాల్చడం లేదు. రానురాను ఈసంస్కృతి పెరిగిపోతుండడానికి దేశంలోనూ, వివిధరాష్ట్రాల్లోనూ ప్రజాప్రతినిధుల సభల్లో పెరిగిపోతున్న నేరచరితుల సంఖ్య అద్దంపడుతున్నది. ఈ పార్టీ ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసి అయినా పిలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో వారు నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాట పోరాటంలో చేయకూడని,చేయరాని పనులు చేస్తున్నారు. 'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల నాటి సూక్తిని అమలు చేస్తూ అనేక మంది నేరస్తులు బరిలోకి దిగుతున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా ఎన్నికల్లో కోట్లాది రూపాయలు వెదజల్లుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలలేం. అలాగే నేరసంస్కృతి ఉన్న వ్యక్తులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడలేమనే విషయం అందరికి తెలిసిందే. కానీ దీనిని నిరోధించలేకపోతున్నారు. 2004లో 15వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 24శాతం సభ్యులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండేవి. 2009 16వ లోక్‌సభలో ఆ సంఖ్య మరో ఆరుశాతం పెరిగి 30 శాతానికి చేరింది. 2014లో లోక్‌సభ ఎన్నికల్లో ప్రభుత్వం మారిన తర్వాత గుణాత్మక మార్పు వస్తుందని ఆశించినా నిరాశే మిగిల్చాయి. 2019లో జరిగిన 17వ లోక్‌సభలో నలభైమూడుశాతానికి క్రిమినల్ నేపథ్యం ఉన్న సభ్యులు చేరుకున్నారు. అవినీతికి, నేరప్రవృత్తికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ కాలంలో కూడా నేరచరితులు పెరుగుతూనే ఉన్నారు.మొత్తం డెబ్బైమంది సభ్యులు ఉండే ఢిల్లీ శాసనసభలో 2015 ఎన్నికల్లో ఇరవైనాలుగు మంది నేరచరిత్ర ఉన్నవారుగెలిస్తే ఆతర్వాత జరిగిన ఎన్నికల్లో అది 42కు పెరిగింది. సుప్రీంకోర్టు ఆ మధ్య తన తీర్పులో రాజకీయ పార్టీలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు సూచించింది. రాజకీయపార్టీలు తమ వెబ్‌సైట్‌లో నేరచరిత్ర ఉన్నవారు వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేసింది.పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను తెలపాలని ఆదేశించింది. అలాగే నేరచరిత్ర ఉన్న వ్యక్తులు నామినేట్ చేయాల్సివస్తే అందుకు రాజకీయ పార్టీలు సరైన కారణాలు చూపగలగాలని కూడా స్పష్టం చేసింది.పార్టీలు ఇచ్చిన సమాచారాన్ని సామాజికమాధ్యమ వేదికలతోపాటు ఒకస్థానిక భాష, ఒక జాతీయ వార్తాపత్రికల్లో ప్రచురించాలని, వీటిని పాటించడంలో విఫలమైతే కోర్టు ఆదేశాలను ధిక్కరించినట్లుగా భావించి ఇసి నోటీసు జారీ చేయాలని పేర్కొన్నది. ఇలాంటి చర్యలుఎన్ని తీసుకున్నా నేరస్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించలేకపోతున్నారు. గత యేడాది దేశ అత్యున్నత రాష్ట్రపతికి జరిగిన ఎన్నికల్లో ఓటేసిన వారిలో నలభైనాలుగు శాతం మందిపై క్రిమినల్ కేసులున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఏదిఏమైనా కులం, డబ్బుతోపాటు నేరచరిత్ర కలిగిన వారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బును తిరిగి రాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఉండగలుగుతాడా? తదితర అంశాలు ఆలోచిస్తే ప్రజాస్వామ్యం ఏమేరకు వర్ధిల్లుతున్నదో అర్థమవుతుంది. రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండా ఆదర్శ విధానాలు, నీతి నిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి. తాము చేసిన తప్పులు తమను ఎక్కడ భూస్థాపితం చేస్తాయో ననే అనుమానంతో పదవీవ్యామోహంలో భయపడిపోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదా యాలను మంటగలిపి రాజకీయ పార్టీలు ఈ సంకుచిత సంప్రదాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. వీటన్నింటికి ప్రజా చైతన్యమే పరిష్కారంగా చెప్పొచ్చు. అధికార దర్పంతో అహంకార వైఖరితో తాము ఏమి చేసినా చెల్లిపోతుందనే నేరచరితులను రంగంలోకి తెస్తున్న పార్టీలకు, నేతలకు గుణపాఠం చెప్పాలి. ఏ పార్టీలో ఉన్న నేరస్తులందరిని తిరస్కరించాలి. అందుకు ప్రజలనుమేలుకొల్పి జాగృతులను చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులందరిపై ఉంది.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడడం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణ మహర్షి

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### మంత్రులు ఆత్మవిమర్శ చేసుకోవాలి!

భోగాపురం విమానాశ్రయం విషయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారి ద్వంద్వ వైఖరిపై పత్రికలు వాస్తవాలు ప్రచురిస్తే మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాల నాయుడు ఆపత్రికలపై పసలేని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. గత ప్రభుత్వంలోనే విమానాశ్రయానికి భూసేకరణ జరిగింది. అప్పుడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి ఎన్నో అడ్డంకులు సృష్టించిన వైనం మంత్రులు విస్మరించడం, వారు పదవుల కోసం ఆత్మవంచన చేసుకోవడమే! వాస్తవానికి రాష్ట్రంలో పత్రికలపై కక్షసాధింపు,వివక్ష చూపిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. అధికార వేదికలపై నుంచి తమ పాలనలో లోపాలు ఎత్తి చూపుతున్న పత్రికలపై ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు ఎవరూ అడ్డుకోలేరు. ఈ వాస్తవాన్ని పాలకులు అర్థం చేసుకోకపోతే తగినమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. అధికారం శాశ్వతం కాదు. పత్రికాస్వేచ్ఛ శాశ్వతం, అజరామరం!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా

### అంతిమ ఘడియలు!

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పైచేయి కోసం అధికార పార్టీ సీనియర్ నేతల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. సవాళ్లు, ప్రతి సవాళ్లు ఏడుపులు పెడబొబ్బలతో మీడియా ముందు వాపోతున్నారు. జగన్‌ని నమ్మి మోసపోయామని, నష్టపోయామని గగ్గోలుపెడుతున్నారు. పాలనా వ్యవహారాల్లో మితిమీరిన జోక్యం,అవినీతి పర్యవసానమే ఈదుస్థితికి ప్రధాన కారణం, ముఖ్యమంత్రి ప్రజల సమస్యలను గాలికి వదిలేసి వీధికెక్కిన నేతలను పిలిచి పంచాయతీలు చేయడం దైనందిన కార్యక్రమంగా మారింది. ప్రజల నమ్మకం వమ్ము అయింది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద,కృష్ణాజిల్లా

### కుట్రలు, కుతంత్రాల పునాదుల పార్టీ!

సొంత పార్టీనేతలే కుట్రలు చేస్తున్నారని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వాపోతున్నారు. అసలు ఆ పార్టీ పుట్టుకే పెద్ద కుట్ర పూరితం.కుటుంబంలో కుట్రలు,హత్యల్లో కుట్రలు, కోడి కత్తి కుట్ర ఆపై వైద్యంలో కుట్ర,నారాసుర రక్తచరిత్రలో కుట్ర? ఆయనెవరో పార్టీ కార్యకర్త సుబ్బారావు గుప్తా ఇదే విషయాలు చెబితేవారిని చిత్రహింసలకుగురిచేశారు.ఇంకాగొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరుకోవడం ఎందుకు?సొంత పార్టీలోనే కుట్రలు, కుతంత్రాలుంటే పార్టీ భవిష్యత్తు మాటే మిటి? పార్టీనేతలే ఒకరినొకరు నమ్మకంటే ఇకప్రజలు ఎలా నమ్ముతారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మంత్రుల వ్యాఖ్యలు అర్థరహితం!

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతున్నారు.ముఖ్యమంత్రి కానీ,మంత్రులుకానీ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం ఎన్ని విధాలా ఆదుకుంటుందని మనోధైర్యం రైతులకు కల్పించవలసిన తరుణంలో మొహం చాటేశారు. గత మార్చిమాసంలో అకాలవర్షాలకు జరిగినపంటనష్టం అంచనాలు ఇంతవరకు పూర్తికాలేదు. రైతులకష్టనష్టాలు అన్ని దినపత్రికల్లో పతాక శీర్షికలతో వస్తున్నాయి. అయినా మంత్రులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూశారు. ఇప్పుడు ప్రతిపక్ష నేత పర్యటనకు వచ్చిన తర్వాత హడావిడి చేస్తూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదు, చేసిన దానికి చెల్లింపులు లేవు. చంద్రబాబుపై ఎదురుదాడికి మాత్రం అత్యుత్సాహం చూపిస్తారు. రైతులను నిలువునా ముంచిన ఈ పాలకులకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుంది.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం

### మేధావులు నోరువిప్పాలి

రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఉద్యోగుల వేతనాలు జమకాక ఆందోళన చెందుతున్నారు. బిల్లులురాక గుత్తేదార్లు వైకాపా నేతలు మాత్రం దోపిడీలో తమకు సరైన వాటాదక్కక మోసపోయామని గగ్గోలు పెడుతున్నారు. స్థూలంగా రాష్ట్ర పరిస్థితి ఇది. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగాఅయినదానికి కాని దానికిప్రతిచిన్న విషయానికి రాద్ధాంతం చేసిన మేధావులు నోరు విప్పడం లేదు. ఇది వారి భావ దారిద్ర్యానికి పరాకాష్ట. ఇంకా ఉన్నామంటూ నీతి సూత్రాలు చెప్పడానికి మీడియా ముందుకు వస్తారు మహానుభావులు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్‌ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్‌తో కలిసేదెవరు! కలిసొచ్చేదెవరు?

**కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా భావించే రాహుల్‌గాంధీకి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆ పార్టీ భవితవ్యం గురించి ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉన్నా దానిని నిలబెట్టుకునే సామర్థ్యం, సిద్ధాంతబలం ప్రస్తుత కాంగ్రెస్‌కు లేదనే భావన ప్రస్తుత నేతల్లో ఉంది. కొంత మంది వృద్ధ నాయకులు తనువు చలించగా, మరికొంత మంది అధికారంలో లేని కాంగ్రెస్‌లో ఉండడం దండగ అని భావనలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ వదులుకుంటే దాన్ని సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకి కట్టబెట్టడం గుడ్డిలో మెల్ల. అయితే ఆయన సొంత రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనం పట్టంకడితే తప్ప కాంగ్రెస్ పార్టీ, ఖర్గేల పరువు నిలబడేటట్లు లేదు.**

వరిగొండ నవీన్ కుమార్

విపక్షాల బలహీనతే నరేంద్రమోడీకి బలమని ప్రముఖ చరిత్రకారుడు, సామాజిక విశ్లేషకుడు రామచంద్రగుహ ఏనాడో చెప్పారు. దాదాపు ఇదే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకుడు ప్రశాంత్ కిషోర్ కూడా చెప్పారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న వేళ దానికి కాయకల్ప చికిత్స చేసేందుకు ఆయన స్వయంగా చేసిన ప్రతిపాదనలను అప్పట్లో కాంగ్రెస్ అధిష్టాన వర్గంలో కొంత మందికి రుచించలేదు. సరిగ్గా కాంగ్రెస్ ఓటమి పాలై అందులోని సీనియర్‌లంతా ఒక్కొక్కరుగా దూరమవుతున్న వేళ ఆయన కాంగ్రెస్‌కు తులసి తీర్థం పోయాలని సంకల్పించుకున్నా కాంగ్రెస్ పార్టీలోకి ఆయనను కొందరు అనుమతించలేదు. ఆనాటి నుంచి ఆ పార్టీ రోజురోజుకీ మరింత బలహీనపడుతూనే ఉంది. దీనికంతకూ కారణం అధికారంలో లేకపోవడం, పదవులు అనుభవించిన వారంతా ఆ పార్టీని వదిలివెళ్లిపోవడం. అధికారం ఎక్కడుంటే అక్కడ సంపన్న రాజకీయ వేత్తలు చేరిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వెన్నుదన్ను కూడా లేదు. గత తొమ్మిదేళ్లుగా దేశరాజకీయాలు మోడీ చుట్టూ తిరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా భావించే రాహుల్‌గాంధీకి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆ పార్టీ భవితవ్యం గురించి ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉన్నా దానిని నిలబెట్టుకునే సామర్థ్యం, సిద్ధాంతబలం ప్రస్తుత కాంగ్రెస్‌కు లేదనే భావన ప్రస్తుత నేతల్లో ఉంది. కొంత మంది వృద్ధ నాయకులు తనువు చాలించగా, మరికొంత మంది అధికారంలో లేని కాంగ్రెస్‌లో ఉండడం దండగ అని భావనలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ వదులుకుంటే దాన్ని సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకి కట్టబెట్టడం గుడ్డిలో మెల్ల. అయితే ఆయన సొంత రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనం పట్టంకడితే తప్ప కాంగ్రెస్ పార్టీ, ఖర్గేల పరువు నిలబడేటట్లు లేదు. అందుకే అక్కడ కాంగ్రెస్ చావోరేవో తేల్చుకోవాలనే స్థాయిలో పోరాడుతోంది. అప్పుడే కాంగ్రెస్ వచ్చే యేడాది జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నిలదొక్కుకుని బతికి బట్టకట్టకలదు. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్ పార్టీ మాయమైపోతుందని ఎవరూ విశ్లేషించలేరు. కాగా జనామోద నిర్ణయాలు తీసుకున్నా, తీసుకోకపోయినా అధికార పీఠం మీద మోడీ బాగా నిలదొక్కుకున్న పరిస్థితుల్లో విపక్షాల ఐక్యత ఎంతో అవసరం. కానీ ఏ రెండు పార్టీల చెలిమి చూసినా పొత్తు పొసగని నైజమే కనపడుతోంది. వివిధ రాష్ట్రాల్లో రాజ్యమేలుతున్న ప్రాంతీయ పార్టీలు మాత్రమే కేంద్రంలోఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రయత్నిస్తున్నాయి. ఎవరికి వారే మోడీ పాలనపై సవాళ్లు విసురుతున్నారు. కానీ నలుగురినీ కలుపుకుని రావడంలో వారంతా



విఫలమవుతున్నారు. కాంగ్రెస్ మినహా మిగిలిన విపక్షాలు కలిస్తేనే మోడీని ఇంటికి పంపేయవచ్చని కొన్ని పక్షాలంటే, బిఆర్‌ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుమాత్రం కాంగ్రెస్‌ను కలుపుకొని వెళ్లాల్సిన అవసరం ఉందని అంచనా వేస్తున్నారు. మోడీ పీఠం కదిలించాలంటే కాంగ్రెస్ ఆసరా కావాల్సిందేనని ఆ దిశగా అడుగులు వేసి అధికారం కోల్పోయిన నేతగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు చరిత్రలో మిగిలిపోయారు. 1983లో కాంగ్రెస్‌పార్టీ అవినీతి పాలనకు వ్యతిరేకంగా పుట్టినపార్టీ తెలుగుదేశం. కానీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేశారనే కోపంతో మోడీ వ్యవహారశైలిని వ్యతిరేకించి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రా ప్రజలు సమ్మతించలేదు. అందుకే గత ఎన్నికల్లో రాహుల్ గాంధీతో అంటకాగేందుకు సిద్ధమైన చంద్రబాబును పనిగట్టుకొని ఓడగట్టారు. అందుచేత ఆయన తన నిర్ణయమే తనను అధికారానికి దూరం చేసిందని గ్రహించి, ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ పార్టీతో అంటీముట్టనట్లు వ్యవహరించారు. అయినా ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ ఊసే ఎత్తలేదు. కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, ఇప్పటి మోడీ ప్రభుత్వ పాలనకూ పెద్ద తేడా కనపడదు. కానీ అప్పటి కాంగ్రెస్ పెత్తనానికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ అదే కాంగ్రెస్‌తో చేరి మోడీ మీద పోరాటం చేసిన విషయం ఒక చారిత్రక రాజకీయ తప్పిదంగా మిగిలిపోయింది. ఆనాటి రాజకీయ కాకలో చంద్రబాబు మోడీ మీద ఎన్నో కువిమర్శలు చేశారు. అప్పటి నుంచీ ఎన్నో సార్లు మోడీని ప్రసన్నం చేసుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు.దానికి కొనసాగింపుగా వచ్చే యేడాది ఆంధ్రప్రదేశ్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల ముందస్తు వ్యూహంలో భాగంగా చంద్రబాబు తాజాగా ఇప్పుడు మోడీ విధానాలకు అనుకూల ప్రసంగాలు చేశారు. అంటే మోడీ పట్ల సానుకూల దృక్పథంలో ఉన్నారన్నమాటే. ఇక విపక్షాలను ఐక్యపరచాలనుకున్న ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తాజాగా ఆపార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చి దాదాపు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానన్న సంకేతాలు ఇచ్చారు. రాజీనామాను ఉపసంహరించుకున్నా ఆయనకు రాజకీయాలపట్ల శ్రద్ధ తగ్గిపోతోందన్న విషయం ఇటీవల మహారాష్ట్రలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు కళ్లకు కట్టినట్లు చెబుతున్నాయి. మోడీపై ఒంటికాలి మీద లేచిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నిశ్శబ్ద పోరాటం మీదనే నమ్మకం పెట్టుకున్నట్లున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం కాంగ్రెస్‌తో కలిసి ఉన్నారు. ఒకరి చల్లని చూపులు మరొకరి మీద ఉంటాయి. మరోపక్క బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కూడా మోడీని వ్యతిరేకిస్తూ సొంత వ్యూహంతో ముందుకు కదిలారు. ఎవరికారణాలు వారికున్నాయి. వీరంతా కలవడమెప్పుడు? మోడీకి వ్యతిరేకంగా అశేష దేశ ఓటర్లను ఏకం చేయగలిగేది ఎప్పుడు? వ్యూహకర్తలు, అనుభవజ్ఞులు లేని కాంగ్రెస్‌కు మేలుకొలుపు కావాలంటే కర్ణాటక ఎన్నికలే దిక్సూచి కాగలవు. ●

# బిఆర్‌ఎస్ భవిష్యత్తుకు అక్కడే పునాది!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారత రాష్ట్ర సమితి స్థాపించి 'అబ్ కి బార్‌కిసాన్ సర్కార్' నినాదంతో తెలంగాణ గడ్డ నుండి సుజల దృశ్యం ఆవిష్కరణకు సింహం బయలు దేరింది. రైతు రాజ్యం నిర్మించేందుకు అవసరమైతే బొంతపురుగును ముద్దాడుతాడనే నమ్మకం మహా జనులకు కలిగింది. దేశంలోని విద్యావంతులు, మేధావులు, కవులు, కళాకారులు, కార్మిక, కర్షకలోకం ఎర్రతివాచివేసి జాగృతం చేస్తుంది. దేశం బాగుపడాలంటే బిజెపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందని మరట్వాడా విశ్వసిస్తుంది. మహారాష్ట్రలో ఏర్పాటు చేసి మూడు బహిరంగ సభలను విజయవంతం చేసి మరాఠీల గుండెను ముద్దాడింది. కేంద్రంలోని మోడీ సర్కార్, బిజెపిరైతు వ్యతిరేక విధానాలు కర్షకలోకాన్ని విచ్ఛిన్నం చేస్తూ ప్రత్యామ్నాయం లేదని, విర్రవీగుతున్న తరుణంలో కెసిఆర్ నాయకత్వంలో దేశ భవిష్యత్‌కు విస్తరించాలని జాతి స్వాగతిస్తున్నది. దేశ రాజకీయాల్లో సిఎం కేసిఆర్ అరంగేట్రం చేయడం మహారాష్ట్రకో బదల్నా కెసిఆర్ జరూర్ ఆనా అన్నట్లుగా ప్రతి సభా విజయవంతం అయింది. మరాఠి ప్రజల అభిమతం నూతన చరిత్రకు నాంది పలికింది. గొప్ప రాజనీతిజ్ఞుడైన కెసిఆర్‌లో సమకాలీన సమస్యలపై అవగాహన, విషయ పరిజ్ఞానం, అన్ని భాషల్లో ఆయనకున్న ప్రావీణ్యత అసాధారణం. ప్రజాస్వామ్య రాజకీయాల్లో ప్రసంగాలకు ఎంత ప్రాధాన్యం ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశ రాజకీయాల్లోకి వస్తే తమ జీవితాలు బాగుపడుతాయనే విశ్వాసం, ప్రపంచ దేశాలు అబ్బురపడేలా తెలంగాణ ప్రభుత్వ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుదేశానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. పాలకులకు ముందుచూపు లేని కారణంగా 75ఏళ్ల అమృత మహోత్సవంలో దేశం అన్ని రంగాల్లో వెనుకబడింది. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం ఒక్కటి కాదు అన్ని రంగాల్లో పాతాళలోకంలో పేరుకు




పోయింది. దేశంలో రాజకీయాలు చేయడానికి కాదు, గుణాత్మక మార్పుల కోసం బిఆర్‌ఎస్ పుట్టింది. అంబేద్కర్ లాంటిమహానుభావునికి జన్మనిచ్చి మరట్వాడా గడ్డలో నాందేడ్ వేదికగా బిజెపి అరాచకాలను ఎండగట్టి, దేశానికి అన్నంపెట్టే రైతన్నలపై సవతి ప్రేమ కురిపిస్తున్న మోడీ సర్కార్ విధానాలను ప్రశ్నించారు. కాందార్ సభలో స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురడమే లక్ష్యంగా అన్ని జిల్లాపరిషత్‌లో పోటీ చేస్తుందని ప్రకటించడంతో నియామకాలే ఏజెండాగా సాగిన ప్రసంగంతో మహా ప్రజలు రైతుల కిస్మత్ కోసం కెసిఆర్‌కు అవకాశం ఇవ్వాలని అభివాదం చేశారు. ఇప్పటిదాకా చేసింది ఓట్ల రాజకీయాలే కదా? తెలంగాణలో అమలు అవుతున్న రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్ పథకాలు ప్రవేశపెట్టితే మహారాష్ట్రలో బక్క మనిషి అవసరం లేదుకదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. రైతును రాజు చేస్తానని, రైతు ఆదాయం రెట్టింపు చేస్తానని ఉత్తర ప్రగల్భాలు పలికి రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెచ్చి 750 మంది రైతుల ఉసురు పోసుకున్నది. కెసిఆర్ తిరగబడే సరికి చట్టాల బిల్లు విరమించుకుంది. ఆ కాస్త మెరుగుగా ఉన్న రైతన్నల మీటర్ల పేరుతో నడ్డి విరిచింది. అమెరికా, చైనా కంటే కూడా భారత్‌లో ఉన్నంత సాగు యోగ్యమైన భూమి ప్రపంచంలో ఎక్కడా లేదు. కానీ దేశంలో అన్నీ వున్నా అల్లుడినోట్లో శని ఉన్నట్లు కాంగ్రెస్, బిజెపి దొందు దొందే అన్నట్లు ఒకరు అంబానీ భక్తులు, మరొకరు అదానీ భక్తులు.మహారాష్ట్రలో భారీ బహిరంగ సభలు ఒకటిని మించి ఒకటి విజయవంతంకావడం, ఔరంగాబాద్ వేదికకు వచ్చిన ప్రభంజనం చూస్తుంటే 54ఏళ్ల కాంగ్రెస్‌తో 14ఏళ్ల బిజెపితో గోసపడ్డట్టు వారి ఆక్రోశం ఒకవైపు, కనబర్చిన ఉత్సాహం చూస్తే ఆవేదన అర్థంఅవుతున్నది. మహారాష్ట్రలో పుట్టే కృష్ణా,గోదావరి నదులను ఉపయోగించుకోవాలన్న ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. నేతలకు చిత్తశుద్ధి ఉంటే ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉండి పేలవమైన సీట్లకు పరిమితమై దిగజారి బిజెపి ఎందుకోసం విషం చిమ్ముతుందో అర్థం చేసుకోలేనంత వెనుకబడి మహా ప్రజలు లేరు. ఆయన ప్రయాణం మొదట పరాజయాలతోనే మొదలై ప్రజల సమస్యలను నిశితంగా అర్థం చేసుకుని మళ్లీ వాటిని వారికే సులువైన మాటల్లో వినిపించడం కెసిఆర్ ప్రత్యేకత. మహా గురించి ఇప్పటికీ కెసిఆర్‌కు ఉన్నంత అవగాహన, ప్రత్యర్థులను ఎదుర్కోవడంలో ఆయన చూపించగల తెగువ ఉన్న నాయకులు మరెవరూ లేరని నమ్మి, మహారాష్ట్ర ప్రజలు అడుగడుగునా పలికిన నీరాజనాలే నిలువెత్తు నిదర్శనం. ●

# మావోల లక్ష్యం రాజ్యం వీరభోజ్యమా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కార్మికదినోత్సవమైన మేడే పూర్వసంధ్యలో ఆదివారం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా దామ్రేచా, మన్నెరాజారాం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుల అహరిదళ కమాండర్ బిట్లు అడవి మాధవితోపాటు, శ్రీకాంత్, వాసు అనే మరోఇద్దరు మావోయిస్టులు మరణించారు. వీరిపై రూ. 38 లక్షల రివార్డు ఉన్నట్టు సమాచారం. ఇటీవల సాయినాథ్ అనే విద్యార్థి హత్యకు వీరు కారుకులని,అలాగే రోడ్డునిర్మాణ యంత్రాల దగ్ధంతోపాటు మరెన్నో నేరాలలో వీరునిందితులని తెలుస్తోంది. మహారాష్ట్ర నక్సల్స్ వ్యతిరేక ప్రత్యేక విభాగం సి-60కి చెందిన జవాన్లు, కమాండోలు ప్రాణహిత నదిపరిసర ప్రాంతాల్లో గాలింపు జరుపుతున్న సందర్భంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలం నుంచి పోలీసులు ఆయుధాలు, ఇతర సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.ఏ రకంగాచూసినా ఈ సంఘటన మావోలకి నిరాశజనకమైనది. ఈ జిల్లాలో గతంలోనూ మావోయిస్టులకు భారీ నష్టం జరిగింది. మొన్నటికి మొన్న ఏప్రిల్ 1న ఇదే జిల్లాలో కీలక మావోయిస్టు ఎన్‌కౌంటరయ్యాడు. 2021 సంవత్సరం శీతాకాలం నవంబర్ 13న జరిగిన భారీఎన్‌కౌంటర్‌లో ఏకంగా మావోయిస్టు కేంద్ర కమిటీ (సిసి) సభ్యుడు,సాయుధ దళాలకు మార్గదర్శనం చేసే తేలేతుమ్డేతోపాటు మొత్తం 27మంది మరణించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన ఈ ఎదురు కాల్పుల్లో అటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కీలక మావోయిస్టులు కూడా మరణించారు. మరెందరో గాయపడ్డారు. పెద్దసంఖ్యలో ఆధునిక ఆయుధాలను కోల్పోయారు. అలా మావోయిస్టులకు అపార నష్టం జరిగింది.ఆర్థిక వనరులు, మానవ వనరుల నష్టం చోటు చేసుకుంది. ఈ క్రమంలో భద్రతా బలగాలకూ నష్టం జరిగింది. ఈ రకమైన దృశ్యాలు దండకారణ్యం ఆనుకుని ఉన్న రాష్ట్రాల్లో అటవీ ప్రాంతాల్లో అగుపిస్తాయి. ఇటీవల చత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లా అరన్‌పూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఐఈడి మందుపాతర పేల్చి పదిమంది పోలీసులను బలిగొన్న విషయం విదితమే. బీహార్, జార్ఖండ్‌లలోనూ మావోయిస్టులు హింస రచనను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా జార్ఖండ్‌లో ఐదుగురు కీలక మావోయిస్టులు ఓ ఎన్‌కౌంటర్‌లో కన్నుమూశారు.వారిఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోనూ ఇవే దృశ్యాలు అగుపిస్తున్నాయి. గత డిసెంబర్‌లో ఒడిశా కొందమాల్ జిల్లాలో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు (ఏఓబి) ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లోని పుట్టపాడు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణలోని చర్లలోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్ (ఎల్‌ఓసి) కమాండర్ మడకం ఎర్రయ్య అలియాస్ రాజేశ్‌తోపాటు మరో మావోయిస్టు మరణించాడు. రాజేశ్ ఛత్తీస్‌గఢ్‌కు చెందినప్పటికీ చాలా కాలంగా భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో పనిచేస్తున్నాడు. ఇతను మందుపాతరల తయారీ, అమర్చడం, పేల్చడంలో దిట్ట అని తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఛత్తీస్‌గఢ్, అరుణ్‌పూరీలో మందుపాతర పేల్చినఘటనకు సంబంధించి తాజాగా పోలీసులుముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేశారు. వారు నేరాన్ని అంగీకరించారని పోలీసులు పేర్కొన్నారు. ఇలా పోరాడుతూ తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధించాలన్నది వారి లక్ష్యం. రాజ్యం వీరభోజ్యం అన్న మాట వారిలో బలంగా నాటుకుంది. అందుకే దశాబ్దాలుగా సాయుధ తిరుగుబాటుకు సంపూర్ణ సన్నాహాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు.వారిదే వీరభోజ్యం అన్న విషయం విదితమే.మరి మావోయిస్టుల రాజ్య కాంక్ష, వీరభోజ్యం ఆశఇలా ఆయుధం ద్వారా, సాయుధ పోరా టం ద్వారాసాధ్యం కాదని గత చరిత్ర తాజాఅనుభవాలు, వర్త మాన పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. అయినా సాహసించి తాము విశ్వసించిన మార్గంలో శతాబ్దం క్రితం చైనాలో మావో మహాశయుడు ఆచరించిన మార్గం ఇక్కడ భారత్‌లోనూ శిరోధార్య మని గుడ్డిగా నమ్మి మావోయిస్టులు ఎంతో తెలివైన చురుకైన తమ వారిని కోల్పోవడం,అదే సమయంలో భద్రతా బలగాలను, పోలీసులను బలితీసుకోవడం ఏమాత్రం భావ్యంకాదు. ఈ చర్యలు వర్తమాన కాలానికి అసలు 'సింక్' కావడం లేదు. ఇసుమంత ప్రయోజనం చేకూరడం లేదు. మరలాంటప్పుడు ఇంతటి వెచ్చటి నెత్తురు వృధాగా నేలపాలు ఎందుకు కావాలి?అందరూ ఆలోచించాల్సిన అంశం. నిశితంగా పరిశీలించాలి. దేశం స్వాతంత్ర్యం పొందాక అనేకానేక ఆకాంక్షలతో వివిధ ప్రాంతాల్లో సాయుధ పోరాటాలు,ఉద్యమాలు, తిరుగుబాట్లు జరిగాయి. కానీ ఏదీ విజయవంతం కాలేదు.కారణం ప్రతి ఐదుసంవత్సరాలకోసారి ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వాన్ని నిర్ణయించుకుంటున్నారు. దీన్ని కాదని మరోదారిలో, మాయదారి దారిలోపయనిద్దామని ఎందరో ఉసిగొల్పినా అవన్నీ తాత్కాలికంగా కనిపించి కనుమరుగయ్యాయి. ఇప్పుడు మావోయిస్టులు ఏ సిద్ధాంతాల పునాదిపై సమసమాజం నిర్మిస్తామని చెబుతున్నారో అదో అదే సిద్ధాంతం ఇరుసుగా ఉమ్మడి భారత కమ్యూనిస్టు పార్టీ 1947-51 ప్రాంతంలో తెలంగాణలో, మరి కొన్నిచోట్ల భీకర పోరాటం చేసింది. గెరిల్లా దళాలను నిర్మించింది. పటాలాలను ఏర్పాటు చేసింది. అయినా రాజ్యాధికారం చేపట్టలేకపోయింది. చివరికి ప్రజాస్వామ్య పంథాలో ఎన్నికల్లో పోటీ చేసినా అధికారాన్ని అందుకోలేకపోయింది.ఆ కుదురులోంచే వచ్చిన మావోయిస్టులు అర్థశతాబ్దం తరువాత ఇప్పుడు ఆ పద్ధతిలో ఎలా రాజ్యాధికారం చేపడతారు? పైగా కాలమాన పరిస్థితులు అనూహ్యంగా మారాయి.ప్రపంచ పరిస్థితులు,శ్రామిక ప్రజల జీవితాలు, జీవన విధానం ఊహాకందని రీతిలో మార్పుచెందాయి. ఈ నేపథ్యంలో తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం ఎలా లభిస్తుంది? ఇది కోటి రూకల ప్రశ్న. సిద్ధాంతం పేరగాక జాతుల పేర తమకు ప్రత్యేక దేశంకావాలని, ఈ దేశం నుంచి విడిపోతామని పోరుబాట పట్టిన పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో మావోయిస్టులతోపాటు అందరికీ తెలుసు.ఖలిస్థాన్ కోసం తాజాగా తీవ్రంగా ప్రయత్నించిన అమృత్‌పాల్ సింగ్ నెలరోజుల పాటు పంజాబ్ పోలీసులను ముప్పుతిప్పలు పెట్టినా తరువాత లొంగిపోయాడు. అరెస్టు అయ్యాడు. ఆదర్శ నాయకుడిగా భావించిన జర్నైల్‌సింగ్ భారత బలగాల చేతిలో హతమైన సంగతి తెలిసిందే. ఈశాన్యరాష్ట్రాల్లో క్రమశిక్షణ గల,సాయుధ సంపత్తిగల సైన్యం గల గ్రూపులు,పార్టీలు అనేకం ఉన్నా ఆయా సందర్భాల్లో సంచలనాలు సృష్టించినా అంతిమంగా శాంతిమార్గం పట్టిన సంగతి, జనజీవన స్రవంతిలో కొనసాగుతున్న విషయం విదితమే. ఇక శ్రీలంకలో ప్రత్యేక తమిళ ఈలం కోసం భయంకరంగా సాగిన యుద్ధం ఆ ఛాయలు పొరుగున ఉన్న తమిళనాడులో బలంగా కనిపించినా చివరకు ఆపోరు చల్లారిపోయింది.ప్రత్యేకదేశం రాజ్యంవీర భోజ్యం అన్న తీవ్రమైన కాంక్ష కలగానే మిగిలిపోయింది.ఈ తమిళ ఈలం నుంచి నక్సలైట్లు వర్ధమాన మావోయిస్టులు ఆయుధ శిక్షణపొంది, మందుపాతరలు తయారు చేయడం, పేల్చడం నేర్చుకుని దశాబ్దాలుగా ఆచరణలో పెడుతున్నా మావోయిస్టులకల నెరవేరే అవకాశం ఇసుమంత కూడా కనిపించడం లేదు.సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లాలోని అడవిలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కీలక మావోయిస్టులు మరణించారు.వీరిపై భారీ మొత్తంలో రివార్డు ఉందని పోలీసు అధికారులు చెప్పారు. ఇలా ఎన్నో ఉదాహరణలు, అనుభవాలు కళ్లెదుట కనిపిస్తున్నా ప్రపంచంలో శక్తిమంతమైన దేశంగా రాజ్యంగా భారతదేశం వేగంగా ఎదుగుతున్న వైనం గమనిస్తున్నా మావోయిస్టులు మాత్రం ఇలా మొండిగా పిడివాద ధోరణిలోరాజ్యభోజ్యం అనుభవించడానికి ఆయుధాలు ఎక్కుపెట్టడం ఏవిధంగా ఆహ్వానించదగ్గ చర్య అనిపించుకుంటుంది?. ●

## రేపు మామిడాడకు చిన్న జీయర్ స్వామి రాక



పెదపూడి, మే 8, ప్రభాతవార్త : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ శివారు సూర్యనారాయణపురంలో గల అలివేలు మంగ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో గాలిగోపురం శంకుస్థాపన నిమిత్తం త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి బుధవారం సాయంత్రం 4 గంటలకు వస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి మోహనరామ గంగాధర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కుమారి నల్లమిల్లి గాయత్రిచే భరటనాట్య ను త్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నల్లమిల్లి లక్ష్మీ వెంకటరమణ రెడ్డి, మల్లీడి వెంకట బుజ్జి రెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి అప్పారెడ్డి, పడాల అమ్మిరెడ్డిలు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# పశువుల షెడ్డు పై విజిలెన్స్ అధికారుల దాడి



- నిల్వ వుంచిన రేషన్ బియ్యం పట్టివేత
- రూ.లక్ష 27 వేల విలువగల 2 టన్నుల 50 కేజీల బియ్యం స్వాధీనం

**మండపేట (బ్యూరో ఇంఛార్జి), మే 08 ( ప్రభాతవార్త) :**

**పశువుల షెడ్డులో రహస్యంగా నిల్వ ఉంచిన రూ.లక్ష 27 వేలు విలువైన 2 టన్నుల 50 కేజీల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని మూడు మోటార్ సైకిల్ ఒక ఎలక్ట్రానిక్ కాటా స్వాధీనం చేసుకున్నారు.**



దీనికి సంబంధించి రాజమహేంద్రవరం విజిలెన్స్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రీజనల్ అధికారి కరణం కుమార్ తెలిపిన వివరాల ప్రకారం డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట పట్టణం రాజరత్న బైపాస్ రోడ్ లోని నిమ్మలపూడి రామన్న చౌదరి పశువుల షెడ్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారన్న ముందస్తు సమాచారంతో విజిలెన్స్ అండ్ రెవెన్యూ , సివిల్ సప్లై అధికారుల బృందం పశువుల షెడ్ వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టగా 41 బ్యాగ్ లలో నిల్వ ఉంచిన సుమారు 2050 కేజీల పిడిఎస్ బియ్యం గుర్తించారు. మండపేటకు చెందిన ఆనందరెడ్డి, సోమేశ్కుమార్లు మోటార్ సైకిలిస్టుల నుంచి గుమస్తా బాలసుబ్రహ్మణ్యం సహాయంతో కిలో 20 రూపాయలు చొప్పున రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అధికారుల తనిఖీ సమయంలో పెద్దిరెడ్డి సత్యనారాయణ, కావల వీర్రాజు , మఠంశెట్టి రామకృష్ణ అనే వ్యక్తులు మోటార్ సైకిల్ పై పిడిఎస్ బియ్యాన్ని విక్రయించడానికి వచ్చారు. వీరు ఏడిద , మండపేట పరిసర ప్రాంతాల నుండి పిడిఎస్

- మిగతా 6లో..



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

• కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త** : విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆకాంక్షించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థినీ విద్యార్థులను కలెక్టర్ హిమాన్షు శుక్లా సత్కరించారు. వీరిలో సఖినేటిపల్లి మండలం మోరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చెల్లుబోయిన యాశ్విత, మండపేట మండలం తాపేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన కోణాల వెంకట వినయ్, స్థానిక జిల్లా పరిషత్

తరువాయి 6లో..

## రక్తదానం చేద్దాం.. చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

రక్తదానం చేసిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం సిటీ, మే 8, ప్రభాతవార్త :** తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ తల సేమియా దినోత్సవం సందర్భంగా జైన్ సేవా సమితి , మేఘన హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ జక్కంపూడి రామ్మోహన్ రావు బ్లడ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడారు. రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా 150 మంది రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జైన్ సేవాసమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్రేయపురం మండలంలో వివిధ గ్రామాల నుంచి 4,500 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

వ్యవసాయశాఖ ఏడిఏ ఎంవి రామారావు

**ఆత్రేయపురం, మే 8, ప్రభాతవార్త** : డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాల రైతుల నుంచి ఇంతవరకు 4,500 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్లు కొత్తపేట డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎంవి రామారావు తెలిపారు. ఈ ప్రాంతంలో గల ధాన్యం రాసులను తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. తుఫాన్ ప్రభావం వల్ల రాబోయే 2 రోజుల్లో రైతులు తమ ధాన్యాన్ని భద్రాపర్చుకోవాల్సిందిగా సూచించారు. ఇంతవరకు 2,800 ఎకరాలలో కోతలు పూర్తి అయినట్లు తెలిపారు. ఉపాధి కూలీలను సైతం ధాన్యం ఆరబెట్టడానికి వినియోగిస్తున్నట్లు

తరువాయి 6లో..

## అవినీతి ఆరోపణలతో జిజిహెచ్ ఉద్యోగి ఇళ్ళు, కార్యాలయంలో ఎసిబి అధికారులు సోదాలు

- అక్రమ నగదు,బంగారం గుర్తించాం
- సోదాలు కొనసాగుతాయి ఎసిబి అడిషనల్ ఎస్పీ సౌజన్య





**కాకినాడ సిటి,మే 8,(ప్రభాతవార్త) :** కాకినాడ జిజిహెచ్ లో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోమావారం దాడులు నిర్వహించారు.జిజిహెచ్ లో జూనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్న వై సత్యనారాయణ పై వచ్చిన ఆరోపణలు,పిర్యాధులపై ఏ సీబీ బృందాలు జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాకులో, సత్యనారయణ బంధువుల ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిబి ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య మీడియాతో మాట్లాడుతూ జిజిహెచ్ ఉద్యోగి అయినా సత్యనారయణపై

తరువాయి 6లో..

## గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న కలెక్టర్ కృతికా శుక్లా



**కాకినాడ బ్యూరో మే 8, ప్రభాత వార్త :** రెడ్క్రాస్ సేవా కార్యక్రమాలకు అందించిన విశేష సేవలు, తోడ్పాటుకు గాను ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ప్రతిష్టాత్మక గవర్నర్ పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం ప్రపంచ రెడ్క్రాస్ దినోత్సవం సందర్భంగా రాజ్భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్.. కలెక్టర్ కృతికా శుక్లాకు పురస్కారం

- తరువాయి 6లో..

## తూర్పు గోదావరి జిల్లాకు ప్రతిష్టాత్మకమైన రెడ్ క్రాస్ అవార్డ్

**రాజమహేంద్రవరం మే 8, ప్రభాత వార్త బ్యూరో :** తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ శాఖ కు ప్రతిష్ఠాత్మక రెడ్ క్రాస్ విభాగం అవార్డ్ రావడం జరిగిందని, సదరు అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా తీసుకున్నట్లు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం విజయవాడ రాజ్ భవన్ దర్భర్ హలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా అవార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమము జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ చైర్మన్, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, 'ఒక చెట్టును నాటండి- గ్రహాన్ని రక్షించండి' అనే థీమ్తో భారీ చెట్ల

తరువాయి 6లో..





## పది ఫలితాలలో కొత్తపేట భాష్యం అగ్రస్థానం

**కొత్తపేట మే 8 (ప్రభాతవార్త):** పదవతరగతి పరీక్షా ఫలితాలలో కొత్తపేట మండలం పరిధిలో భాష్యం విద్యార్థులు అగ్రస్థానం లో నిలిచారని ప్రిన్సిపాల్ ఎం లోకేశ్వరరావు తెలిపారు.ఎ.దీక్ష సాత్విక్ 586/600 మార్కులతో మండలం లో ప్రథమ స్థానం సాధించగా,ఎస్.సారిక 583,ఎస్.పి.సత్యశ్రీజ 576,బి.హర్షిత 572, పి.వెంకట శరణ్య 562,550 పైన తొమ్మిది మంది,500 మార్కులు పైన 23 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.



## విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలి

**యు.కొత్తపల్లి, మే 8 (ప్రభాతవార్త):** గ్రంథాలయాల ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాలను వినియోగించుకోవాలని మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్ అన్నారు. పౌర గ్రంథాలయాల శాఖ ఆదేశాలతో వేసవి విజ్ఞాన ప్రారంభ శిబిరాన్ని ఉప్పాడ శాఖ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కథలు చదివించడం, చెప్పించడంతో పాటు వేదిక మ్యాథ్స్ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వచ్చే నెల 11వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని శాఖ అధికారిణి నళిని ప్రియ తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లాజీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం ఒక్కటే ఉత్తమ మార్గం - ఒమ్మి రఘురామ్



**జగ్గంపేట మే 8 ప్రభాతవార్త :** జ్ఞాన సముపార్జనకు ఎన్నో మార్గాలు ఉన్నాయని, అన్నింటిలో పుస్తక పఠనం ఉత్తమమైన మార్గమని ప్రముఖ విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి ఒమ్మి రఘురామ్ అన్నారు. సోమవారం జగ్గంపేట శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరం ప్రారంభ కార్యక్రమానికి ఆయనకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లలు ఈ శిక్షణా శిబిరాన్ని చక్కగా ఉపయోగించుకోవాలని, పుస్తక పఠనం, కథలు చెప్పడం, కథలు వినడం, వివిధ విభాగాలలో నైపుణ్యాలను వృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఇంటర్ నెట్ నుండి మనకు లభ్యం అయ్యే సమాచారం అంతా పుస్తక పఠనం ద్వారా సంపాదించిన సమాచారం మాత్రమే అని మనం గుర్తించి పుస్తక పఠనం పై విద్యార్థులు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో . మారిశెట్టి భద్రం, లైబ్రరీయన్ ఉదయ్ భాస్కర్ , ముమ్మిడివరం సురేష్ , ఎంపీటీసీ ఆకుల శ్రీధర్,ఉప సర్పంచ్ బండారు రాజా వైసీపీ నాయకులు నిలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు,బచ్చల సుధీర్, డెక్క శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

### సర్పంచ్ బేబీరాణి..

**అంబాజీపేట, మే 08, ప్రభాతవార్త :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతీ విద్యార్థి కంప్యూటర్ రంగంలో రాణించాలంటే సాంకేతిక పరిజ్ఞానంను అలవర్చుకోవాలని సర్పంచ్ కోట బేబిరాణి అన్నారు. మండలంలోని చిరతపూడి జెడ్పీ హైస్కూల్లో బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులను సర్పంచ్ బేబిరాణి సోమవారం ప్రారంభించారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు 1 నుంచి 9వ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణను ల్యాప్టాప్ పై ఇవ్వనున్నామని ట్రైనీ మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు. వేదిక మేక్స్, పెయింటింగ్, రెజ్యూమ్ బిల్డింగ్, ఆన్లైన్ సేవలు, ఇంటర్వ్యూ స్కిల్స్, మాక్ ఇంటర్వ్యూ, ఆన్లైన్ ఎడ్యుకేషన్ తదితర వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణను ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బేబి రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి అష్ట ద్రవ్య అభిషేకాలు



**అమలాపురం రూరల్, మే 8, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వర స్వామి ఆలయంలో కొలువుతీరిన శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి సోమవారం అష్ట ద్రవ్య అభిషేకాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు గుమ్మడి సద్గురు సత్యనారాయణ పౌరోహిత్యంలో స్వామివారికి పూజలు జరిపించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ ప్రసాదాలు పంచారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో అఖండ దీపారాధన చేశారు.

# తూర్పు గోదావరి జిల్లా కు ప్రతిష్టాత్మకమైన రెడ్ క్రాస్ అవార్డ్

పెంపకం ప్రచారం మరియు "దానం చేయండి" అనే థీమ్‌తో రక్తదాన ప్రచారం వంటి కార్యక్రమాలు రాష్ట్ర రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గత 3 సంవత్సరాలలో చేపట్టిన కార్యక్రమాలు మరియు అందించిన సేవలు అభినందనీయం అన్నారు. బ్లడ్-సేవ్ ఎ లైఫ్', రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించే దృష్టి పెట్టవలసిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత వివరాలు తెలియచేస్తూ, వివిధ జిల్లాల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో "సేవా కార్యక్రమాలు, సామాజిక చైతన్య వంతమైన కార్యక్రమాలు అమలు కోసం నిధుల సేకరణ నేపథ్యంలో అవార్డ్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఆమేరకు జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవార్డ్ కి నిర్దేశించిన గడువు లోగా సుమారు రూ.40 లక్షల మేర విరాళాలు సేకరణ చెయ్యడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తి తో రానున్న రోజుల్లో జిల్లా రెడ్ క్రాస్ శాఖ ద్వారా సేవా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక అంశాలపై అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ అరుదైన గౌరవం మన జిల్లాకు దక్కడంలో జిల్లా యంత్రాంగం, కార్పొరేట్ సంస్థలు, రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం వల్ల సాధ్యం అయినట్లు మాధవీలత తెలిపారు. అవార్డ్ వచ్చిన సందర్భంగా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న
# కలెక్టర్ కృతికా శుక్లా

అందజేశారు. వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతూ సామాజిక సేవలో విశిష్టతను, తనదైన గుర్తింపును పొందిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కాకినాడ జిల్లా శాఖ ఇప్పటికే పలు అవార్డులను సొంతం చేసుకుంది. ఆయిదోట్లుగా వరుసగా రాష్ట్రస్థాయి అత్యుత్తమ పురస్కారాలు జిల్లాకు లభిస్తుండగా.. ఈ ఏడాది కూడా మరో అత్యుత్తమ పురస్కారం సాధించిన కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు, రెడ్‌క్రాస్ జిల్లాశాఖకు గవర్నర్ అభినందనలు తెలియజేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వాత్సల్య వృద్ధాశ్రమం, యోగా కేంద్రం, విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలు, తలసేమియా కేంద్రం, బ్లడ్ బ్యాంకు వంటి వాటితో నిబద్ధత, అంకితభావంతో సమాజానికి విశేషమైన సేవలు అందిస్తోంది.. ఇప్పటికే వివిధ అవార్డులు సొంతమయ్యాయని కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. ఈ ఏడాది కూడా గౌరవ గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా శాఖకు మంచి గుర్తింపు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా గవర్నర్ నుంచి అవార్డు అందుకోవడంపై రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఛైర్మన్ వైడీ రామారావు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ డా. కృతికా శుక్లా నేతృత్వంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఛైర్మన్ వైడీ రామారావు పాల్గొన్నారు.

## వంటెద్దు జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు



**అమలాపురం టౌన్, మే 08 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దివ్యాంగుల గౌరవ అధ్యక్షులు మరియు వైసీపీ సీనియర్ నాయకులు వంటెద్దు వెంకన్న నాయుడు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అమలాపురం బస్టాండ్ వద్ద గల ఆంజనేయ స్వామి వారి టెంపుల్ వద్ద అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం హరి మనోవికాస కేంద్రం వద్ద కేక్ కటింగ్ చేసి వారికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అమలాపురం పేతానివారి పాలెంలో సెయింట్ జోసెఫ్ వృద్ధాశ్రమంలో అల్పాహారం అందించడం జరిగింది. మధ్యాహ్నం ఇమ్మిడివరప్పాడు గ్రామంలో మదర్ తెరెసా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల బాలాజీ గారు, నల్ల హేమంత్ గారు, తిక్క బాబి గారు, పెట్టా సత్యనారాయణ గారు, చింతపూడి వెంకన్న బాబు, చీకట్ల చిన్న, భీమనాదం లక్ష్మణరావు, గుర్రం రెడ్డి నాయుడు, అడపా తేజ, అత్తిలి గణేష్, గొల్లపల్లి బాబీ, దేవాది రాజు ,నల్ల సాయిరాం, మోరం నాని, మోరం రవి పాల్గొన్నారు.

# స్పందనకు -338 అర్జీలు..



**కాకినాడ, మే 08, కాకినాడ :** స్పందనలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించాలని ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్, కాకినాడ కమిషనర్ డా.ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టరు డా.ఆర్.మహేష్ కుమార్..ఇంచార్జ్ డీఆర్వో, డీఆర్డీవో పీడీ కె శ్రీరమణి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణబీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మిలతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ళ పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-338 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు ప్రత్యేక కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల బిజెపి కార్యవర్గ సమావేశం



**మలికిపురం మే 08 (ప్రభాతవార్త ):** మలికిపురం మండల బిజెపి కార్యవర్గ సమావేశం మలికిపురంలో అద్యుతరామరాజు కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కాపిశెట్టి కనకేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ అడబాల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాలతో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు మరియు ఇసుక మాఫియా, గ్రామాలకు విడుదల చేసిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. జల జీవన మిషన్ పథకాన్ని పారద్రోలగా నిర్వహించడం లేదని, రేషన్ కార్డులను కేవలం విద్యుత్ వినియోగం వంక చూపుతూ రేషన్ కార్డులను మాఫీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాగే కొంతమంది బ్రతకటానికి బ్రతుకు తెరువు లేనటువంటి వారికి అనేకమందికి నెలసరి ఇచ్చే పెన్షన్ తప్పుడు సాకులు చూపించి పెన్షన్ తీసివేయడం హేయమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై రాజోలు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఈ ప్రభుత్వంపై చార్జ్ సీటు తయారుచేసి ఒక్కొక్క గ్రామానికి 10 నుండి 15 ఫిర్యాదులతో ఈనెల 11వ తారీఖున మండల కేంద్రంలో కార్యకర్తలు అందరూ ప్రజల నుండి అభియోగ పత్రం తీసుకోవలని అంతేకాకుండా ప్రజల నుండి వారి సమస్యలు తెలుసుకుంటూ వాటన్నిటిని క్రోడీకరించి ఈనెల 12వ తారీకు నియోజకవర్గం స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచడమే భారతీయ జనతా పార్టీ ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు . ఇది రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి మహా ఉద్యమంగా భావించాలన్నారు . అలాగే 16వ తారీఖున జిల్లాస్థాయిలో చార్జీ సీట్లు తయారుచేసి కలెక్టర్ కి ఇవ్వటం కూడా జరుగుతుందని దీనికి ప్రజలందరూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై మీకున్నటువంటి సమస్యలను ఒక లెటర్ పై తయారుచేసి భారతీయ జనతా పార్టీ నాయకులకు మీరు అందించినట్లు అయితే ఇది ప్రభుత్వానికి పంపించడం దాని ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కూడా పంపించడం జరుగుతుందని. అన్నారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు సెల్ డైరెక్టర్ మాలే శ్రీనివాస్ నగేష్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొమ్మరగిరి శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఇందుకూరి అచ్యుతరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి



**ముమ్మిడివరం మే 8 ప్రభాతవార్త :** అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లి లో వర్షాలు వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులను సోమవారం వారు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతు భరోసా కేంద్రాలు పేరుకు మాత్రమే అని మద్దతు ధర 1530 రూపాయలు అందటం లేదన్నారు పెరిగి పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయని రైతు భరోసా కేంద్రాల కన్నా బయట వ్యాపారులకు ధాన్యాన్ని విక్రయించుకుంటే సొమ్ము తొందరగా వస్తుందన్నారు గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులకు చెల్లించేవారన్నారు సబ్సిడీ కింద 3559 కోట్లు ఇన్పుట్ సబ్సిడీగా మంజూరు చేయడం జరిగిందని రైతులకు సబ్సిడీపై యంత్రాలు ట్రాక్టర్లు బరకాలు అందించడం జరిగిందన్నారు రైతులకు ఏ విధమైన ఇబ్బందులు వచ్చిన చంద్రబాబు నాయుడు స్పందించి వాటిని పరిష్కరించే వారిని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గోలకోటి దొరబాబు చెల్లి అశోక్ పొద్దుకు నారాయణరావు అధ్దాని శ్రీనివాసరావు చిక్కాల అంజి యళ్ల ఉదయ్ మిమ్మితి చిరంజీవి గొల్లపల్లి గోపి లతోపాటు పలువురు పాల్గొన్నారు



## మల్లిఖార్జునరావు సేవలు ప్రశంసనీయం

**అమలాపురం రూరల్, మే 8, (ప్రభాతవార్త):** ఎస్ఐస్ హోదాలో అమలాపురం డివిజనల్ పంచాయితీ అధికారిగా పని చేసిన జి మల్లిఖార్జునరావు సేవలు ప్రశంసనీయమని నూతన డిఎల్పిఓ బొజ్జిరాజు ప్రశంసించారు. రాజానగరం ఈఓపీఆర్డీగా పనిచేస్తూ పదోన్నతిపై అమలాపురం నూతన డీఎల్పీఓగా వచ్చిన బొజ్జిరాజుకు మల్లిఖార్జున రావు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు సేవలను గుర్తిస్తూ స్థానిక డీఎల్పీఓ కార్యాలయంలో సోమవారం ఉద్యోగులంతా ఆయనకు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ బొజ్జిరాజు, ఉద్యోగులు ఏఎస్ వివిఎస్ఎస్ రాజేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ సూరపరాజు, కంచి శ్రీనివాస్, అబ్బాస్, కోమరి వెంకటేశ్వరరావు, రామకృష్ణ, శరభ రాజు, కట్టా సత్యబాబ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్డు పై విజిలెన్స్ అధికారుల దాడి

బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు, బియ్యంకు సంబంధించి వీరివద్దఎటువంటి బిల్లులు లేనందున సివిల్ సప్లయ్స్ అక్రమంగా నిల్వచేసిన పి.డి.ఎస్ బియ్యాన్ని, మూడు మోటార్ సైకిళ్లు, ఒక్క ఎలక్ట్రానిక్ కాటను సీజ్ చేసి వారిపై సెక్షన్ 6-ఏ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. బియ్యాన్ని అక్రమంగా కనుగోలు చేసి నిల్వ వుంచిన వారిపై, అమ్మకము చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ %ఓ% ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవ్వరైనా చౌక బియ్యం కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్ఫోర్స్మెంట్ అధికారి కుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఇన్స్పెక్టర్ సత్యకిషోర్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, కానిస్టేబుల్స్ లోవరాజు, కిషోర్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఉన్నత పాఠశాలకు చెందిన దంగేటి చైతన్య సత్య పద్మిని, మండపేట శశి ప్రైవేట్ ఉన్నత పాఠశాలకు చెందిన పుట్ట సాయి శార్వాణి, మండపేట మండలం తాపేశ్వరం శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాల కు చెందిన సంజయ్, మండపేట నారాయణ పాఠశాల చెందిన ఐశ్వర్య లను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్.ఎం, డీఈవో ఎం కమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం మండలంలో వివిధ గ్రామాల నుంచి 4,500 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. సోమవారం ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు తుఫాన్ తరుణీలు పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల విద్యాశాఖాధికారి ఎం. వరప్రసాదరావు, వ్యవసాయ సంచాలకులు చంపాటి మణికంఠ వర్మ, వెంకటరత్నం, ఆత్రేయపురం పి ఏ సిఎస్ కార్యదర్శి ముదునూరి రామకృష్ణం రాజు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలతో జిజిహెచ్ ఉద్యోగి ఇళ్ళు, కార్యాలయంలో ఏసిబి అధికారులు సోదాలు..

ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని,మొత్తం ఆరు బృందాలుగా సత్యనారాయణ బంధువులు,ఆయన భార్య బంధువుల ఇళ్ళపై సోదాలు నిర్వహిస్తున్నామని సాయంత్రం వరకూ చేసిన సోదాలలో 60 కాసుల బంగారం,వెండి,నల్లబ్జ వేపు నగదు కనుగొన్నామని ,కొన్ని కీలక డాక్యుమెంట్లు సైతం గుర్తించామని పూర్తి సోదాలు తరువాత వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఏసీబీసీఐ సతీష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సన్న సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి



**సఖినేటిపల్లి,మే 08,ప్రభాత వార్త:** అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని తెలంగాణ హైకోర్టు జడ్జి సి.వి.భాస్కర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి ,ప్రత్యేక పూజలు అనంతరం, వేదాశిర్వచనం, స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ పి విజయసారథి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోతలు వాయిదా వేసుకోండి



**కాట్రేనికోన మే8(ప్రభాతవార్త) :** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు కోతలను వాయిదా వేసుకోవాలని తాసిల్దార్ వివి సత్యనారాయణ సూచించారు సోమవారం మండల పరిధిలోని కుండలేశ్వరం, కంది కుప్ప పల్లం కురు కాట్రేనికోన తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు ప్రతి రైతు నుండి ధాన్యం ఆన్లైన్ పద్ధతి ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు ఇప్పటివరకు 1500 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి ప్రవీణ్ తెలిపారు. ఆఫ్లైన్లో1055 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు కోత మిషన్ల ద్వారా కోతలు పూర్తిచేయాలని అధికారులు సూచించారు.



## పదవ తరగతి పరీక్షల్లో దేవాంగ విద్యార్థినిల ప్రతిభ

**మామిడికుదురు.మే08 ప్రభాతవార్త :** ఇటీవల విడుదలైన పదవతరగతి పరీక్షా ఫలితాల్లో దేవాంగ విద్యార్థిని లు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈసందర్భంగా జగ్గన్నపేట దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ఆవిద్యార్థిని లను సోమవారం ఘనంగా సత్కరించారు. మామిడికుదురు మండల స్థాయిలో మొదటి స్థానాలు సాధించిన పిచ్చిక వైష్ణవి,చింతా నాగవసంత, ద్వితీయ స్థానం సాధించిన చింతా సాయిలక్ష్మి దుర్గ లను సంఘ నాయకులు సత్కరించారు. ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు జాన పాలాక్షుడు, కడి శ్రీను, చింతా చిన్న, కూర్మా రామ గణపతి, కందనాల కోట నాగరాజు,జి.వి,బళ్ళ సత్యనారాయణ,అంకం నాగ పల్లేశ్వరరావు, కారుపర్తి సముద్రుడు,జాన రాము,గ్రామస్తులు పాల్గొన్నారు.




## వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

**మామిడికుదురు.మే08 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మామిడికుదురు శాఖా గ్రంథాలయం వద్ద వేసవి విజ్ఞాన శిబిరాన్ని మండల విద్యాశాఖాధికారిని కె.హెలీనా సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు రాఘవ,ఎం.సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీరామ చంద్రమూర్తి,ఈదరాడ బిడిసి ఎరుబండి కన్నబాబు పాల్గొన్నారు.



## రౌతులపూడిలో అదనపు తరగతి గదుల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**రౌతులపూడి, మే 8 ( ప్రభాతవార్త ):** రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనంగా నిర్మించిన భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ఈ భవనాన్ని డి ఎం ఎఫ్ నిధులతో నిర్మించడమైనది. ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే పర్వత అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాతాజీ, హెచ్ఎం గాడి కొండబాబు, ఎంఈఓ ఎస్వి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం..

### 5.5 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధి పనులు

**రాజానగరం మే 8 (ప్రభాత వార్త) :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా రాజానగరం మండలం సంపత్ నగరం గ్రామంలోని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో సీఎం జగన్ ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ది వివరాల కరపత్రాలు అందజేశారు.సచివాలయం పరిధి లోని మహిళలు,వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు .పేద ప్రజలకు మెరుగైన జీవితం అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.గ్రామంలో గడిచిన నాలుగేళ్ల కాలంలో 5.5



కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటగట్ల రామకృష్ణ, మడారపు.వీర్రాజు, సోమేశ్వరరావు,కొలపాటి వెంకన్న,పేపకాయల రాంబాబు,లంక ఆదినారాయణ, పి.శివరామ్,కర్రి.వీరబాబు,కొనే.మాణిక్యం,కోనే.మురళి,నాయక ులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# స్మశానవాటికను కాపాడాలంటూ గ్రామస్తులు ఎమ్మెల్యే కు, అధికారులకు వినతి



**యానాం మే 8,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం భీమ్ నగర్,యు కె వి నగర్,వికాస్ కాలనీ,సిద్ధార్థ నగర్ గ్రామాలకు చెందిన కనకాలపేట ఏటిగట్టు రోడ్డులో గల హిందూ దళిత స్మశాన వాటిక భూమిను ఇతరులు ఎవరు ఆక్రమించకుండా చర్యలు తీసుకుని అక్కడ జరుగుతున్నటు వంటి చేపల వ్యాపారులకు రేకుల షెడ్లు వెయ్యకుండా అక్కడనుండి ఆ వ్యాపారాలను ఇందిరాగాంధీ మార్కెట్ కాంప్లెక్స్ లోకి తరలించే విధంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సమక్షంలో పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్,పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం వినతిపత్రాన్ని నాలుగు గ్రామాల ప్రజలు,జనమిత్ర వార పత్రిక పొనుగుమట్ల విష్ణుమూర్తి చేతుల మీదుగా అందించారు.స్థానిక భీమ్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి నాలుగు గ్రామాల ప్రజలు ర్యాలీగా నడిచి ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయానికి చేరుకుని వినతి పత్రాలు అందించారు.విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం వ్యాపారులకు రేకుల షెడ్లు నిర్మించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు.ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ అక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను తొలగించిన వెంటనే ఎమ్మెల్యే ల్యాడ్ ఫండ్స్ నుండి స్మశాన వాటిక చుట్టూ గోడను నిర్మిస్తామని, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల పెద్దలు,మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుస్తక పఠనం విజ్ఞాన జ్యోతి

### ఎంఈఓ శ్రీ జి సూర్య ప్రకాశం



**అమలాపురం టౌన్, మే 08 ప్రభాతవార్త :** స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి శిక్షణ శిబిరం గ్రందాలయ నిర్వాహకులు పొలిశెట్టి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. విద్యార్థులకు వేసవి సెలవుల్లో గ్రంథాలయం నందు జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పాటుచేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కట్టో జు సన్నాయిదాస్ విద్యార్థులకు పిలుపునిచ్చారు సోమవారం అమలాపురం ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయం లో జరిగిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన అమలాపురం ఎంఈఓ జి సూర్యప్రకాశం మాట్లాడుతూ మే 8 నుండి జూన్ 11 వరకు గ్రంథాలయంలో జరిగే వేసవి శిక్షణ శిబిరంలో పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందాలని, గ్రంథాలయం ఉన్నతి స్థాయికి ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. సామాజిక సేవకురాలు శ్రీమతి జల్లి సుజాత విద్యార్థుల కు గ్రంథాలయాల పట్ల వాటి ఉపయోగాలు గూర్చి వివరించారు. చేసినారు. ప్రముఖ కవి నల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి పుస్తక పట్నం ఉపయోగపడుతుందని పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి పుస్తక పట్టణమునకు శక్తి అని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త బివి సత్యనారాయణ కథలు చదవటం వల్ల విద్యార్థులకు పఠనశక్తి, మేధాశక్తి పెరుగుతుందని, ఆయన కథలు విద్యార్థులకు వినిపించారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి ఎంఈఓ జి సూర్యప్రకాశ్ జ్యోతి ప్రజ్వల చేసి పూలమాలవేసి తరువాత గ్రంథాలయ ఉద్యమకారులకు అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరు నాగభూషణం, ఎస్సార్ రంగనాథన్ , గాడి చర్ల హరిసర్వోత్తమరావు లకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు ప్రతాప్, జయరాజ్, రవితేజ, భవాని ఎమ్మార్పీఎస్ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డికి ఘన నివాళి

**అనపర్తి, మే 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థపాక సభ్యుడు అనపర్తి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి జయంతి సందర్భంగా రామవరం లో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ,యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన చేసిన %ళి%ప్రజాసేవ ను పలువురు కొనియాడారు. రాజకీయ జీవితంలో గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి కి ఎదిగి పలుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిన మూలారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని నాయకులూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు దేవదానరెడ్డి,రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, దోసారెడ్డి, జిల్లా బీసీ సెల్



ఉపాధ్యక్షులు తేనెల శ్రీను,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సత్య, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బాసి,వెంకన్నబాబు,వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీను, రామారెడ్డి, అన్నవరం,రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి,అనపర్తి నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు స్వామి, సత్తిబాబు, ముత్యాలు, చంద్రరావు, గంగిరెడ్డి,సతీష్ రెడ్డి,స త్యనారాయణ, శివ, మణికంఠరెడ్డి,రామాకాంత్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ లేవట్లపై చర్యలు తీసుకోవాలి



**జగ్గంపేట మే 8 ప్రభాతవార్త** జగ్గంపేట మండలంలో రియల్ ఎస్టేట్ దారులు అక్రమంగా లేవుట్లకు అనుమతులు లేకుండా వేస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని దళిత ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షులు మురారి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగ్గంపేట గ్రామంలో జగనన్న కాలనీ ఆనుకొని ఉన్న 74 సర్వే నెంబరులో ఎటువంటి అనుమతులు లేకుండా పనులు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. సంబంధిత రైతుల వద్ద నుండి పంట భూములను కొనుగోలు చేసి వారి వద్ద నుంచి అగ్రిమెంట్ ద్వారా భూమిని స్వాధీనం చేసుకొని లేఔట్లు వేస్తున్నారన్నారు. అనంతరం రైతులు ద్వారా భూమికి ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొని వారి సొంతం చేసుకుని అధిక రేట్లకు విక్రయిస్తున్నారని రవికుమార్ ఆరోపించారు ఇప్పటికైనా ఇటువంటి అనధికార లేవట్లను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా అధికారులను ఆశ్రయిస్తామన్నారు. అనంతరం జగ్గంపేట తాసిల్దార్ బి శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర నాయకులు జుత్తుక నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## రక్షణ కల్పించాలంటూ స్పందనలో ఫిర్యాదు

**అమలాపురం రూరల్, మే 8, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పరిధి రాజులపూడి వెంకటేశ్వ రరావు ప్రభుత్వ కాలనీలోకి తాము వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా పిల్లర్స్ నిర్మించడమే కాకుండా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ పలువురు మాదిగ యువకులు సోమవారం జిల్లా కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేశారు. తాము వెళ్లకుండా అలా ఎందుకు నిర్మిస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నందుకు తమను కొందరు బెదిరిస్తూ కుల వివక్షత చూపుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి నుండి తమకు రక్షణ కల్పించాలంటూ మాదిగ యువకులు స్పందనకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కేశనపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరము



**మలికిపురం మే 08 (ప్రభాతవార్త) :** కేశనపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరముమే 8 తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు జరుగుతాయని గ్రంథాలయ అధికారి కె ఇందిరా తెలిపారు. వేసవి శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమం సోమవారం గ్రంథాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నాగు , గోపాల్ కృష్ణ , స్వామి మరియు గ్రామ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో చిత్రలేఖనం, పాటలు, బుక్ రీడింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్స్, ఆటలు, మొదలగు అంశములపై ఈ నెల రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి కె ఇందిర తెలిపారు.

## ఆత్రేయపురం గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం

### - లైబ్రరియన్ తమ్మా నమశివాయ

**ఆత్రేయపురం, మే 8, ప్రభాతవార్త :** డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రంథాలయంలో లైబ్రరియన్ తమ్మా నమశివాయ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు పుస్తక పటనం పై అవగాహన కల్పించారు. కాగా సోమవారం నాడు జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా స్థానిక ఎంపీడీఓ నాతీ బుజ్జి, మండల విద్యాశాఖధికారి పి. వరప్రసాదరావు, గ్రామ సర్పంచ్ గెడ్డం సుధా హాజరయ్యారు. తొలుత గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య, అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. శిక్షణ శిబిరాల్లో పెద్ద సంఖ్యలో వి ద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవ ఏర్పాట్లు



**శంఖవరం, మే 8,ప్రభాతవార్త** : శంఖవరం గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో స్వామి, అమ్మవార్ల 18వ కళ్యాణ మహొత్సవానికి ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ ధర్మకర్తలు పర్వత కృష్ణ వెంకటలక్ష్మి తెలిపారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణోత్సవములు జరుగుతాయన్నారు. 10వ తేదీ బుధవారం స్వామి, అమ్మవార్లకు తిరు వీధి ఉత్సవము, 12వ తేదీ శుక్రవారం స్వామివారికి పంచామృత అభిషేకములు, రజిత పుష్పములతో అష్టోత్తర శతనామావళి, రజితా భరణ అలంకారముతో రాత్రి 7:25 నిమిషాలకు స్వామివారికి సామూహిక తిరు కళ్యాణ మహొత్సవం జరుగుతుందన్నారు. 14వ తేదీ రాత్రి 9 గంటలకు స్వామివారికి శ్రీ పుష్ప యాగ మహొత్సవము,ఊంజల్ సేవ, పవళింపు సేవ జరుపుతుందన్నారు. స్వామివారి కల్యాణ మహొత్సవానికి భక్తులందరూ పాల్గొని స్వామి వారి యొక్క దివ్య ఆశీస్సులు, తీర్థ ప్రసాదములు స్వీకరించాలని పర్వత కృష్ణ వెంకటలక్ష్మి తెలిపారు.

## టెన్త్‌లో విద్యార్థుల ప్రతిభ

### - అభినందించిన ఏడీసీ



**కాకినాడ సిటీ,మే8, (ప్రభాతవార్త)** : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమస్థానంలో నిలిచిన శ్రీనగర్ అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు విద్యార్థులను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.నూకరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం కార్పొరేషన్‌కార్యాలయంలో ఏడీసీ ని మర్యాదపూర్వకంగా కలిసారు. వీరిని అదనపు కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు భవిష్యత్‌లో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం నూకరాజు మాట్లాడుతూ నగరంలోని 14 ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో అత్యధికంగా తమ పాఠశాలకు చెందిన 87శాతం మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 79 మంది పరీక్షకు హాజరుకాగా 69 మంది ఉత్తీర్ణులయ్యారని, వీరిలో 23 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారని చెప్పారు.

## విఘ్ననాయకునికి శాస్త్రోత్తంగా సంకట హర చతుర్ధి పూజలు



**అమలాపురం టౌన్, మే 08 ప్రభాతవార్త** : ప్రతి నెలా పౌర్ణమి తరువాత వచ్చే శ్రీ విఘ్నేశ్వరుని సంకట హర చతుర్ది ని పురస్కరించుకుని పూజా కార్యక్రమాలు జరిగాయి. అమలాపురం పట్టణం గడియారం స్తంభం సెంటర్ లో వేంచేసియున్న శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి ఆలయంలో మంగళవారం "సంకటహర చతుర్థి " సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి అభిషేకం, గరికపూజ.,మరియు గణపతి హొమం" పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ విశేష పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు శ్రీ చంద్రమౌళి వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో జరిగాయి. భక్తులు ఇంటి ఇల వేల్పుని వ్రత దీక్షలో పాల్గొని పూజా ఇత్యాధి కార్యక్రమాలు నిర్వహించారు.

**మహిపాల వీధిలో** : మహిపాలవీధి లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఉపాలయంగా ఉన్న శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి ఆలయంలో మంగళవారం "సంకటహర చతుర్థి" సందర్భంగా శ్రీ స్వామి వారికి అభిషేకం, గరికపూజ, గణపతి హొమం" నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్దలతో విఘ్నేశ్వర స్వామి పూజా విధుల్లో అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

## రద్దు చేసిన ఇంటి స్థలాన్ని మంజూరు చేయాలంటూ వినతి

**అమలాపురం కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త** : కేటాయించిన స్థలంలో పురిపాక నిర్మాణం చేసుకుంటుండగా ఈ స్థలం వేరే వారికి కేటాయించామని నిర్మాణం ఆపేయాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం స్పందన లో కలెక్టర్ కు విన్నవించుకున్న పరిస్థితి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం మడుపల్లి పెదపేట గ్రామానికి చెందిన కుంచే నాగవేణి కి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరుచేసింది. క్రొంత మందికి పట్టా ఇవ్వగా, మరికొంత మందికి స్థలాన్ని చూపించారని తెలిపింది. మౌళిక వసతులు కల్పించక పోవడంతో తన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇంటి నిర్మాణం చేసుకోలేక పోయమని ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పుడు ఇంటి నిర్మాణం చేసుకుంటుంటే ఈ స్థలం వేరే వారికి కేటాయించాం ఇంటి నిర్మాణం ఆపేయలంటూ అధికారులు ఆదేశించడంతో ఆమె అవేదిన వ్యక్తం చేస్తుంది. తనకు కేటాయించిన స్థలాన్ని తనకు ఇప్పించాలని కలెక్టర్ శుక్లా కు విన్నవించుకున్న కుంచే నాగవేణి.



## వైసీపీ ప్రభుత్వ అవినీతిపై రూరల్ నియోజకవర్గ బిజెపి అభియోగపత్రం



**రాజమహేంద్రవరం సిటీ, మే 8, ప్రభాతవార్త** : రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో సమస్యలపై వైసిపి అవినీతిపై బిజెపి రాజమహేంద్రవరం రూరల్ సమావేశం ప్రవాస యోజన అసెంబ్లీ ఇంచార్జ్ కరటూరి నివాసం హుకుంపేటలో నియోజకవర్గ కో కన్వీనర్ యానాపు ఏసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్లో స్వీకరించిన ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ మాసం పదో తేదీ వరకు గ్రామాల్లో పర్యటించి వైసిపి నాయకుల ప్రభుత్వ అవినీతిపై, ప్రజా సమస్యలపై, పాలకుల నిర్లక్ష్యంపై, బూత్ స్థాయి వరకు వినతులు సేకరిస్తామన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందన్నారు. ప్రజలచే ఎన్నుకోబడ్డ శాసనసభ్యున్ని పక్కన పెట్టి కోఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు తో పాలన ఏమిటని? ప్రశ్నించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ ఉల్లంఘన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించడమేనన్నారు. ప్రతిపక్ష బాధ్యత ఇస్తే సరిగ్గా నిర్వహించడంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. నిత్య సమస్యలపై బిజెపి మాత్రమే పోరాడుతుందన్నారు. పాదయాత్రలో హామీలు, వైసిపి ఎన్నికల మేనిఫెస్టో, నాయకుల అవినీతి పై బిజెపి అభియోగ పత్రాలతో ఉద్యమస్తుందని ప్రజా కోర్టులో చార్జిషీట్ వేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పార్టీ ఇచ్చిన చార్జిషీట్ విధివిధానాలు చదివి వినిపించారు. కార్యక్రమంలో ప్రవాస యోజన ఇంచార్జ్ కరుటూరి శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కందుకూరి మనోజ్ బాబు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మట్ట నాగబాబు, కడియం మండల అధ్యక్షులు నాగులపల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై వివక్ష తగదు

### పెన్షన్ మంజూరు చేయాలంటూ టిడిపి వినతిపత్రం



**రావులపాలెం, మే 08 ( ప్రభాతవార్త)** : పింఛను కోసం పలు మార్లు దరఖాస్తు చేసుకున్నా మంజూరు చేయకుండా 72 ఏళ్ళ వృద్ధురాలిని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో టీడీపీ నాయకులు, బాధితురాలితో కలిసి మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నడవలేని స్థితిలో ఉన్న ఆ వృద్ధురాలిని ఆటోలో తీసుకువచ్చి ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కు చూపించారు. భర్త చనిపోయి జీవనాధారం లేక అల్లాడుతున్న ఆమె ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేసారు. గత టీడీపీ హయాంలో ఉన్న ఫించనును ప్రస్తుత వైసీపీ హయాంలో తొలగించి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని అన్నారు. ఈ సమయంలో టీడీపీ నాయకుల్లో ఒకరు ఎంపీడీవో పై కేకలు వేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీనిపై స్పందించిన ఎంపీడీవో మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరిగి ఉంటుందని, దీనిపై విచారణ చేపట్టి అర్హత ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామానికి చెందిన 72 ఏళ్ళ వయసున్న చిట్రోతు వీర రాఘవులుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆమెకు ఉన్న ఫించనును సాంకేతిక కారణాలతో ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో తొలగించారన్నారు. భర్త అచ్యుత రామయ్య 2021లో మృతి చెందాడంతో జీవనాధారం లేక 2021 అక్టోబర్ 21వ తేదీన తిరిగి పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. మంజూరు చేయకపోవడంతో 2022 మార్చి 2వ తేదీన ఒకసారి, ఆగస్టు 12వ తేదీన మరోసారి ఇలా కొమరాజులంక గ్రామ సచివాలయంలో నాలుగు సార్లు దరఖాస్తు చేసినా ప్రయోజనం లేకపోయిందన్నారు. దీంతో ఈ ఏడాది జనవరి 23వ తేదీన ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేయడంతో దీనిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని రావులపాలెం ఎంపీడీవోకి సిఫార్సు చేసారన్నారు. అయినప్పటికీ ఈ రోజు వరకు ఫించను ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం 72 ఏళ్ళ వయసులో, నడవ లేని స్థితిలో, జీవనాధారం లేక అల్లాడుతున్న ఈ వృద్ధురాలికి వెంటనే ఫించను మంజూరు చేయాలని, లేనిపక్షంలో టీడీపీ తరపున ఉద్యమం చేస్తామని వారు స్పష్టం చేసారు.

## రైస్ మిల్ జట్టు కార్మికులకు కూలి రేట్లు పెంచాలి

### రైస్ మిల్ జట్టు కార్మిక సంఘం డిమాండ్..

**ఆలమూరు మే 8, ప్రభాత వార్త:** పరిధిలో ఉన్న రైస్ మిల్లులలో పనిచేస్తున్న జట్టు కార్మికులకు కూలి రేట్లు పెంచాలని ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో రైస్ మిల్ జట్టు కార్మిక సంఘం డిమాండ్ చేసింది.ఈ మేరకు సోమవారం మండల కేంద్రమైన ఆలమూరులో యూనియన్ బ్యాంక్ వద్ద నుండి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా తరలివెల్లి ధర్నా నిర్వహించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని కోరుతూ తహసీల్దార్ ఐపీ.శెట్టికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైస్ మిల్ జట్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైస్ మిల్లులో వెయ్యి మంది జట్టు కార్మికులకు పైగా పనిచేస్తున్నారని,వీరికి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించకుండా వాటిని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాగే కార్మిక చట్టాలను అమలు చేయడంలో యువజన శ్రామిక రైతు పార్టీ వైఎస్సార్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జగన్ ప్రభుత్వ హయాంలో ధరలు విపరీతముగా పెరిగి కార్మికులకు కష్టానికి తగ్గట్టుగా ప్రతిఫలం రావడం లేదని ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచుతూ కొత్త అగ్రిమెంట్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ జట్టు నాయకులు కొమ్మిశెట్టి లోవరాజు,ముసల బుల్లిరాజు,బొడ్డు శ్రీను,అంబటి రాజు, పర్వతనేని రాంబాబు,నీల రాంబాబు,బొంతు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న భూమి చేజారుతుంది

### భూమి రిజిస్ట్రేషన్ లో అవకతవకలు జరిగాయి అంటూ స్పందనలో రైతు ఫిర్యాదు



**ఆలమూరు మే 8, ప్రభాత వార్త:** మూలస్థాన అగ్రహారం గ్రామానికి చెందిన తోరాటి నాగేశ్వరరావు అనే రైతు తన 24/4 సర్వే నెంబర్ గల పంట భూమిని తాతల కాలం నుండి పొంది ఉన్నారు.సొంత గ్రామాన్ని వదిలి తెలంగాణ రాష్ట్రమైన బోధన్ లో కుటుంబ పోషణ నిమిత్తం జీవిస్తూ ఉన్నారు.తన తాతల కాలం నుండి కాపాడుకుంటూ వచ్చిన పంట భూమిని సదరు ఒక వ్యక్తి, మూలస్థానం అగ్రహారం గ్రామానికి చెందిన రెవెన్యూ అధికారి,దస్తావేజులు లేకరీ సహకారంతో తప్పుడు ధ్రువ పత్రాలను ఏర్పాటుచేసి స్థానిక రిజిస్టర్ కార్యాలయం నందు 636/2023 సర్వే నెంబరు గల భూమిగా ఫిబ్రవరి నెల 25వ తేదీన రిజిస్ట్రేషన్ చేసి బాధితుడు ఆస్తిని కాజేయాలని చూస్తున్నట్లుగా సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో రైతు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేసిన పది రోజులలోపు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ సదరు సబ్ రిజిస్టర్ వారు ఎటువంటి చర్యలు తీసుకొనలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దస్తావేజులను రద్దు చేయవలసిందిగా రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు.

## పుస్తక పఠనంతో జ్ఞానాన్ని ఆర్జించవచ్చు



**శంఖవరం,మే 8, ప్రభాత వార్త** : నేటి ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా గ్రంథాలయాల్లో లభించే పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, క్రమశిక్షణ మనిషికి మరెక్కడా దొరకదని ఆర్యవైశ్య ప్రముఖుడు, శంఖవరం మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొండా జగదీష్ తెలిపారు. మండల కేంద్రమైన శంఖవరం లోని శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొండా జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు బానిసలు కావడం, సోషల్ మీడియా నేపథ్యంలో పుస్తక పఠనం పట్ల పెద్దలకు, చిన్నారులకు సైతం ఆసక్తి తగ్గిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల ద్వారా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. శాఖా గ్రంథాలయాధికారిణి చెవల ప్రియాంక మాట్లాడుతూ ఈనెల 8 నుంచి జూన్ 11 వరకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహిస్తామని, వేసవి సెలవుల్లో సమయం వృధా కాకుండా విద్యార్థులందరూ ఈ శిబిరానికి వచ్చి పుస్తక పఠనం, సరదాగా గడపాలని తెలిపారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పడాల సతీష్, పుణ్యమంతుల చినబాబు, పొట్నూరి నాగేశ్వరరావు, వజ్రపు రామకృష్ణ,దాలపర్తి సింహాసనం, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాల సాయంతో వరి కోతలు కోయండి..



**అంబాజీపేట,మే 07, ప్రభాతవార్త** : ప్రస్తుత వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని యంత్రాల ద్వారా మాత్రమే వరి కోతలను కోయాలని మండల వ్యవసాయాధికారి సీహెచ్.డి.విజయ్ కుమార్, ఎంపీడీవో ఐ.రత్నరాజులు అన్నారు. మండలంలోని కె. పెదపూడి, పుల్లేటికుర్రులో ఉన్న ధాన్యపు రాశులను, వరి చేలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చేలల్లో ఉన్న ధాన్యపు రాశులను మెరక ప్రాంతాల్లోకి తరలించి ఆరబెట్టాలన్నారు. ఈ సమయంలో బరకాలను దగ్గరగా ఉంచుకోవాలని సూచించారు. కోసిన ధాన్యాన్ని రైతులు వెంటనే దగ్గరలో ఉన్న రైస్ మిల్లులకు ఆఫ్లైన్ విధానంలో తరలించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరకు తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అన్ని చోట్లా ధాన్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ లు, వీహెచ్ఎలు, రైతులు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

### కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన జనసేన నాయకులు



**అమలాపురం కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త** : తడిసిమొలకలు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, నియమ నిబంధనల పేరుతో కాలయాపన చేయడం ద్వారా రైతు మరింత నష్టపోయే అవకాశం ఉందని జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు కలెక్టర్ హిమాన్షు శుక్లా కి విన్నవించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ స్పందన లో రాజబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసి మొలకలు వచ్చిన, తడిసి ఆరబెట్టిన ఏ రకమైన ధాన్యం అయినా తక్షణమే ఆన్ లైన్ లో కాకుండా ఆఫ్ లైన్ లో కొనుగోలు చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ శుక్లా స్పందిస్తూ శుక్రవారం నుంచి ధాన్యాన్ని అఫ్ లైన్ లోనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మహాదశ నాగేశ్వరరావు, సందాడి శ్రీనుబాబు, పేరూరు ఎం పి టి సి పనసా బుజ్జీ, సుధా చిన్న, మోకా బాలయోగి, కుంపట్ల వెంకట రమేష్, పొనకల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు వెల్లువ



**సఖినేటిపల్లి,మే08, ప్రభాత వార్త:** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిమ కనబరిచిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను పలువురు అభినందించారు. జెడ్.పి. హై స్కూల్స్ విభాగంలో జిల్లాలో 588 మార్కులతో మొదటి స్థానం సాధించిన మోరి జాన సుబ్బమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని చెల్లుబోయిన యశ్వితను,569 మార్కులతో మండలంలో తృతీయ స్థానం పొందిన బాసిన శ్రీజ,500 పైబడి మార్కులు పొందిన మరో 10 మంది విద్యార్థులను జెడ్ పి టి సి అన్నపూర్ణ,ఎంపిపి వీరా మల్లిఖార్జున రావు, ఎమ్ ఈ ఓ నల్లి మనోహరం,సర్పంచ్ పసలపూడి లక్ష్మి పద్మావతి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాలువాతో సన్మానించి,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూలు కమిటీ అధ్యక్షులు ముప్పర్తి శ్రీనివాస రావు,మాజీ సర్పంచ్ జానా బాబ్జి,ప్రధానోపాధ్యాయులు మద్దాలి వెంకటేశ్వర రావు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వేసవిలో హుషారుగా..



ఉన్నట్లుండి నీరసంగా, కళ్లు తిరుగుతున్నట్లనిపించడం.. ఈ వేసవిలో చాలామందికి ఎదురయ్యే సమస్యే. శరీరం బలహీనంగా ఉండడం, రక్తహీనత, విటమిన్ల లోపం, ఎండలో ఎక్కువగా తిరగడం.. వంటివన్నీ ఇందుకు కారణాలు. ఈ సమస్యల నుంచి బయటపడాలంటే ఏం చేయాలో చూద్దామా..

- సమయానికి ఆహారం తీసుకోవాలి. అలాగే రోజులో కనీసం 10 గ్లాసుల నీళ్లు తాగాలి. శరీరంలో ఆహారంతో పాటు నీటి శాతం తగ్గఊడదు. అలా తగ్గితే కళ్లుతిరిగినట్లుఅనిపిస్తుంది. గంటకోసారి గ్లాసు నీటిని తాగుతూ ఉంటే సమస్యకు దూరంగా ఉండచ్చు.
- అప్పుడప్పుడు శరీరానికి విశ్రాంతినిస్తూ ఉండాలి. లేదంటే శరీరం త్వరగా అలసిపోతుంది. కొనిసార్లు నిద్రలేమితోనూ అలసటగా, ఒత్తిడిగా అనిపిస్తుంది. అప్పుడు కూడా విపరీతమైన నీరసం, కళ్లు తిరుగుతున్నట్లు అనిపించడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి వేళకు నిద్రపోయేలా, సరైన సమయం నిద్రకు కేటాయించేలా చూసుకోవాలి. అలాగే ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడం కూడా ముఖ్యమే.
- ఉసిరి రసం, అల్లం రసం, చక్కెర.. ఈ మూడూ కప్పు చొప్పున తీసుకొని కలిపి, మరిగించి పానీయంలా తయారుచేసి భద్రపరుచుకోవాలి. ప్రతిరోజూ రెండు పూటలా 30 ఎంఎల్ పరిమాణంలో ఈ పానీయాన్ని తాగితే నీరసం దరిచేరదు. అలాగే అరకప్పు పానీయంలో అరకప్పు మంచినీటిని కలిపి తాగొచ్చు. ఇది తక్షణ శక్తినిస్తుంది.
- గ్లాసు పల్చని మజ్జిగలో చెంచా గులాబీ రేకల ముద్ద, చెంచా చక్కెర కలపి తాగితే నీరసం నుంచి ఉపశమనం కలుగుతుంది.
- గ్లాసు పల్చని మజ్జిగలో పుదీనా రసం, నిమ్మరసం చెంచా చొప్పున కలిపి అందులో చిటికెడు ఉప్పు వేసి తాగాలి. దీంతో కళ్ల తిరగడం తగ్గి , శక్తి వస్తుంది.
- గ్లాసు నల్లద్రాక్ష రసం తాగినా నీరసం నుంచి తేరుకోవచ్చు.
- మంచి కర్పూరం, కొంచెం కొబ్బరి నూనె కలిపి నుదుటిపై లేపనంలా రాసుకుంటే అలసట, నీరసం నుంచి బయటపడచ్చు. ❑

# జరిమానాలతో కోటి రూపాయలు వసూలు..



**నిజాయితీగా ఉండటం.. విధుల్లో కచ్చితంగా వ్యవహరిచడం ఈ రోజుల్లో అంత తేలికైన విషయాలా? ఎన్నో బెదిరింపులు ఉంటాయి. పై అధికారుల నుంచి ఒత్తిడి ఉంటుంది. అవన్నీ తట్టుకునే చీఫ్ టీకెట్ ఇన్‌స్పెక్టర్‌గా తను చేస్తున్న వృత్తికి న్యాయం చేశారు రోసలిన్ ఆరోకియా మేరీ. జరిమానాల రూపంలో కోటి రూపాయల వసూలు చేసి, రైల్వే మంత్రిత్వశాఖ నుంచి ప్రశంసలు అందుకొన్నారు ఈ చెన్నై మహిళ. ఈ క్రమంలో తనకెదురైన సవాళ్లను ఆమె మాటలో తెలుసుకుందాం..**

మాది మధ్యతరగతి కుటుంబం. నాన్న టైలర్. ఉపాధి కోసం తిరునల్వేలి నుంచి చెన్నైకి వలసొచ్చారు. ముగ్గురు పిల్లల్లో నేను పెద్దదాన్ని. చిన్నతనం నుంచీ ఆటలంటే ఆసక్తి. కానీ ఆ రోజుల్లో ఆడపిల్లల్ని ఆటలకు పంపించడం అరుదు మొదట్లో ఈ ఆటలు నీకెందుకులే' అనేవారు నాన్న. పదో తరగతి స్కూల్ క్రీడోత్సవాల్లో నా పరుగుని గమనించిన నాన్న ఆటలలో ప్రోత్సహించారు. డిగ్రీ పూర్తయ్యేలోపు అథ్లెటిక్స్‌లో జాతీయస్థాయి క్రీడాకారిణిగా రాణించా. 400 మీ హర్డిల్స్‌లో తిరుగులేదనిపించుకున్నా. సీనియర్ నేషనల్స్‌లో 59.2 సెకన్లలోనే 400మీ హర్డిల్స్‌లో రికార్డు సాధించా. యూనివర్సిటీ క్రీడల్లోనూ అదే హవా. అప్పటిదాకా కేవలం పరుగే నా లోకంగా ఉండేది.

**8 ఇంక్రిమెంట్లతో స్వాగతం..** 2002లో ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎన్నో పోటీపరీక్షలు రాశా. ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ అవకాశం వచ్చినా.. స్పోర్ట్స్ కోటాలో టికెట్ కలెక్టర్‌గా ఉద్యోగం సాధించా. నా ప్రతిభను చూసి మెరిట్కోటాలో 8 ఇంక్రిమెంట్లు ఇచ్చి మరీ స్వాగతించారు. మా కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మొదటి అమ్మాయిని. ఆ జీతం వల్లే నేను, నా కుటుంబం మంచి జీవితాన్ని పొందాం. అందుకే నా వృతికి న్యాయం చేయాలని ఆ రోజే అనుకున్నా.

**ఫిర్యాదుల్ని లెక్కచేయలేదు..** టికెట్ కలెక్టర్ ఉద్యోగంలో ఎన్నో సవాళ్లు ఉంటాయి. వాటిని అధిగమించే చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ స్థాయికి వచ్చా. ఏవో కారణాలు చెప్పి టికెట్ లేకుండా రైలెక్కేవారుంటారు. టికెట్ కొనే సమయంలేదని కొందరు. పాత టికెట్టు చూపించేవారు మరికొందరు. కానీ రైల్వే ఎంతోమందికి జీవనోపాధినిస్తోంది. అతి పెద్ద రవాణా వ్యవస్థ. అలాంటి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రయాణికులకు ఉంది. అందుకే ముందు వాళ్ల బాధ్యతారాహిత్యాన్ని గుర్తుచేస్తా.. ఆ తర్వాతే ఫైన్లు వేస్తాం. ఎవరెన్ని సాకులు చెప్పినా నా డ్యూటీ నేను చేయాలికదా. ఈ నేపథ్యంలో నాపై ఎన్నో ఫిర్యాదులు పై అధికారులకెళ్లాయి. అలా 10 సార్లు సమాధానం చెప్పా. నా తప్పులేదని తేలింది. నిజాయితీగా, పారదర్శకంగా ఉండటకూడా అంత తేలికైన విషయం కాదు. కానీ నా ఉద్యోగాన్ని కచ్చితంగా చేశాను కాబట్టే ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 మధ్య ఏడాదిలో రూ.1.06 కోట్ల జరిమానా సోమ్మును సంస్థకి ఇవ్వగలిగా. అలాగని ప్రయాణికుల కష్టాలు పట్టవు అనుకొంటే పొరపాటు. ఓసారి రద్దీ బాగా ఉన్న రైల్లే ఓ పాపకు మూర్చ వచ్చింది. పాపం వాళ్లమ్మకి ఏం చేయాలో తెలీక ఏడుస్తోంది. వెంటనే నేను ఆ పాపను మోసుకుని వేగంగా పరుగెత్తి ఆసుపత్రిలో చేర్పించా. మరోసారి. రద్దీ రైల్లో జనాలమధ్య ఊపిరాడక వేదన అనుభవిస్తున్న ఇద్దరు వృద్దుల్ని బయటికి తెచ్చి ప్రాణాలు కాపాడాను. ఇదే తృప్తిగాఉంది. రైల్వేలో 20 ఏళ్ల అనుభవం నాకు ఉంది. ఈట్లెట్గా వచ్చిన గుర్తింపుకంటే రైల్వేలో వచ్చిందే ఎక్కువ చేసే పనిని ఇష్టంగా, బాధ్యతగా చేస్తే ఏ సంస్థయినా అక్కున చేర్చుకుంటుంది. అందుకు నేనే ఉదాహరణ. మహిళలు ఏ రంగంలోకి వెళ్లినా కుటుంబ సహకారం తప్పనిసరిగా ఉండాలి. మావారు పోలీస్‌శాఖలో ఉన్నారు. మాకో పాప. వాళ్ల ప్రోత్సాహంతోనే విధుల్లో రాణించగలుగుతున్నా. ❑



# కూరగాయలతో కొవ్వు తగ్గించుకోండి..



**కొంతమందికి పొట్ట వద్ద కొవ్వు పేరుకుపోయి చూడటానిక ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. అయితే కూరగాయలతోనే ఈ కొవ్వును తగ్గించుకోవచ్చు .**

- కొవ్వును కరిగించేందుకు గుమ్మడికాయ తీసుకోవడం మంచిది. మంచి గుమ్మడితో కూర చేసుకుని తినడం, బూడిద గుమ్మడి జ్యూస్ చేసుకుని తాగడం మంచి ఫలితాలనిస్తుంది.
- ఆహారంలో పచ్చి మిరపకాయలను విరివిగా వాడటం ద్వారా కూడా కొవ్వు కరుగుతుందని నిపుణులు మాట.
- కాలీఫ్లవర్, క్యాబేజీలను మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల వీటిలో ఉండే పీచు పదార్థాలు పొట్ట పెరగడాన్ని ఆరోగ్యంగా అరికడతాయి.
- అదేవిధంగా వారానికి రెండు మూడు సార్లు పుట్టగొడుగులు తీసుకో వడం కూడా కొవ్వు కరిగించడానికి తోడ్పడుతుంది. పుట్టగొడుగుల్లో ఉన్న ప్రోటీన్లు మన శరీరంలో మెటబాలిజంను బాగా పెంచుతాయి. దీంతో కొవ్వు బాగా కరుగుతుంది.
- ఎక్కువ మోతాదులో ఆకుకూరలు తీసుకోవడమూ శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడానికి తోడ్పడుతుంది. ❑

## చెలి చిట్కా

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడ పండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# మామిడి ఒరుగులు ..

వేసవిలో వచ్చే పుల్లటి మామిడి కాయలంటే ఎవరికిష్టం ఉండదు. వాటితో పచ్చడి, పులిహోర చేసుకుంటాం. పప్పులు, కూరల్లోనూ వేసుకుంటాం. మరీ ముఖ్యంగా ఆవకాయ పెట్టుకుని నిల్వ చేసుకుంటాం.




కొంతమంది ఒరుగుల్లా తయారుచేసి, నిల్వ చేసుకుని వాడుకుంటారు. రెండు మూడు కిలోల మామిడి కాయలను మొదట శుభ్రంగా కడిగి తడిపోయేలా తుడావలి. ఆ తర్వాత పొట్టు తీసి నిలువుగా ముక్కలుగా కోసుకోవాలి. లోపలి టెంకను తీసేయాలి. ఇప్పుడు మరోసారి కడిగి తుడిచి పెట్టుకోవాలి. వీటిలో ఓ గుప్పెడు (దాదాపు 100 గ్రా) ఉప్పువేసి బాగా కలిపి రెండు రోజులపాటు పక్కన పెట్టాలి. మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. ఆ తర్వాత ఈ ముక్కలను రెండు రోజులపాటు ఎండలో అరబెట్టాలి. ఆ ముక్కల్లో వచ్చిన నీటిని పారబోయొద్దు. ఎండబెట్టిన మామిడి కాయ ముక్కలను ఆ నీటి లోనే మళ్లీ నాలుగైదు రోజుల పాటు వేస్తూ, ఎండలో ఆరబెడుతూ ఉండాలి. ఇలా చేస్తే అంబురాలు ఫెళఫెళలాడుతూ తయారువు తాయి. వీటిని రెండు, మూడేళ్ల వరకు నిల్వ చేసుకోవచ్చు.

**వినియెగమిలా..** తయారుచేసి పెట్టుకున్న మామిడి ఒరుగులను పచ్చళ్లు, శాకాహార, మాంసాహార కూరల్లోనూ వేసుకోవచ్చు. రుచి కూడాచాలా బాగుంటుంది. ❑

# సహజసిద్ధమైన క్లీనర్లలతో..

కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు.. ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే! ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెండంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికి ఉపయోగించ వచ్చుంటున్నారు. ఇంతకీ, ఏంటవి? రండి.. తెలుసుకుందాం.




- కిచెన్ సింక్, ప్లాట్‌ఫామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని ఆమ్ల గుణాలు సహకరిస్తాయి.
- వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది.



- ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయినప్పుడు.. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయాజనం ఉంటుంది.
- బేకింగ్ సోడా, నీళ్లు కలిపి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరకలపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు.. దుర్వాసనలూ మాయమవుతాయి.




- కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంటప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది.
- అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ.. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది.
- పాత్రలు మాడిపోయినా, వాటిపై జిడ్డు మరక లైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి.
- గాలి తగలడం వల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మారతాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవు తాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి.



- బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్.. వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు. ❑

# ఎండలో బార్లీ దివ్యఔషధం



**పోషకాలు అందించే బార్లీ ఈ వేసవికి సహజసిద్ధమైన ఔషదం లాంటిది. శరీరంలోని వేడిని దగ్గించి, తక్షణ శక్తిని అందించే గుణాలు ఇందులో పుష్కలం. అసలు ఇది ఎలా మేలుచేస్తుందంటే..**

- బార్లీలోని పీచు పదార్థం జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
- క్యాల్షియం, ఇనుము, మాంగనీసు, మెగ్నీషియం, జింక్, రాగి.. వంటి ఖనిజ లవణాలతో పాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తుంది బార్లీ.
- ఈ గింజలు హృద్రోగాలను దరి చేరనివ్వవు. అధిక బరువును తగ్గిస్తాయి. అలాగే కొలెస్ట్రాల్ తగ్గడమే కాదు. వ్యాధినిరోదక శక్తి కూడా పెరుగుతుంది.
- బార్లీ శరీరంలో అధిక నీటిని తొలగిస్తుంది. మూత్ర సంబంధ సమస్యలను కూడా అదుపులో ఉంచుతుంది.
- బార్లీ నీటికి మజ్జిగ, నిమ్మరసం, తేనె, నారింజ రసాన్ని కలుపుకొని తాగితే .. రుచిగా ఉండడమే కాదు వేసవిలో శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంటుంది. ఎవరైనా బార్లీ నీటిని తాగచ్చు.
- బార్లీని లేత గోధుమ వర్ణం వచ్చే వరకు వేయించుకొని, పొడి చేసుకోవాలి. మూడు కప్పుల నీటిని పొయ్యి మీద పెట్టి మరిగించాలి. అలాగే రెండు చెంచా బార్లీ పొడిని పావు కప్పునీటిలో ముందుగా కలిపి ఉంచుకోవాలి. మరిగిన నీటిలో ఈ మిశ్రమాన్ని కలపాలి. పది నిమిషాలు ఉడికించి చల్లార్చి వడకట్టుకోవాలి. ఈ నీటికి పావుగ్లాసు పల్చని మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిపి ఈ వేసవిలో తరచూ తాగితే మంచిది. ❑

# పోషకాలతోనే ఎదుగుదల

**సి విటమిన్..** వర్ణ మయమైన బెల్ పెప్పర్స్, కాలీఫ్లవర్, బ్రోకోలీ వంటి తాజా కూరగాయలు, నారింజ, బత్తాయి, ఫైనాపిల్, జామ, స్ట్రాబెర్రీ, బొప్పాయిని రోజూ ఆహారంలో ఉండేలా చూడాలి. వీటిలో పుష్కలంగా ఉండే విటమిన్–సి పిల్లల్లో వ్యాధినిరోదక శక్తిని ఇనుమడింప చేస్తుంది. వారి జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఐరన్ లోపాన్ని సరిచేస్తుంది. పండ్లలోని పీచు జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది.

**విటమిన్ ఇ :** ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ నరాల వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కణ విభజనలో ప్రధానపాత్రలో ఈ విటమిన్ ఎక్కువగా తీసుకుంటుంది. వెజిటబుల్ ఆయిల్స్, గింజధాన్యాలు, విత్తనాలు, ఆకుకూరల తోపాటు ఆకుపచ్చగా ఉండే కూరగాయలన్నింటినీ పిల్లల ఆహారంలో భాగం చేయాలి. వీటిలోని విటమిన్ ఈ వ్యాధినారో ధక శక్తిని పెంచు తుంది.



విటమిన్ కే2 ఎముకలకు క్యాల్షియం అందేలా చేస్తుంది. పులియబెట్టిన పెరుగు వంటి ఆహారం తోపాటు గుడ్డు, మాంసాహారం ద్వారా కె2 విటమిన్ పిల్లల ఎముకలను బలోపేతం చేస్తుంది.


**సెలెనొయ ..** ఖనిజ లవణాల్లో ఒకటైన సెలెనియం యాంటీ ఆక్సి డెంట్స్‌గా పనిచేస్తుంది. బీన్స్, చిక్కుడు, పుట్ట గొడుగులు, పొద్దుతిరుగుడు విత్తనాల్లో ఉండే సెలెనియం చిన్నారులకు అందిస్తే చాలు. అమినో యాసిడ్ ఉండే పాల ఉత్పత్తులు, గుడ్లు, మాంసాహారం, గింజలు వంటివి పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతాయి. **ఐరన్...** కండరాలు బలోపేతంగా ఉండాలంటే జింక్, ఐరన్ ఉండే ఆహారాలను అందించాలి. ముదురాకుపచ్చ ఆకుకకూరలు, కూరగాయలతోపాట గుమ్మడి విత్తనాలు, గుడ్లు, మాంసాహారం ద్వారా జీవక్రియల ను సక్రమంగా జరిగేలా చేయొచ్చు. బాల్యం నుంచి పోషక విలువలున్న ఆహారం అందితేనే పిల్లల ఎదుగుదల బాగా జరుగుతుంది. ❑

# రోజూ పదిహేను నిమిషాలు..

ఉద యాన్నే లేవడం.. పనులన్నీ హడావిడిగా చకచకా చక్కబెట్టుకోవడం.. మరుసటి రోజుటి పనుల ఆలోచనతో పడక మీదకి చేరడం. ఇలా హడావుడిగా సాగితే ఇక ప్రశాంతత ఎక్కడిది? శారీరక ఆరోగ్యంలో భాగంగా కొన్ని పనులు తప్పక చేస్తాం కదా! అలానే మానసిక ఆరోగ్యానికీ రోజూ 15 నిమిషాలు కేటాయించమంటున్నారు నిపుణులు.

**ఆ సమయంలో..** రోజుకో కొత్త అంశాన్ని ప్రయత్నించండి. ఆరుబయట కూర్చొని కాఫీ తాగడం, చిన్న చిన్న ఎక్సర్‌సైజ్‌లు, నచ్చిన కథ చదవడం.. ఇలా దేన్నైనా ఎంచుకోవచ్చు. అయితే అది హడావుడిగా కాక ప్రశాంతంగా చేసేదవ్వాలి. ఆ పదిహేను నిమిషాలూ మీ సొంతం. వేరే పనుల ఆలోచనొద్దు. ముందుగా అనుకొని కాక.. ఆ నిమిషంలో ఏది చేయాలనిపిస్తే అది చేసెయ్యండి.

- ఆ సమయం అయ్యాక ఎలా అనిపించిందో ఓ పుస్తకంలో రాయండి. ఆ రోజంతా ఎలా ఉండాలని అనుకుంటున్నదీ దానికి చేర్చండి. రోజు పూర్తయ్యాక ఎలా గడిచిందన్న దాన్నీ రాయండి. డైరీలాగే! కాకపోతే.. భావోద్వేగాల గురించే చేర్చాలి. ఇది మనసుకు సానుకూల ఆలోచనలు వెళ్లేలా ప్రేరేపిస్తుంది. మీరోజు ఎలా సాగాలని ఆశిస్తున్నారన్న దానిపై స్పష్టత రావడమే కాదు. అందుకు ఏం చేయాలన్న అవగాహనా వస్తుంది. ఉదాహరణకు ఆ రోజు అస్సలు బాగా గడవలేదూ..దాన్నే రాయండి. ఏది నచ్చట్లేదన్నది తెలిసినా మంచిదేగా! ఆ పనులకు దూరంగా ఉండే ప్రయత్నం చేయొయచ్చు.
- ఆ రోజంతా మీటింగ్‌లే.. డల్‌గా కనిపించడానికి లేదు. పూల మధ్య గడిపితే సంతోషంగా అనిపిస్తుంది. అదే చేయండి. లేదూ.. ఆ రోజు సబ్మిట్ చేయాల్సిన పనుంది. ప్రతి నిమిషమూ అమూల్యమే. ఒత్తిడికి గురైతే తప్పుల ప్రమాదం. అలాంటప్పుడు ధ్యానమో, యోగానో ప్రయత్నిస్తే సరి. ఇలా ఆ రోజు షెడ్యూల్‌ని బట్టి.. దానికి తగ్గట్టుగా మార్పు చేసుకుంటూ వెళ్లండి.



- వారం చివర్లో ఆ వారమంతా ఎలా గడిచిందో సమీక్ష చేసుకోండి. కొద్ది రోజులయ్యాక మీ మానసిక స్థితిపై పట్టు రావడాన్ని మీరే గమనిస్తారు. అంతేకాదు. పరిస్థితిని బట్టి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ఏం చేయాలన్న దానిపై మీకే స్పష్టత వస్తుంది అంటే.. ఆనందానికి మార్గం అర్థమైనట్లేగా ! ❑

# అభయముద్ర

ఆధ్యాత్మికం



**కొంతమంది** ఎదుటివారిని చూసి వారు రెండు చేతలతో సంపాదిస్తున్నారంటారు. అంటూ కేవలం చేతు లే సంపాదిసాతయా? కాదు. ఆ చేతులతో కష్టపడి పనిచేస్తేనే ఎవరికయినా ఆర్థికంగా కాస్త బాగుంటుంది. కాకపోతే పైసలు సంపాదించటంలో చేతులదే ప్రముఖ పాత్ర. చెమటోడ్చి పని చేసే వాడికి రెండు చేతులు బాగుంటేనే రోజూ పనిచేసుకుని తన కుటుంబాన్ని పోషించు కోగలుగుతాడు. అదే విధంగా భగవంతుడు కూడా మనకు ఏ దేవాలయము లోనయినా అభయముద్ర, వరముద్రతోనే దర్శనమిస్తాడు. మనం దేవుళ్లని దర్శించుకున్నప్పుడు ఆ అభయముద్రను చూడగానే మనకు ఎంతో ఆనందంగా, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. అంటే దేవాలయంలోని మూర్తి నుండి అభయముద్ర ద్వారా మనకు ఏదో తెలియని శక్తి, వరం ప్రసాదించినట్లుగా అనిపిస్తుంది.

అదేవిధంగా మన ఇళ్లల్లో ఉండేటటువంటి దేవుడి ఫొటోల్లో కూడా దేవుడి ఫొటోల నుండి కనిపించే అభయముద్ర, వరముద్రలో నుండి కొన్ని కిరణాలు మనవైపు ప్రసరిస్తున్నట్లుగా, అవి మనలోనికి ప్రవేశిస్తున్నట్లుగా, వాటి ద్వారా మనకు ఏవో అతీత శక్తులు వస్తున్నట్లుగా అనిపిస్తుంటుంది. అదేవిధంగా లక్ష్మీదేవి ఫొటోల్లో ఉంటాయని చేతుల నుండి బంగారు నాణేలు, రూపాయి నాణేలు ఒక పళ్లెంలో పడుతున్నట్లుగా ఉంటాయి. అంటే మనం దేవుళ్లను ఆరాధించగానే అంతటి ధన, కనకరాశులు మనకు లభిస్తాయని కాదు. భగవంతుని సేవించటం వల్ల మనకు ఆ భగవంతుడు ఎలాంటి కష్టాలు రాకుండా కాపాడతాడని అర్థం. అలాంటి ముద్రలకు అర్థం నేనున్నాననే భావనను భగవంతుడు మనకు కల్పిస్తాడు. అంతేకానీ ప్రార్థించగానే కావలసినన్ని డబ్బులు, బంగారాన్ని మనకు ఇవ్వడు. అలా సాధ్యం కాదు. అభయ ముద్రలు, వరముద్రలు మనిషికి ఒక మార్గాన్ని చూపిస్తాయి. నిర్దేశిస్తాయని చెప్ప డానికే. మంచి ఏది, చెడు ఏది, ఏ పని చేయాలి.ఏ పని చేయకూడదని చెబుతాడుభగవంతుడు. ❑

# నా జీవితంలో మర్చిపోలేని వేడుక ఇది: అశ్వనీదత్

స్వప్న మీడియా నుంచి ఇటీవల విడుదలైన చిత్రాలన్నీబాక్సాఫీసు వద్ద అద్భుతాలు, సృష్టించటానికి ముందు మ్యూజికల్ హిట్స్, ఇపుడు నందినిరెడ్డి దర్శకతవ ంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రలు పోషించిన మరో మ్యూజికల్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీ మంచి శకునములే.తో వస్తున్నారు.. రాజేంద్రప్రసాద్ రావు రమేష్, నరేష్, గౌతమి, షావుకారు జానకి, వాసుకి తదితరులు నటిస్తున్నారు.. తాజాగా మేకర్స్ నాల్గవ పాటను విడుదల చేశారు. కె.రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్ ఈ సాంగ్ లాంచ్‌లో పాల్గొన్నారు. కె.రాఘవేంద్రరరావు మాట్లాడుతూ, ఈసినిమాలో హీరోయిన్ చాలాబాగుందన్నారు. సంతోష్ శోభన్‌కు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. అశ్వనీదత్‌మాట్లాడుతూ, నా జీవితంలో మర్చిపోలేని వేడుక అన్నారు. 49ఏళ్ల క్రితం సినిమా తీద్దామని విజయవాడ నుంచి బయలుదేరి నవయుగ ఫిల్మ్స్ వారు



మద్రాసులో అల్లు రామలింగయ్యగారి అబ్బాయి అరవింద్‌తో స్నేహంచేశాయి, నీకు అంతా సక్సెస్ జరుగుతుందని చెప్పారు (నవ్వుతూ)... ఇక్కడికి వచ్చిన తర్వాత అరవింద్‌గారితో రాఘవేంద్రరావుగారితో గొప్ప స్నేహం ఏర్పడిందన్నారు. చాలా ఏళ్ల స్నేహం తర్వాత పెళ్లిసందడి చేశామన్నారు..కోటి ఇవరై లక్షలతోసినిమాచేస్తే 14 కోట్లు పే చేసిందన్నారు. మేం విడుదల చేశాం.. మేమే పంచుకున్నాం అన్నారు. ఎపుడూ ఒకేలా ఉన్నామన్నారు. స్వప్న సినిమా, సినీమీడియా, రాఘవేంద్ర మూవీ మీద మేం ముగ్గురం ఎన్నో గొప్ప సినిమాలు తీశామన్నారు. నా సినిమాలు కంటే వాళ్ల సినిమాల వంక చూసినపుడే ఎక్కు గర్వంగా ఉంటుందన్నారు. నందినిరెడ్డి, ప్రియాంక దత్, స్వప్నదత్‌మాట్లాడారు. మిత్ర విందా మూవీస్‌తోకలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు..

## మాధవే మధుసూదన... సాంగ్

బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలో సాయిరత్న క్రియేషన్స్ పతాకంపై తేజ్ బొమ్మదేవర , రషిక లోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక, నిర్మాణ సారథ్యంలో తెరకెక్కుతునన ప్రొడక్షన్ నెం2 చిత్రం మాధవ మధుసూదన.. రెండవలిరికల్ సాంగ్ డాక్టర్ పద్మశ్రీ బ్రహ్మానందం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారుఎ.. మాధవే మధుసూదన సినిమానుంచి సైయారా,, సైయారా సాంగ్ చూడటం జరిగిందని, నేను బాగోక పోతే ఎవ్వరినీ పొగడను అన్నారు. బొమ్మదేవర కుమారుడైన తేజ్ బాగా నటించాడని అన్నారు. తేజ్‌కు మంచి భవిష్యత్ ఉంటుంద న్నారు.. కొత్తకుర్రాడు అయినా చాలా ఈజ్ ఉంద న్నారు. డాన్స్ బాగా చేశాడని అన్నారు..దర్శకుడు మంచి అభిరుచి ఉన్న వ్యక్తి



అన్నారు.. నిర్మాతగా కూడ మంచి విజ యం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శక, నిర్మాత బొమ్మదేవర మాట్లాడుతూ, త్వరలో ఈచిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలను తెలియ జేస్తామన్నారు.. తేజ్ బొమ్మదేవర, రిషిక లోక్రే, జయప్రకాష్, సుమన్, రామచందర్, శైలజా ప్రియ, నవీన్ నేని, విజయ మాస్టర్ తదితరులు మాట్లాడారు.

## ఓటిటిలో నేరుగా స్ట్రీమింగ్‌కు రెడీ



బెన్ ఎఫ్లెక్ నటించిన ఎయిర్.. చిత్రం డిజిటల్ ప్రీమియర్ అందించబోతున్నట్టు భారత దేశం మెచ్చిన ప్రైమ్ వీడియో ప్రకటించింది.. ఆమెజాన్ స్టూడియోస్, స్కైడ్యాన్స్, స్పోర్ట్స్.మాండలే పిక్చర్స్ నిర్మించాయి.. ఇది ఎఫ్లెక్, మ్యాట్ డామన్‌కు చెందిన ఆర్టిస్ట్స్ ఈక్విటీ చేపట్టిన తొలి ప్రాజెక్టుకూడ. మే 12 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కి పైగా దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో స్ట్రీమ్ కానుంది..ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన ఎయిర్ ప్రస్తుతం టమోటో మీటర్ నుంచి 92శాతం సర్టిఫైడ్ ప్రెష్ రేటింగ్ అందుకుంది.. నైకీకి చెందిన బాస్కెట్ బాల్ డివిజన్‌కు చెందిన మైఖేల్ జోర్డన్‌కు చెందిన నమ్మశక్యం కాని ఆటను మలుపు తిపిపన భాగస్వామ్యాన్ని వెల్లడిస్తుంది.. అన్నింటినీ పాటిస్తూ సంప్రదాయాన్ని ధిక్కరించేలా సాగే ఆట, అందరినీ కదిలిస్తుంది.. తన కుమారుడిలో ఉన్న అద్భుత నైపుణ్యం గురించి ఏమాత్రం రాజీపడని తల్లి, చరిత్రలో నిలిచిపోయిన దిగ్గజ బాస్కెట్‌బాల్ ఆటగాడి కథ ఇది. మ్యాట్ డ్యామన్ నటించిన చిత్రాన్ని బెన్ ఎఫ్లెక్ దర్శకత్వం వహించటం ఇదే మొదటిసారి..

## 'మేమ్ ఫేమస్' న్యూ రిలీజ్ డేట్



రైటర్ పద్మభూషణ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేం ఫేమస్.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్ర పోషించటం తో పాటు దర్శకత్వం వహిస్తు న్నారు.. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్‌ఫుల్ ఎంటర్ టైనర్‌ను అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఈచిత్రాన్ని జూన్ 2న విడుదల చేస్తున్నట్టు గతంలో అనౌన్స్ చేశారు. మేకర్స్.. అయితే ఇపుడీ చిత్రం విడుదల ప్రీపోన్ అయ్యింది.. ముందుచెప్పిన డేట్ కంటే ముందే విడుదల కానుంది.. మే 26న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. ఫేమస్ విజయ్ దేవరకొండ మేం ఫేమస్ కొత్త విడుదల తదేఈని వన్‌వేలో అనౌన్స్‌చేసి యంగ్ టీమ్‌ను ప్రోత్స హించారు. మే 26 నుంచి థియేటర్లలో మేం ఫేమస్‌ను చూడమని తన స్టైలో తెలిపారు. టీం వడుదల చేసిన ఫన్ వీడియో ఆసక్తికరంగా ఉంది.. త్వరలోనే ఈచిత్రంలోని ఇతర పాటలను, యూత్‌ఫుల్ ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేయనుంది.. కళ్యాణ్ నాయక్ సంగీతం అందిస్తున్నారు..

## 'ఐక్యూ'రిలీజ్‌కు రెడీ



కాయగూరల రాజేశ్వరి సమర్పణలో కెఎల్‌పి మూవీస్ పతాకంపై సాయి చరణ్, పల్లవి ట్రాన్నీ నటీనటులుగా జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వంలోకాయగూరల లక్ష్మీపతి నిర్మించిన చిత్రం ఐక్యూ... అన్ని కార్య క్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్రయూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది ముఖ్యఅతిథిగా వచ్చిన నటుడు సుమన్,ప్రతాని రామకృష్ణ గౌడ్, పాండుగోడ్, సేతు మాధవ్ పాల్గొన్నారు..అనంతరం నటుడు సుమన్ మాట్లాడారు.. చాలాకొత్త పాయింట్‌ను సెలక్ట్ చేసుకుని తీసిన ఈసినిమా ప్రేక్షకులకు చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. జిఎల్‌బి శ్రీనివాస్ చక్కటి దర్శకత్వం వహించారు.. సురేందర్‌రెడ్డి మంచి సినిమాటోగ్రఫీ అందించారని అన్నారు. తనకు ఈ సినిమా బిగ్‌హిట్ అవ్వాలని అన్నారు. ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ,సుమన్‌గారు ఇందులో అద్భుతమైన పోలీసు పాత్రలో నటించారు.. చిత్ర నిర్మాతలు లక్ష్మీపతి,చిత్ర దర్శకుడు శ్రీనివాస్ జిఎల్‌బి , సంగీత దర్శకుడు పోలూరి ఘటికాచలం, డిఓపి సురేందర్‌రెడ్డి, చిత్ర హీరోసాయి చరణ్ తదితరులు మాట్లాడారు.



## సూపర్‌స్టార్ 'లాల్ సలాం'

భారీ బడ్జెట్ విజువల్ వండర్స్ చిత్రాలతోపాటు డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ చిత్ర నిర్మాణ రంగంలో తమకంటూ ఓ ప్రత్యేక స్థానానిన సంపాదించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్, రీసెంట్‌గా విడుదలైన పాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్ 2తో సూపర్ సక్సెస్ సాధించిన లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో రానున్నమరో క్రేజీ ప్రాజెక్టు లాల్: సలాం.. ఐశ్వర్య రజనీకాంత్ దర్శకతవ ంలో సినిమా తెరకెక్కుతోంది.. విష్ణు విశాల్, విక్రా ంత్ హీరోలుగా నటిస్తున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రంలో సూపర్‌స్టార్ రజనీకాంత కీలకపాత్రను పోషిస్తున్నారనే సంగతి తెలిసిందే. సోమవారం సూపర్‌స్టార్ రజనీకాంత్ లాల్‌సలాం చిత్రంలో పోషిస్తున్న మెయిద్దీన్ బాయ్ క్యారెక్టర్‌కు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది.. లుక్‌ను గమనిస్తే ముస్లీం గెటప్‌లోరజనీకాంత్ రాయల్‌గా కన్పిస్తు న్నారు.. తలైవర్ మాస్ గెటప్ ఓ రేంజ్‌లో ఉంది.. బాషా మాణిక్ బాషాగా అలరించిన సూపర్‌స్టార్ ఇపుడు లాల్ సలాంలో మెయిద్దీన్ బాయ్‌గా మెప్పించబోతున్నారు.. ఈసందర్భంగా లైకా ప్రతినిధులు మాట్లాడారు. డిఫరెంట్ చిత్రాలను అందించటానికి మా లైకా సంస్థ ఎపుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.. లాలా సలాం విషయానికొస్తే ఐశ్వర్య రజనీకాంత్ గారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈసినిమాలో సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారు మెయిద్దీన్ బాయ్ అనే పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించబోతున్నారు.. ఆయన పాత్రకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయటం చాలా హ్యాపీగా ఉంటుంది.. ఆయన తనదైన శైలిలో రాకింగ్ పెర్ఫామెన్స్‌తో ఈచిత్రంలో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటా రనటంలో సందేహం లేదు.. ఈచిత్రానికి ఆస్కార్ విన్నర్ ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తు న్నారు.. విష్ణు రామస్వామి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు అని తెలిపారు.

న్యూ ఫొటోషూట్: ఐశ్వర్య మీనన్



## 'ఫర్హానా' చాలా డిఫరెంట్ మూవీ: ఐశ్వర్యరాజేష్

ఒకే ఒక జీవితం,సుల్తాన్, ఖైదీ, ఖాకీ వంటి విలక్ష ణమైన విజయవంతమైన చిత్రాలుఅందించే డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మరోయూనిక్‌కథతోప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. టాలెం టెడ్ హీరోయిన్ ఐశ్వర్యా రాజేష్, ప్రధాన పాత్రలోడ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన ఫర్హానా తమిళంలో సూపర్‌హిట్ అయిన మాన్‌స్టర్, ఒరు నాల్‌కూత్తు చిత్రాలు అందించిన నెల్సన్ వెంకటేశన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇప్పటిఏ విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. మే 12న సినిమా విడుదల అవుతున్న నేపథ్యంలో యూనిట్ ప్రెస్‌మీట్‌నిర్వహించింది. హీరోయిన్




ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ, ఫర్హానా నాకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. నామీద నమ్మకంతో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు ఈచిత్రాన్నితెలుగు, హిందీ, తమిళ్‌లోవిడుదల చేయటానికి ముందుకు వచ్చి ఇంత భారీగా విడుదలచేస్తున్న నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. దర్శక, నిర్మాతలు నాపై పెట్టుకున్న నమ్మకం ఒకధైర్యానిన ఇచ్చిందన్నారు. ఒక ఫీమేల్ సెంట్రిక్ ఫిల్మ్ మూడు భాషల్లో విడుదలకావటం పెద్ద విషయం అన్నారు. నెల్సన్ గారి చిత్రాలు యూనిక్‌గా ఉంటాయన్నారు. పర్హానా కూడ చాలా డిఫరెంట్ మూవీ అన్నారు. ఇందులో చాలా బరువైన పాత్ర ఇంటెన్స్ రోల్ షూటింగ్‌కు వెళ్లినపుడు ఒక సవాల్‌గా ఉండేదన్నారు.అన్నీ లైవ్ లొకేషన్స్‌లోషూట్ చేశామన్నారు. మే 1న ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీతోకలిసి చూడండి అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నెల్సన్ , నిర్మాత ఎస్ఆర్‌ప్రభు, జస్టిస్ ప్రభాకరన్, ఐశ్వర్య దత్తా, జితన్‌రమేష్ మాట్లాడారు.

## కొత్త చై ని చూడబోతున్నారు: నాగచైతన్య

యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్‌మేకర్ వెంకట్ ప్రభు తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం కస్టడీ.. మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లోఒకటి.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కింది.. ఈప్రతిష్టాత్మక చిత్రాన్ని పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. శ్రీనివాసచిట్టూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 12న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో నాగచైతన్య మాట్లాడారు. కస్టడీ కథ వెంకట్ ప్రభ గారు చెప్పినపుడు లేని ఆయన్ని గట్టి హగ్ చేసుకున్నానని అన్నారు. నాకు అంత ఎక్స యిట్‌మెంట్ ఇచ్చింద న్నారు.. వెంకట్ ప్రభుగారికి థాంక్స్ అన్నారు. తమిళ్‌లో ఎన్నో హిట్లు ఇచ్చారు. ఇపుడు తెలుగు




ప్రేక్షకులను అలరించటానికి వచ్చిన ఆయనకు స్వాగతం పలుతున్నానని అన్నారు. అలాగే ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. నా కెరీర్‌లోమోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారని అన్నారు. అరవింద్ స్వామిగారు ఈ కథకి ఓకే చెప్పటంతో మా అందరికీ చాలా కాన్ఫిడెన్స్ వచ్చిందన్నారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. శరత్‌కుమార్‌గారికి, నాకు చాలా యూనిక్ యాక్షన్ డిజైన్ చేశారన్నారు. ఈచిత్రంలో అద్భుతమైన యాక్షన్ సీన్స్ ఉంటాయన్నారు.. మీరు కొత్త చై ని చూడబోతున్నారని అన్నారు. వెంకట్ ప్రభుగారు అలా డిజైన్ చేశారన్నారు. మీ అందరూ నా కస్టడీలోకి రావాలని, నా కస్టడీలోనే ఉండాలని కోరుకుం టున్నానని అన్నారు. దర్శకుడు వెంకట్ ప్రభు, కృతిశెట్టి, ప్రియమణి, అబ్బూరి రవి మాట్లాడారు.

## స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'బలగం'కు అవార్డులు





హిట్ చిత్రాల నిర్మాత దిల్‌రాజు సమర ్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మాతలుగా రూపొందిన చిత్రం బలగం.. కమెడియన్ వేణు వెల్దండి దర్శకత్వం వహిం చారు. హార్ట్‌టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా ఈసినిమా ప్రేక్షుకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. ఈ ఏడాది విడుదలైన చిత్రాల్లో బలగం తనదైన స్థానాన్ని సంపాదించుకుంది.. ఇపుడు అంతర్జాతీయం గా అనేక అవార్డులను గెలుచుకుంది.. బెస్ట్‌ఫిల్మ్ బెస్ట్ డైరక్టర్,బెస్ట్‌డ్రామా మూవీ, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సినిమాటోగ్రఫర్ ఇలా పలు అవార్డులను అంతర్జాతీయంగా దక్కించుకోవటం బలగం సినిమా తాజాగా ఈ లిస్టులోమరో రెండు అంతర్జాతీయ అవార్డులు వచ్చిపడ్డాయి.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టి ఎన్నో ఇంటర్నేషనల్ అవార్డులను దక్కించుకోబోతున్న బలగం స్వీడిష్ ఇంటరే ్నషనల్ ఫిల్మ్ ఫెస్టివల్2023లో ఉత్తమ నటుడు అవార్డు ప్రియదర్శికి, ఉత్తమ సహాయనటుడు అవార్డును కేతిరి సుధాకర్‌రెడ్డికి వచ్చింది.. ఇది నిజంగా గొప్ప ఎచీవ్‌మెంట్, ఎందుకంటే ఈ స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్స్‌లో2021 ఏడాదిలో ఫహద్ ఫాజిల్ జోజికు ఉత్తమ నిర్మాత చిత్రంగా అవార్డు వచ్చింది.. అలాగే గత ఏడాది మలయాళ చిత్రం నాయట్టు సినిమాకు అవార్డు వచ్చింది.. తర్వాత జాబితాలో బలగం సినిమా చేరింది..

## ఎన్టీఆర్ శతజయంతి పురస్కారాలు

నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్స వాలు ఈ ఏడాది మొత్తం తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా జరుగుతున్నాయి.. అందులో భాగంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన వేడుకలో కళావేదిక స్పెషల్‌మ్యాగజైన్‌ను విడుదలచేశారు.. నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు తొలికాపీని ఆవిష్కరించారు.. శ్రీమతి అనురాధా దేవి అందుకున్నారు..అనంతరం ఎన్టీఆర్ లైఫ్‌టైం




ఎక్సలెంట్ అవార్డును ఆమెకు అందజేశారు. ఆర్‌విరమణ మూర్తి లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్‌ను పొత్తూరి రంగారావుకు, ఎన్టీఆర్ కళావేదిక ఫిల్మ్ అవార్డులను రోజారమణి, రాజ్‌కందుకూరికి, పృధ్వీ, సంగీత దర్శకుడు కెఎంరాధాకృష్ణన్, శివ కందుకూరి కృష్ణసాయి, గాయకుడు సాకేత్ వేగి, వివి రష్మిక,నిర్మాత విజయబాబు, త్రినాద్ పంపన తదితరులకు అందజేశారు. అనురాధా దేవి మాట్లాడుతూ, ఎన్టీఆర్‌ను దేవునిలా భావించే కోట్లాది మందిలో నేను ఒక్కదాన్ని అని, ఆయన మానాన్నగారు రమణమూర్తిగారు మంచిస్నేహితులు అన్నారు. వాళ్లిద్దరూ కళా సేవలోనే జీవితమంతా ఉండిపోయారన్నారు. అలాంటి మహానుభావుడి 100 సంవత్సరాల జయంతిసందర్భంగా కళావేదిక స్పెషల్‌మ్యాగజైన్ ఆవిష్కరణ జరగటం ఆనందంగా ఉందన్నారు.. తెలుగుచలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి ప్రసన్నకుమార్, వైవిఎస్ చౌదరి, అనుపమరెడ్డి, రామసత్యనారాయణ, వివి రష్మిక, దర్శకుడు బాబ్జీ, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సినిమా 'సర్కిల్' మోషన్ పోస్టర్



మోస్ట్ టాలెంటెడ్ అండ్ నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ నుంచి మరోఇంట్రెస్టింగ్ సినిమా రాబోతోంది.. గతంలో షో అనే ఫీచర్‌ఫిల్మ్‌తో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్, బెస్ట్ స్క్రీన్‌ప్లే విభాగాల్లో రెండు జాతీయ అవార్డు లు,. అలాగే విరోధి, షోచిత్రాలు ఇండియన్ పనోరమలోకూడ సెలక్ట్ అయ్యాయి.. ఈచిత్రాల దర్శకుడు నీలకంఠ ఆ తర్వాత కమర్షియల్ సక్సెస్‌తోపాటు విమర్శకుల ప్రశంసలు కూడ అందుకున్న మిస్సమ్మ, సదా మీ సేవలు వంటిచిత్రాలతో ఆకట్టుకున్నారు. కొంత గ్యాప్ తీసుకుని ఇపుడు మరోసారి సర్కిల్ అనే చిత్రంతో వస్తున్నారు.. ఈచిత్రానికి ఎవరు. ఎపుడు, ఎందుకు శత్రువులవుతారో అనే ట్యాగ్‌లైన్ ఆకట్టుకుంటోంది.. తాజాగా ఈచిత్రం టైటిల్‌తోపాటు మోషన్ పోస్టర్‌ను కూడ విడుదల చేశారు.. ఈ మోషన్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది... ఒక మోడల్ ఫొటో కెమెరా లెన్స్ తిరుగుతుండగా, దానితో పాటు ఎవరు, ఎపుడు, ఎందుకు శత్రువులవుతారో అనే ట్యాగ్‌తో ఎండ్ అవుతుంది. పోస్టర్‌ను చూస్తుంటే ఇది మరోసారి నీలకంఠ తరహాలోనే సాగే వైవిధ్యమైన సినిమాగా కన్పిస్తోంది.. దీంతోపాటు చిత్ర తారాగణం సైతం ఆసక్తికరంగానే ఉంది.. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సర్కిల్ మూవీలో సాయి రోనక్, బాబా బాస్కర్, ఆర్షిణ్ మెహతా, రిచా పనై, నైనా,పార్థవ సత్య తదితరులు మాట్లాడారు.

# ఎంపి, ఎమ్మెల్యేలపై ఐదువేలకు పైగా పెండింగ్‌కేసులు

## విచారణ త్వరగా పూర్తి చేయాలని హైకోర్టులు, కేంద్రానికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ, మే 8: ఎంపిలు, ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్న కేసులన్నింటినీ విచారణ సత్వరమే పూర్తిచేయాలని రోజువారి విచారణ వివరాల నివేదికలు ఇవ్వాలని సుప్రీంకోర్టు రాష్ట్రాల హైకోర్టులను ఆదేశించింది. ఇప్పటివరకూ 5097 కేసులు ఎంపిలు, ఎమ్మెల్యేలపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీం వెల్లడించింది. వీరిలో 44 శాతం లోక్‌సభ ఎంపిలు, 31శాతం రాజ్యసభ ఎంపిలు, 43శాతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపైక్రిమినల్‌కేసులు విచారణ పెండింగ్‌లోఉన్నాయని అమికస్ క్యూరి వెల్లడించారు. నిందితులు ఈకేసులో విచారణను జాప్యంచేసేందుకు కుట్రలుచేస్తే వారికి మంజూరుచేసిన బెయిల్ ఉత్తర్వులను వెంటనే రద్దుచేయాలనికూడా సిఫారసుచేసారు.మొత్తంకేసుల్లో 40శాతం అంటే 2122 కేసులు ఐదేళ్లకుపైబడి విచారణలేకుండాపెండింగ్‌లో ఉన్నాయని వివరించింది. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. 1139 కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. తీర్పువెల్లడించే దశలోనే ఉన్నట్లు తేలింది. బీహార్ రెండోస్థానంలోనిలిచింది అమికస్ క్యూరి విజయ్ హన్సారియా మాట్లాడుతూ కేంద్రం ఈ కేసులకు సంబంధించి పర్యవేక్షణ ప్యానెల్‌కు ఎలాంటి సూచనలు ఇవ్వడంలేదని వివరించారు. 2018 వరకూ చూస్తే మొత్తం 4110 కేసులు పెండింగ్‌లోఉన్నాయి. 2021 నాటికి 4984 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 2020 అక్టోబరునాటికి 4859 కేసులున్నట్లు ఈనివేదికలో వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌లో మొత్తంకేసులన్నీ తుదివిడత విచారణలోనే ఉన్నాయి. గతంకంటే 347 కేసులు పెరిగాయి. ప్రస్తు తం 1374 కేసు లు విచా రణలో ఉన్నాయి. కొంత మేర విచారణ మెరుగుపడిందని అంచనా. 364 కేసులు సెషన్స్‌కోర్టు విచారణచేసింది. ఈ విచారణలో 71 మంది మేజిస్ట్రేట్‌లు పాల్గొన్నారు. 4984 కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉంటే వీటిలో 1899 కేసులు ఐదేళ్లకుపై బడినవే ఉన్నాయి. డిసెంబరు 2018 నాటికి 4110 కేసులుంటే 2020 అక్టోబరునాటికి 4859 కేసులున్నాయని అమికస్ క్యూరి విజయ్ హన్సారియా వెల్లడించారు. 2018 నుంచి ఈకేసుకు సంబంధించి హన్సారి వ్యవహరి స్తున్నారు. 2018 డిసెంబరు నాలుగునాటికి 2775 కేసుల్లో తీర్పులు వెలువడినా ఎంపి ఎమ్మెల్యేలపై కేసులు 4122నుంచి 4984కి పెరిగాయి. దీన్నిబట్టిచూస్తే క్రిమినల్ రికార్డులు ఎక్కువగా ఉన్న వ్యక్తులే ఎంపి ఎమ్మెల్యేల స్థానాలకు పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసుల విచారణకు తక్షణ పరిష్కారానికి కఠిన కార్యాచరణ అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. 4984 పెండింగ్ కేసుల్లో 1651 కేసులు సెషన్స్‌కోర్టుల్లోనే ఉన్నాయి. ఈకేసుల్లో విచారణ రుజువయితే కనీసం ఏడేళ్ల జైలుశిక్షలుపడతాయి. లేదా మరణశిక్షలుకూడా విధించే అవకాశం ఉంది. మిగిలినవన్నీ కూడా 3322 కేసులు మేజిస్టీరియల్ కోర్టుల్లోనే ఉన్నాయి.

# స్వర్ణ దేవాలయం వద్ద మళ్లీ పేలుడు..

## గంటల వ్యవధిలో రెండో ఘటన



అమృత్‌సర్, మే 8: పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో స్వర్ణ దేవాలయం సమీపంలో మరోసారి బాంబు పేలుడు తీవ్ర కలకలం సృష్టించింది. స్వర్ణ దేవాలయానికి వెళ్లే మార్గంలోని దర్బార్ సాహిబ్ వద్ద సోమవారం ఉదయం ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తోంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని పోలీసులు తెలిపారు. పేలుడు ఎలా జరిగిందన్న దానిపై స్పష్టత లేదు. కాగా స్వర్ణ దేవాలయం సమీపంలో పేలుడు సంభవించడం గంటల వ్యవధిలో ఇది రెండోసారి కావడం విశేషం. గత శనివారం రాత్రి కూడా ఇదే దర్బార్ సాహిబ్ వద్ద పేలుడు సంభవించి కొందరు గాయపడ్డారు. కొన్ని భవనాలు, పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. వరుస పేలుడు ఘటనలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు స్వర్ణ దేవాలయంలో బాంబు పేలుడు జరిగిందంటూ ఆదివారం నుంచి వార్తలు రాగా, వాటిని పోలీసులు ఖండించారు. అక్కడికి సమీపంలో ఓ హోటల్ వద్ద ఈ పేలుళ్లు జరిగాయని, వాటిపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# బీహార్ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ, మే 8: గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ ఆనంద్ మోహన్ సింగ్ విడుదలపై బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. హత్యకేసులో దోషిగా ఉన్న ఆయన్ని ఉన్నట్టుండి జైలునుంచి విడుదల చేయడంపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం నితీష్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కాగా తెలంగాణ కు చెందిన జి కృష్ణయ్య బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా మేజిస్ట్రేట్‌గా పనిచేస్తున్న సమయంలో ఆనంద్ మోహన్ అనుచరులు జరిపిన మూకదాడిలో ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ హత్యకేసులో ఆనంద్ యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్నారు. అయితే ఇటీవల బీహార్ ప్రభుత్వం జైలు మన్యువల్ నిబంధనల్లో మార్పులు చేసింది. 14యేళ్లకు మించి జైల్లో ఉన్న 27 ఖైదీలను విడుదల చేయడానికి ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీచేసింది. ఈ జాబితాలో 15 యేళ్లుగా శిక్షను అనుభవిస్తున్న ఆనంద్ పేరు కూడా ఉంది.దీంతో ఈ ఏప్రిల్ 27న తెల్లవారుజామునే గ్యాంగ్‌స్టర్ సహస్ర జైలునుంచి బయట కొచ్చారు. ఆనంద్ మోహన్ విడుదలను ఐఎఎస్ కృష్ణయ్య భార్య ఉమా వ్యతిరేకించారు. తన విడుదలను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయ స్థానం బీహార్ ప్రభుత్వంకు ఈ మేరకు నోటీసులు జారీచేసింది.

# ఇంటిపై కూలిన మిగ్ ఫైటర్‌జెట్, ముగ్గురు మృతి



జైపూర్, మే 8: భారత వాయుసేనకు చెందిన మిగ్-21 యుద్ధ విమానం సోమవారం ప్రమాదానికి గురైంది. రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్ జిల్లాలో ప్రమాదవశాత్తూ ఓ ఇంటిపై కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వాయుసేన వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం రోజువారీ శిక్షణలో భాగంగా సోమవారం ఉదయం ఓ మిగ్-21 యుద్ధ విమానం సూరత్‌గఢ్ ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయింది. అయితే కాసేపటికే ఈ ఫైటర్‌జెట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో హనుమాన్‌గఢ్‌లోని డబ్లీ ప్రాంతంలోని ఓ ఇంటిపై కూలి పోయింది. ప్రమాదాన్ని గుర్తించిన పైలట్ పారాషూట్ సాయంతో యుద్ధ విమానం నుంచి బయటకు దూకేశారు. దీంతో అతడు సురక్షితంగా బయట పడ్డారు. అయితే విమానం కూలిపోవడంతో ఇంట్లో ఉన్న ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాణ నష్టాన్ని తప్పించేందుకు పైలట్ శతవిధాలా ప్రయత్నించినప్పటికీ వీలుకాలేదు. చివరకు విమానం గ్రామ శివారులో కుప్పకూలింది అని బికనేర్ ఐజీ ఓం ప్రకాశ్ తెలిపారు. ఘటనపై భారత వాయుసేన స్పందించింది. పైలట్ స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిపింది. ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు వెల్లడించింది. వాయుసేనకు చెందిన మిగ్ యుద్ధ విమానాలు తరచూ ప్రమాదాలకు గురవుతూ వార్తల్లో నిలుస్తున్నాయి. 1971 యుద్ధంలో భారత్‌కు అద్భుత విజయాన్నందించిన ఈ రష్యన్ ఫైటర్‌జెట్లు ఇప్పుడు అపకీర్తి మూటగట్టుకుంటున్నాయి. 1971-72 నుంచి ఇప్పటి వరకు 400 మిగ్-21 ఫైటర్ జెట్లు కూలిపోయినట్లు కూడా తెలిసింది. ఈ ప్రమాదాల్లో 200 మందికిపైగా పైలట్లు, దాదాపు 50 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారత వాయుసేనలో మిగ్-21 విమానాలు ఎక్కువగా ఉన్నాయి. వాటితోనే గస్తీ, శిక్షణ నిర్వహిస్తుండడంతో మిగ్-21లే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయన్నది నిపుణుల విశ్లేషణ.

# బంగారు గనిలో అగ్ని ప్రమాదం.. 27 మంది మృతి



లిమా, మే 8: దక్షిణ అమెరికా దేశమైన పేరులో ఘోరం జరిగింది. బంగారు గనిలో అగ్నిప్రమాదం సంభవించడంతో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. వారంతా నైట్ షిఫ్ట్‌లో ఉన్నారని అధికారులు తెలిపారు. అరిక్విపా నగరానికి సమీపంలోని గనిలో అగ్ని ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ప్రాథమిక సమాచారం మేరకు షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడుసంభవించడంతో మంటలు వ్యాపించాయని తెలిపింది. ఘటన సమయంలో గని కార్మికులందరూ 100 మీటర్ల లోతులో పనులు చేస్తున్నారని పేర్కొంది. వారిలో 27 మంది దుర్మరణం పాలయ్యారని, 175 మందిని సురక్షితంగా తరలించామని మైనింగ్ సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా రోదనలతో మిన్నంటింది. తమ వారు ప్రాణాలతో తిరిగిరావాలని బాధితుల కుటుంబ సభ్యులు ప్రార్థనలు చేస్తున్నారు. ఎక్కడున్నావ్ డార్లింగ్? అంటూ ఓ మహిళ భర్త కోసం రోదించిన తీరు అక్కడున్న వారిని కలచివేసింది. సహాయచర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఇటీవలి కాలంలో ఎన్నడూ ఈ స్థాయి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

# భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ఏడుగురు రోహింగ్యాల అరెస్టు

లక్నో, మే 8: నలుగురు మహిళలు సహా ఏడుగురు రోహింగ్యాలను కాన్పూర్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉగ్రవాద వ్యతిరేక స్క్వాడ్ (ఎటిఎస్) అరెస్టు చేసింది. వీరంతా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని ఎటిఎస్ తెలిపింది. వీరంతా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన భారత్‌కు చెందిన ఓ మధ్యవర్తిని కూడా అదుపులోకి తీసుకున్నారని సోమవారం ఇక్కడ అధికారిక ప్రకటన పేర్కొన్నారు. తప్పుడు పత్రాలతో త్రిపుర సరిహద్దుల గుండా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి కొంతమంది ప్రవేశిస్తున్నారని అందిన సమాచారం మేరకు స్పందించిన ఎటిఎస్ బృందం అక్కడికి చేరుకుని నలుగురు మహిళలుసహా ఏడుగురు రోహింగ్యాలను, భారత్‌కు చెందిన బ్రోకర్‌ను ఈ నెల 6న కాన్పూర్‌లోని ఝూకర్‌కటి బస్‌స్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

# ఉక్రెయిన్‌పై ప్రయోగించిన 35 రష్యా డ్రోన్లు కూల్చివేత



క్యీవ్, మే 8: ఉక్రెయిన్‌పై దండయాత్రకొనసాగిస్తున్న రష్యా రాత్రివేళల్లో చేస్తున్న దాడులనుసైతం ఉక్రెయిన్ వైమానికదళాలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. రష్యా యుప్రయోగించిన 35 డ్రోన్లను తమ వైమానికదళాలు సమర్థవంతంగా కూల్చివేసినట్లు ఉక్రెయిన్‌ప్రకటించింది. అయితే ఈ దాడుల్లో క్రెమ్లిన్ దళాలు నలుగురు పౌరులను హతమార్చాయని ఉక్రెయిన్ ఆరోపించింది. రెడ్‌స్క్వేర్‌లో సంస్మరణ వేడుకలు జరుగుతున్న సందర్భంగా మాస్కోరక్షణరంగం భద్రతను మరింత కట్టుదిట్టంచేసింది. రెండోప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీని ఓడించిన సందర్భాన్ని రెడ్‌స్క్వేర్‌లో ప్రతిఏటా సోవియట్ సేనలునిర్వహిస్తాయి. సుమారు 21 రష్యా నగరాల్లో మిలిటరీ పేరేడ్‌లు నిలిపివేసింది. విక్టరీడే వేడుకలను భద్రత దృష్ట్యా నిలిపివేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖప్రకటించింది. తొమ్మిదవ తేదీ జరిగే విక్టరీ పెరేడ్‌ను చరిత్రలో మొట్టమొదటిసారి నిలిపివేస్తున్నట్లు రక్షణ అధికారులు ప్రకటించారు. మాస్కో, సెయింట్ పీటర్స్ బర్గ్ వంటి పెద్దనగరాలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. నదులు, కాలువలతో ఉత్తరవెనిస్‌నగరంగా సెయింట్ పీటర్స్ బర్గ్‌ను పిలుచుకుంటారు. అలాగే జెట్‌స్కీలను కూడా పదవ తేదీవరకూ నిషేధించారు. రష్యా ఇరాన్ తయారీ డ్రోన్లను ఉక్రెయిన్‌నగరాలపై ప్రయోగిస్తోంది. మొత్తం ఉత్తర,దక్షిణ, తూర్పు ఉక్రెయిన్‌నగరాలపై 127 సార్లురపయోగించింది. క్రెమ్లిన్ దళాలు ట్యాంకులు, డ్రోన్లు,మ ఓర్టార్లు, యుద్ధవిమానాలు, బహుళ రాకెట్ లాంచర్లు, భూమినుంచి గాలిలోకి పంపించే క్షిపణులను ఉక్రెయిన్‌పైకి ప్రయోగిస్తున్నట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంలోకి సుదూర లక్ష్యాలు ఛేదించే బాంబర్లను ప్రయోగిస్తోంది. వీటితోపాటు ఆరు రష్యా రాకెట్లను కూడాప్రయోగించింది. డోనెట్స్క్ ప్రాంతీయ గవర్నర్ పెట్రో కిరిలెన్కో మాట్లాడుతూ సహజంగానే మే 9వ తేదీ ఉక్రెయిన్‌లో బ్యాంకులకుశెలవుగా ఉంటుందని, ఈసారి యద్ధం కారణంగా ఇవ్వడంలేదని ప్రకటించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడువోలోదిమిర్ జెలెన్‌స్కీ మాట్లాడుతూ జర్మనీ నాజీతత్వంపై విజయానికి గుర్తుగా మే ఎనిమిదవ తేదీ, యూరోప్‌డే సందర్భంగా మే 9వ తేదీలను నిర్వహించుకోవాలని ప్రకటించారు.

# ఉజ్బెకిస్తాన్ అధ్యక్షపదవికి ముందస్తు ఎన్నికలు!



తాష్కెంట్, మే 8: ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయేవ్ అధ్యక్ష ఎన్నికలను ముందస్తుగానే నిర్వహించేందుకునిర్ణయించారు. అయితే ఎలాంటి మందస్తు ఎన్నికల తేదీలను మాత్రం ప్రకటించలేదు. గతనెల 30వ తేదీనిర్వహించిన దేశవ్యాప్త రిఫరెండమ్‌లో ఉజ్బెక్ ఓటర్లు రాజ్యాంగ సవరణలకు ఆమోదం తెలిపారు. దీన్నిబట్టి చూస్తే ప్రస్తుత అధ్యక్షుడు మరో రెండు పర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగేందుకు సానుకూల సూచనలు కనిపిస్తున్నాయి. మధ్య ఆసియా దేశాల్లో ఆయనకు ప్రతిపక్షంగా ఎలాంటి సీనియర్‌నేతలు లేకపోవడం ఆయనకు కలిసొచ్చింది. 35 మిలియన్ల జనాభా ఉన్న ఉజ్బెకిస్తాన్‌లో ప్రస్తుత అధ్యక్షుడికి పోటీగా ఎవ్వరూ ముందుకురాలేదు. స్వదేశంలోను విదేశాల్లో కూడా ఆయన పాలన తీరుకు ప్రశంసలు లభిస్తున్నాయి. మాజీ సోవియట్ రిపబ్లిక్‌ను సరళీకృతం చేయడంలోను, విదేశీ వాణిజ్యం, పెట్టుబడులకు ఆర్థికవ్యవస్థను సరళీకృతం చేయడం కూడా మిర్జియోయేవ్‌కు మంచి పేరుతెచ్చింది. ఆయనకు మరో రెండు సార్లు ఏడేళ్లచొప్పున పదవిలో కొనసాగేందుకు రాజ్యాంగ సవరణలకు రిఫరెండమ్‌లో సానుకూలంగా అభిప్రాయాలు వచ్చినాకూడా తనంత తానుగా తాజా ఓటర్ల తీర్పును కోరుకుంటున్నారు.ప్రస్తుతం తన ఏడేళ్లపదవీకాలంలో కేవలంరేండేళ్లు మాత్రమే పూర్తి చేసుకున్నారు.ప్రస్తుత అధ్యక్షభవనం వివరాలప్రకారం మిర్జియోయేవ్ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో ఓటింగ్ వచ్చే జులై 9వ తేదీ నిర్వహిస్తారని వెల్లడి అయింది.

# కేరళలో పడవ ప్రమాదం, 22 మంది మృతి, మరో ఏడుగురి పరిస్థితి విషమం

## మృతుల కుటుంబాలకురూ.10 లక్షల పరిహారం



తిరువనంతపురం, మే 8: కేరళలోజరిగిన పడవ ప్రమాదంపై ముఖ్యమంత్రి జ్యుడిషియల్ విచారణకు ఆదేశించారు. మలప్పురం పడవ ప్రమాదంలో మృతుల సంఖ్య 22కి పెరిగింది. మరికొందరు విషమపరిస్థితుల్లో ఉన్నట్లు అధికారులు తెలి పారు. ఒక టూరిస్టు పడవ 30మందికిపైగా ప్రయాణీకులతో నదిలోకి వెళ్లడంతో కేరళలోని మలప్పురంలో మునిగిపోయింది. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించడంవల్లనే ఈప్రమాదానికి కారణం అయిందని అధికారులుసైతం చెపుతు న్నారు. రక్షణ చర్యలు ముగిసిన తర్వాత ఈ సంఘటనపై దర్యాప్తునుప్రారం బిస్తామని పోలీసులు తెలిపారు. ప్రాథమికంగా ఎక్కువమందిని పడవలోనికి రానీయడమేనని అయితే మరింతగా లోతైన దర్యాప్తు చేస్తామన్నారు. పడవ యజమాని నాజర్‌ప్రస్తుతం పరారీలో ఉన్నాడని,ఆతని కోసం గాలిస్తున్నట్లు మలప్పురం పోలీస్ అధికారులు తెలిపారు. తానూర్‌లోని తూవల్ తీరమ్ బీచ్‌వద్దరాత్రి ఏడుగంటలకు ఈప్రమాదం సంభవించింది. సుమారుగా 30 మంది ఈ పడవ ప్రమా దంలో చిక్కుకున్నారు. మరికొందరుఆందోళనకర పరిస్థితుల్లో కొనసాగుతున్నారు. ప్రమాదసమయంలో ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది రక్షణచర్యలుచేపట్టారు. ముఖ్యమంత్రి పిన రయి విజయన్ తాలూకా ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారు. తిరురంగాడి, మలప్పురం ఆసుపత్రు ల్లోని బాధితులందరినీ ప్రమాద వివరాలను అడిగితెలుసుకున్నారు. చేపలుపట్టే పడవను టూరిస్టు సేవలకువినియోగించే విధంగా మార్చారని పడవ యజమానిపై ఫిర్యాదులు వచ్చాయి.ఎలాంటి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా ఈ పడవను నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా ప్రమాదంలో మృతుల కుటుంబాలకు పదిలక్షలరూపాయల చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు ముఖ్యమంత్రి విజయన్ వెల్లడించారు. అంతేకాకుండా ప్రమాదంపై జ్యుడిషియల్ విచారణకు సైతం ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

# జైలులోకి 4 కత్తులు ఎలా వచ్చాయి?

## టిల్లు హత్యను సిబ్బంది ఎందుకు అడ్డుకోలేదు?: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ, మే 8: దేశ రాజధాని ఢిల్లీలోని తీహార్ జైలులో గ్యాంగ్‌స్టర్ టిల్లు తాజ్‌పురియా హత్యోదంతం కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు వేసిన ప్రశ్నలకు జైలు అధికారులు తెల్లమొహం వేశారు. దాడిని అడ్డుకునేందుకు జైలు సిబ్బంది ఎందుకు ప్రయత్నించలేదని, జైలులోకి నాలుగు కత్తులు ఎలా వచ్చాయని ప్రశ్నల వర్షం కురిపించింది. తీహార్ జైలులో మే 2న టిల్లు తాజ్‌పురియాను తోటి ఖైదీలతో కలిసి మరో గ్యాంగ్‌స్టర్ గోగి అనుచరులు దారుణంగా పొడిచి చంపారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సిసిటివి కెమెరాల్లో రికార్డు కాగా..ఆ వీడియోలిపుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దాడిలో తీవ్రంగా గాయపడిన టిల్లును జైలు సిబ్బంది తీసుకువస్తుండగా..నిందితులు మరోసారి దాడి చేశారు. ఆ సమయంలో సిబ్బంది వారిని అడ్డుకోకపోవడం ఆ వీడియోల్లో కనిపించింది. దాంతో, జైలు సిబ్బందిపై విమర్శలొచ్చాయి. 2021 డిసెంబర్‌లో గ్యాంగ్‌స్టర్ జితేందర్‌మాన్ అలియాస్ గోగిని రోహిణి కోర్టులో హత్యగావించిన ఉదంతం వెనుక టిల్లు హస్తం ఉన్నదన్న ఆరోపణలున్నాయి. దాంతో,గోగి ముఠాకు చెందినవారు ప్రతీకారంతోనే తీహార్ జైలులోని టిల్లును హత్య చేశారని చెబుతున్నారు. ఈ హత్య జరిగిన తీరును ప్రశ్నిస్తూ టిల్లు తండ్రి, సోదరుడు హైకోర్టును ఆశ్రయించారు. ఘటనపై సిబిఐతో దర్యాప్తు చేయించాలని కోరారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు..జైలు అధికారులు, సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేసింది. 'సిసిటివి దృశ్యాలను మేం పరిశీలించాం.ఆ వీడియో జైలులోనిదే అయితే..దాడిని అడ్డుకునేందుకు పోలీసులు ఎందుకు ప్రయత్నించలేదు..? హత్య జరగకుండా ఎందుకు చర్యలు తీసు కోలేదు..? ఇలాంటి ప్రవర్తన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు' అని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది.జైలులోకి నాలుగు కత్తులు ఎక్కడి నుంచి వచ్చాయని హైకోర్టు ప్రశ్నించింది. దానిపై అఫిడవిట్ సమర్పించాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను మే 25కు వాయిదా వేసింది. ఆరోజున జైలు సూపరింటెండెంట్ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది. టిల్లు తండ్రి, సోదరునికి భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. టిల్లు హత్య విషయంలో పోలీసులపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దాంతో, అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. హత్య సమయంలో తీహార్ జైలులో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు తమిళనాడు స్పెషల్ పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1838, మృతులు 11

## దేశంలో మొత్తం బాధితులు 4,49,71,469

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1838 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,71,469కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,14,599మంది కోలుకోగా 25,178మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,692చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,519కి చేరగా,80,17,354మంది వరకు కోలుకున్నారు.1,48,537మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,641కి చేరింది.అందులో 68,22,429మంది కోలుకున్నారు. 71,872మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,263కి చేరింది.అందులో 40,46,242మంది కోలుకున్నారు. 40,351మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య36,09,841కి చేరింది. అందులో 35,70,547మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

# పసిబిడ్డను రూ.3లక్షలకు అమ్మిన తల్లి అరెస్ట్

తిరువనంతపురం, మే 8: ఓ కన్నతల్లి తన నాలుగు రోజుల పసిబిడ్డను రూ.3 లక్షలకు అమ్మేసిన ఉదంతం కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. తిరువనంతపురంలోని కంజిరామ్‌కులం ప్రాంతానికి చెందిన 36 యేళ్ల మహిళ ఏప్రిల్ మొదటివారంలో ఓ ఆడపిల్లకు జన్మనిచ్చింది. నాలుగురోజుల తర్వాత అదే నగరంలోని పిల్లలులేని దంపతులకు రూ.3 లక్షలకు అమ్మేసింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో పసికందును అమ్మిన తల్లిని గుర్తించి అరెస్ట్ చేశారు. పసిబిడ్డను కొనుగోలు చేసిన దంపతుల నుంచి స్వాధీనం చేసుకొని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తాను పసిబిడ్డను అమ్ముకున్నానని నిందితురాలు చెబుతోంది. ఈ కేసులో దర్యాప్తు జరుపుతున్న పోలీసులు..అటు కొనుగోలు చేసిన దంపతులను కూడా నిందితులుగా చేర్చి ప్రశ్నిస్తున్నారు.

# అరబ్‌లీగ్‌లో సిరియా ప్రాతినిధ్యం పునరుద్ధరణ

## వచ్చే సౌదీ సమావేశానికి సిరియా అధ్యక్షుడు అసద్ రాక

కైరో, మే 8: అరబ్‌దేశాలకూటమి సిరియాను మళ్లీ అరబ్ కూటమిలోకి చేర్చుకునేందుకు ఆమోదం తెలిపాయి. ఇందుకు సంబంధించి ఈజిప్టురాజధాని కైరోలో జరిగిన కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ కూడా 12 ఏళ్ల తర్వాత సిరియాను మళ్లీ అరబ్‌లీగ్‌లో చేర్చుకోవాలని నిర్ణయించాయి. 2011లో మొత్తం 22 దేశాల అరబ్‌లీగ్‌నుంచి సిరియాను బహిష్కరించారు. సుదీర్ఘకాలం పాటుజరిగిన పౌరయుద్ధం కారణంగా ఆదేశం ఇపుడు సమస్యల వలయంలో చిక్కుకుని సంక్షోభంలో అంతమొందుతోందనిలీగ్ భావించింది. ఇపుడు ఈప్రాంతం సంబంధాలను సాధా రణ స్థాయికి తెస్తోంది. సిరియాను ఏకాకిని చేయాలన్న అరబ్‌దేశాల యోచననుంచి బయటకు వస్తున్నాయి. సిరియాను కూడా తమ కూటమిలోచేర్చుకునేందుకు సంఘీభావం ప్రకటించాయి. సిరియాలో అంతర్యుద్ధం ముగిసి ప్రభుత్వం పునరుద్ధరణకు వస్తున్నందున అరబ్‌లీగ్‌లోచేర్చుకోవడమే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సౌదీ అరేబియాలో జరిగే తదుపరి సదస్సులో ఈజిప్టును కూటమిలోకి చేర్చుకునే అవకాశం ఉంది. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ ఈమేరకు ప్రాతినిధ్యం వహించవచ్చని అంచనా. గడచిన దశాబ్దకాలంగానే అధ్యక్షుడిపై యుద్ధనేరాలకు పాల్పడుతున్నట్లు అభియోగాలున్నాయి. స్వదేశ పౌరులపైనే నేరాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఇపుడు సిరియా పునరావాసంకింద పునర్నిర్మాణప్రాజెక్టుల్లో బిలియన్ల డాలర్లను వినియోగించే అవకాశం ఉంది. ఇపుడు సిరియా సమైక్యత, భద్రత, స్థిరత్వం అరబ్ గుర్తింపుకోసం అరబ్ పొరుగుదేశాలన్నింటినీ కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు సౌదీ విదేశాంగ మంత్రిత్వశాఖ తన అధికారిక ట్విట్టర్‌లో ప్రకటించింది. అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ అహ్మద్ అబౌల్ ఘేత్ మాట్లాడుతూ వచ్చే 19వ తేదీ జరిగే సదస్సులో సిరియా అధ్యక్షుడు అసద్‌ను పాల్గొనేందుకు ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు.సిరియాను చేర్చుకున్నంతమాత్రాన ఆదేశం అంతర్గత సంక్షోభం ముగిసిపోలేదని, అయితే మొట్టమొదటిసారి 12 ఏళ్ల తర్వాత సిరియాలో నెలకొన్న అన్ని సమస్యలను చర్చించేందుకు ఈ సభ్యత్వం ఆస్కారం కలిగిస్తోందన్నారు. సిరియాతో ఇతర అరబ్‌దేశాలన్నీ కూడా సాధారణస్థాయి సంబంధాలుకొన సాగిస్తాయని చెప్పారు. గతనెల 14వ తేదీ జెడ్డాలోజరిగిన సమావేశంలో గల్ఫ్‌మండలి సభ్యదేశాల ప్రకటనలను పరిశీలించారు. అలాగే ఈనెల 1వ తేదీ సిరియా అంశంపైనే అమ్మన్‌లో జరిగిన సమావేశంలోనూ చర్చలు జరిపారు. ఇందుకు సంబంధించి జోర్డాన్, సౌదీ అరేబియా, ఇరాక్, లెబనాన్, ఈజిప్టు దేశాలతో ఒక మినిస్టీరియల్‌కమిటీని నియమించింది. అమ్మన్ డిక్లరేషన్ అమలుకు ఈ కమిటీ పర్యవేక్షణ చేస్తుంది. 2010లో మాత్రమే సిరియా అధ్యక్షుడు అరబ్‌లీగ్ సదస్సుకు హాజరయ్యారు. 2013లో ప్రతిపక్షనేతలందరూ దోహాలోజరిగిన సదస్సులో పాల్గొన్నారు. అన్ని అండ్డంకులను అధిగమించి ఇపుడు సిరియా గల్ఫ్ లీగ్‌లో చేరేందుకు సన్నద్ధం అవుతోంది.



# మైసూరు దసరా ఉత్సవాల గజరాజు గోపాలస్వామి మృతి

## మరో ఏనుగుతో ఘర్షణపడి చికిత్సపొందుతూ కన్నుమూత



మైసూరు, మే 8: మైసూరు దసరా ఉత్సవాల్లో ప్రతి ఏటా పాల్గొనే గజరాజు గోపాలస్వామి మృతిచెందినట్లు కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై వెల్లడించారు. బుధవారంమైసూరు సమీపంలోని హన్సూరు అటవీక్షేత్రంలో తోటి ఏనుగుతో జరిగిన కొట్లాటలో గజరాజు గోపాలస్వామి గాయాల పాలయి మృతిచెందినట్లు అధికారులుప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కలిగిన దసరా ఉత్సవాల్లో జంబో సవారి ప్రదర్శనలో ఈ గజరాజు గోపాలస్వామి పాల్గొంటూ వస్తోంది. గోపాలస్వామికి ముందురోజే మరో క్రూర ఏనుగునుంచి తీవ్ర గాయాలు అయినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ రెండు ఏనుగులను వేరుచేసేందుకు కేర్‌టేకర్లు కృషిచేసినా రెండింటిమధ్య మరింత తీవ్రస్థాయిలో గర్షణ జరిగిందని, తీవ్రగాయాలపాలయిన గోపాలస్వామికి చికిత్స జరిపినా ఫలితం లేకపోయిందని కన్నుమూసిందని అధికా రులు తెలిపారు. అనేక చోట్ల జరిగిన గాయాలకారణంగా రక్తస్రావం ఎక్కువ జరిగింది. 39 ఏళ్ల గజరాజు మైసూరు దసరా ఉత్సవాల్లోనే ఎక్కువ పాల్గొంటున్నది. 2009లో కర్ణాటకలోని హాసన్ జిల్లాలో ఉన్న హేతూరు అటవీప్రాంతంనుంచి గజరాజు గోపాలస్వామిని తీసుకువచ్చారు. కొడగుజిల్లాలోని మట్టిగోడు స్థావరంలోనే ఈ గజరాజును ఉంచి సంరక్షిస్తున్నారు. కాగా మైసూరు గజరాజు గోపాలస్వామి కన్నుమూతపై ప్రధాని నరేంద్రమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకూడా గజరాజు మృతికి నివాళులర్పించారు.

# ప్రపంచదేశాల్లో 68.78 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.71 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, మే 8: ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ పడగవిప్పుతోంది. శీతల దేశాల్లో ఈ వాతావరణం మరింతగా పెరుగుతోంది. ద్వీపకల్పదేశాలు, వ్యాక్సినేషన్ సక్రమంగా కొనసాగని దేశాల్లో అయితే వైరస్ పంజా విసురుతోంది. ప్రపంచదేశాల్లో సోమవారానికి 68.78 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 68.71 లక్షలమందిచనిపోయారు. మరో 39,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 66.02 కోట్లకుపగైఆ ఉంటే మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 6360 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.48 కోట్లకుపైగా ఉంటే మరో 20.99 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వాటిలో 16.30 లక్షలమరణాలు నమోదయ్యాయి. మరో 6395 మందిరోగులపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.68 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,595 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ ఆసుప్రతుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశా లోనే మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,94,982 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మంది చనిపోయారు.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,893 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,37,502 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## డబ్ల్యుటిసి ఫైనల్‌కు రాహుల్ ఔట్ ఇషాన్ ఇన్..!

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా వచ్చే జూన్ ఏడవ తేదీనుంచి ఆస్ట్రేలియాలో ప్రారంభం అవుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి భారత్ జట్టులో మార్పులు చేసారు. గాయపడిన ఓపెనర్ కెఎల్ రాహుల్ స్థానంలో యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్‌ని జట్టులోకి ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్ 2023లో ఆడుతూ కెఎల్‌రాహుల్ గాయపడ్డాడు. దాంతో ఇప్పటికే ఐపిఎల్ జట్టు లక్నోసూపర్‌జెయింట్స్‌ని కెఎల్‌రాహుల్ వీడగా ఆతనిస్థానంలో కరుణ్‌నాయర్‌ని తీసుకున్నారు. ఇక తుదివిడత జట్టులో కెప్టెన్‌గా రాహుల్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్య రహానె, ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉంటారు. స్టాండ్‌బైగా రుతురాజ్‌గైక్వాడ్, ముకేష్‌కుమార్, సూర్యకుమార్‌యాదవ్‌లను ఎంపికచేసారు.

## ధోనీ కెప్టెన్సీ ఉంటే ఆర్సీబీకి టైటిల్

### పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్



**ముంబయి:** ఐపిఎల్ చరిత్రలో అత్యధిక టైటిళ్లను సాధించిన జట్టుగా ముంబయి ఇండియన్స్ పేరిట రికార్డు ఉంది. కెప్టెన్ రోహిత్ సారథ్యంలోనే ఐదు కప్‌లను ముంబయి గెలిచింది. తర్వాత ఎంఎస్‌ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు టైటిళ్లను గెలిచింది. స్టార్లతోకూడిన ఆర్సీబీ జట్టుమాత్రం ఒక్కసారి కూడా కప్ గెలవలేదు. మూడుసార్లు ఫైనల్‌కు చేరినా టైటిల్‌మాత్రం సాధించలేదు. అనిల్‌కుంబ్లే 2009, డానియల్ వెటోరి 2011, విరాట్‌కోహ్లీ 2016 సారథ్యంలో బెంగళూరు ఫైనల్‌కువెళ్లింది. ప్రస్తుత సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. ఈక్రమంలో ఆర్సీబీ టైటిల్‌గెలవలేక పోవడంపై పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్ తీవ్ర వ్యాఖ్యలుచేసాడు. ఆర్సీబీ కూడా మూడు ఐపిఎల్ టైటిళ్లను గెలిచేది. ఎంఎస్‌ధోనీ వారికి కెప్టెన్‌గా ఉండి ఉంటే అది సాధ్యం అయ్యేది. ఇప్పటివరకూ బెంగళూరు ఒక్కటీ గెలవేలుద. అయినా ఫ్యాన్స్‌నుంచి భారీ మద్దతు వస్తోంది. టాప్ ప్లేయర్లు ఆజట్టుసొంతం. విరాట్‌వంటి స్టార్‌ప్లేయర్‌ఉన్నా దురదృష్టవశాత్తూ విజేతగా నిలవలేకపోతోంది. అదే ధోనీ ఆర్సీబీ కెప్టెన్ అయి ఉంటే ఆమూడు టైటిళ్లను గెలిచేది. జట్టుకు కెప్టెన్‌గా ఉండటం ధోనీకి అలవాటుగా మారిపోయింది. విరాట్‌కూడా ఇదేబాటలో ఉన్నా ధోనీ మాయమాత్రంప్రత్యేకం అన్నాడు. ఆతడి మదిలో మ్యాచ్‌కు సంబంధించినన రపణాళికలు సిద్ధంగా ఉంటాయని, బయటకు కూల్‌గా కనిపించినా దోనీ ప్లాన్ మాత్రం జరుపుతూనే ఉంటాడని వెల్లడించాడు. విరాట్‌కూడా ఆటగాళ్లనుప్రోత్సహిస్తాడని, ధోనీ కూడా కూల్‌గా సహచరల్లో విశ్వాసం నింపుతాడన్నాడు.




## ఐసిసి ఫస్ట్‌ర్యాంక్ 48 గంటల్లో ఆవిరి!

**కరాచి:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తొలిసారి నిలిచిన పాకిస్థాన్‌కు ఆ ఆనందం 48 గంటల్లోనే ఆవిరి అయిపోయింది. రెండు రోజులకే మూడోస్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి వన్డేలో ఓడిన పాక్ తొలతిస్థానాన్ని ఆస్ట్రేలియాకు కోల్పోయింది. కివీస్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను 4:1 తేడాతో గెలిచినా చివరి మ్యాచ్‌లో ఓడిపోవడంతో పాకిస్థాన్ టాప్ పొజిషన్‌నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌తోజరిగిన నాలుగో వన్డేలో 102 పరుగులు తేడాతో గెలిచిన పాక్ డెసిమల్స్‌తేడాతో భారత్, ఆస్ట్రేలియా జట్లను వెనక్కినెట్టి ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానానికి వచ్చింది. పాకిస్థాన్ వన్డేల్లో నంబర్‌వన్‌జట్టుగా నిలవడం ఇదేతొలిసారికావడంతో పాక్ ఫ్యాన్స్ సంతోషించారు. అదేసమయంలో బాబర్ ఆజమ్ 97 ఇన్నింగ్స్‌లో వన్డేల్లో వేగంగా ఐదువేల పరుగుల మైలురాయిని చేరుకున్న క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. చివరి వన్డేలో న్యూజిలాండ్ 47 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. దీనితో పాక్ మూడోస్థానానికి పడిపోయింది. 113 పాయింట్లతో ఆసీస్ తొలిస్థానంలో ఉంటే 113 పాయింట్లతోనే భారతక్ష్ రెండోస్థానంలోనిలిచింది. 112పాయింట్లతో పాక్ తర్వాతస్థానంలోనిలిచింది. పాక్‌చేతిలో వన్డేసిరీస్‌లో ఓడిన న్యూజిలాండ్ పాయింట్లపట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్‌పై అద్భుతంగా ఆడినట్లు చెప్పిన బాబర్ ముగింపు మాత్రం తాము కోరుకున్న విధంగా లేదన్నాడు. చివరివన్డేలో తాము టాపర్డర్ ఆకట్టుకోలేకపోయిందన్నాడు. ఆఘా, ఇఫ్తికర్‌మంచి భాగస్వామ్యం ఇచ్చినా గెలవలేకపోయామన్నాడు.

## లక్నో జట్టుకు పేసర్ మార్క్‌వుడ్ దూరం!




**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు మరో షాక్ తగిలింది. తొడ కండరాల గాయంతో కెప్టెన్ రాహుల్ సీజన్ మొత్తానికి దూరం కాగా తాజాగా స్టార్ పేసర్ మార్క్‌వుడ్ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. తన సతీమణి సారా లోన్స్‌డేల్ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో ఈ ఇంగ్లండ్‌పేసర్ స్వదేశానికి వెళుతున్నాడు. ఈ అంశాన్ని ఆతడే స్వయంగా లక్నో సూపర్ జెయింట్‌సన మీడియా ప్రతినిధికి వెల్లడించాడు. ఈ విడియోను లక్నో యాజమాన్యం ట్విట్టర్ వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే మార్క్‌వుడ్ మేనేజ్‌మెంట్‌కు సైతం తెలిపాడు. రెండో బిడ్డ న్మించిన తర్వాత వెళ్లిపోతానని కూడా చెప్పాడు. మళ్లీ వస్తాడా రాడా అనేదానిపై స్పష్టత లేదు. ఆతడు చెప్పినమాటలు వింటేమాత్రం మళ్లీ వచ్చే ఛాన్స్‌లేదు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌లు ఆడిన మార్క్‌వుడ్ 11 వికెట్లతో జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. నాభార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అందుకే స్వదేశానికి వెళ్లాలనుకుంటున్నా. మళ్లీకచ్చితంగా రావడానికి ప్రయత్నిస్తా. నన్ను క్షమించండి ఈసీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు మాత్రమే ఆడాను. ఆడిన మ్యాచ్‌ల్లో వికెట్లుకూడా తీసాను అని చెప్పాడు. లక్నో ఫ్రాంచైజీలోభాగం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపాడు. గాయాల బెడదతో సతమతం అవుతున్న లక్నోకు మార్క్‌వుడ్ దూరం కావడం కోలుకోలేని షాక్. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన లక్నోన ఐదుమ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించి పాయింట్లపట్టికలో మూడో స్థానంలోకొనసాగుతోంది. చివరిమూడుమ్యాచ్‌లకు మూడు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు విజయాలుసాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.





## స్పైడర్‌మ్యాన్ మూవీకి గిల్ డబ్బింగ్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అదరగొడుతున్న టీమిండియా యువ ఓపెనర్ శుభమన్‌గిల్ కొత్త ఛాన్స్ కొట్టేస్తున్నాడు. మాలివుడ్‌మూవీ స్ప్వాదర్ మ్యాన్ ఎక్రాస్‌ది స్పైడర్‌వెర్స్‌కు శుభమన్ గిల్ డబ్బింగ్ చెపుతున్నాడు. గిల్ హిందీతోపాటు పంజాబీ వెర్షన్‌లకు తన వాయిస్‌ను ఇస్తాడు. ఈ సమాచారం మూవీమేకర్స్ సోమవారం వెల్లడించారు. ఈ యానిమేషన్‌చిత్రాన్ని సోని పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా దేశవ్యాప్తంగా జూన్‌రెండున విడుదల చేయనుంది.


ఈ మూవీ పది భాషల్లో రిలీజ్‌కానుంది. కాగా పవిత్ర ప్రభాకర్ అలియాస్ ఇండియన్‌స్పైడర్‌మ్యాన్ అనే క్యారెక్టర్‌నేపథ్యంలో ఇండియన్ వెర్షన్‌మూవీ సాగుతుంది. హిందీ, పంజాబీ భాషల్లో ఇండియన్ స్పైడర్‌మ్యాన్ చిత్రానికి వాయిస్ అందించడం చాలా సంతోషంగా ఉందని గిల్ అన్నాడు. ఈ సినిమా విడుదలకోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లుచెప్పాడు. మంచి ఫామ్‌లో ఉన్న గిల్ గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన గిల్ నాలుగు అర్థసెంచరీలతో 469 పరుగులుచేసాడు.

## గిల్ మరింత దూకుడు పెంచాల్సిందే: సెహ్వాగ్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెలరేగుతున్న శుభమన్‌గిల్ ఇదే ఫామ్‌తో కొనసాగాలని, అన్ని ఫార్మాట్లలోను గిల్ ఫామ్‌లో ఉన్నా ఇంకా మెరుగ్గా పరుగులుచేయాలని మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సూచించారు. ఒకవేళ నేనే గిల్‌ను అయితే మాత్రం ఇలాంటి ప్రదర్శనతో తృప్తిపడనని, మంచి ఫామ్‌లో ఉండి పరుగుల సంఖ్యను ఇంకా పెంచుకో డానికి కృషిచేస్తానన్నాడు. ఇపుడు గిల్ విషయంలో మాత్రం పెద్దగ ఆమెరుగుదల లేనట్లుంది. షాట్లు అద్భుతంగా పడుతున్నప్పటికీ ఇంకాస్త దూకుడు ప్రదర్శించాలని, లీగ్‌దశలో చివరి మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు చేయాలని, ఈసీజన్‌లో ఆతడినుంచి సెంచరీవస్తుందని ఆశిస్తున్నట్లు సెహ్వాగ్ పేర్కొన్నాడు. చివరివరకూ మరింత దూకుడుతో ఆడాలని, మరిన్ని పరుగులుచేయాలన్నాడు. సీజన్‌ముగిసేసరికి కనీసం 600 నుంచి 700 పరుగులుచేయాలన్నాడు. లక్నో సూపర్‌ఝెయింట్స్‌పై సూపర్ ఇన్నింగ్స్ ఆడిన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌శుభ్‌మన్‌గిల్ 94 పరుగులతో సెంచరీ మిస్‌చేసుకున్నాడు. గుజరాత్ తరపున అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో గిల్ తొలిస్థానంలో ఉన్నాడు. 469 పరుగులుచేసాడు. ఆతడికి చాలాదూరంలో హార్ధిక్ పాండ్యా 277 పరుగులతో రెండోస్థానంలో నిలిచాడు.

## ఇన్వెస్టర్లకు చాట్‌జిపిటి కాసుల పంట..




**ముంబై, మే 8:** సాధారణంగా పెట్టుబడులు పెట్టే వారు తమ సొంత పరిజ్ఞానంతో లేదా కొందరు అందించే సూచనలతో ట్రేడింగ్ చేస్తుంటారు. మరికొందరు రిస్క్ తీసుకోలేక మ్యాచువల్ ఫండ్ స్కీమ్‌లలో పెట్టుబడులు పెడుతుంటారు. కానీ ఇప్పుడు ఏఐ ట్రెండ్ ఇందులో సంచలనాలను సృష్టిస్తోంది. పర్సనల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. స్టాక్ పికింగ్‌లో కొంతమంది ప్రముఖ ఇన్వెస్టర్లను ఫాలో అవటం కంటే చాట్‌బాట్ మెరుగైన సలహాలు ఇస్తున్నట్లు కూడా నివేదికలు చెబుతున్నాయి. మార్చి 6–ఏప్రిల్ 28 మధ్య ఫైండర్ డాట్‌కామ్ నిర్వహించినప్రయోగంలో చాట్‌జిపిటి ద్వారా ఎంపిక చేయబడిన 38 స్టాక్‌ల డమ్మీ పోర్ట్ ఫోలియో 4.9శాతం రాబడిని అందించింది. ఇది టాప్ 10 మ్యాచువల్ ఫండ్స్ సగటు కంటే చాలా ఎక్కువని తేలింది. చాట్‌జిపిటి రాక ప్రపంచ వ్యాప్తంగా అనేక విషయాల్లో మార్పులకు నాంది పలికింది. తాజాగా ఫండ్ మేనేజర్ సూచించిన స్టాక్‌లనుంచి చాట్‌జిపిటి రూపొందించిన డైవర్సిఫైడ్ పోర్ట్ ఫోలియోతో కూడిన ఫండ్‌లు మెరుగైనరాబడిని ఇచ్చాయని తెలుస్తోంది. ఫండ్ మేనేజర్లు పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించగల ఫండ్‌లను ఎంచుకుంటారు. కానీ ఇప్పుడు చాట్‌జిపిటి ఈ పనిని చాలా బాగా చేస్తోంది. ఏఐ టూల్ చాట్‌జిపిటి సూచించిన కంపెనీలకు తక్కువ రుణ భారం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ టూల్ సదరు కంపెనీల గ్రోత్ హిస్టరీ వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుసోతనంది. చాట్‌జిపిటి సూచించిన కంపెనీలజాబితాలో మైక్రోసాఫ్ట్, నెట్‌ఫ్లిక్స్, వాల్‌మార్ట్ కూడా ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం చాట్‌జిపిటిలో ఈ సేవలు కేవలం పెయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికోసం నెలవారీ రుసుము 20 డాలర్లుగా ఉంది. అయితే ఈ తరహా పెట్టుబడి నిర్ణయాలు ప్రస్తుతం కొత్త కాబట్టి కొంత జాగ్రత్త పాటించాలి.

## భారత కరెన్సీని వినియోగించుకోలేకపోతున్నాం: రష్యా మంత్రి

**న్యూఢిల్లీ, మే 8:** భారత బ్యాంకుల్లో తమ దేశానికి చెందిన వందల కోట్ల రూపాయలు పోగుపడి ఉన్నాయని రష్యా విదేశాంగ మంత్రి సర్గే లవ్రోవ్ అన్నారు. ఆ సొమ్మును తాము వినియోగించలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. ఇటీవల గోవాలో జరిగిన షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'ఇదొకసమస్య. మేం ఆ నగదును వినియోగించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ఆ రూపాయలను మరో కరెన్సీలోకి మార్చాలి. మా భేటీలో ఈ విషయంపై చర్చించాం" అని లవ్రోవ్ తెలిపారు. ఎస్‌సిఒ సమావేశానికిఅనుబంధంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్, లవ్రోవ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో మొదటి 11నెలలు రష్యాకు భారత ఎగుమతులు 11.6శాతం తగ్గి 2.8బిలియన్ల డాలర్లకు చేరాయి. అదే సమయంలో దిగుమతులు 41.56 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఈ మేరకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాలు వెల్లడించింది. ఉక్రెయిన్‌పై దాడి వల్ల పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలతో ఆదాయం కోసం రష్యా తక్కువ ధరకే క్రూడాయిల్‌ను విక్రయిస్తుండడమే ఇందుకు కారణం. దీనిని భారత్ తనకు అనుకూలంగా మార్చుకుంది. దాంతో భారత్ మాస్కోకు అతిపెద్ద చమురు దిగుమతిదారుగా మారిపోయింది. ఏప్రిల్ నెలలో ఇరాక్, సౌదీ అరేబియా దేశాల నుంచి భారత్‌కు అయిన చమురు దిగుమతుల కంటే రష్యా వాటానే ఎక్కువగా ఉంది. ప్రస్తుతం భారత చమురు అవసరాల్లో 36శాతం ఒక్క రష్యానే తీరుస్తోంది. ఏప్రిల్‌లో భారత్ సగటున 4.6 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకోగా, అందులో ఒపెక్ దేశాలు 2.1 మిలియన్ బ్యారెళ్లు ఎగుమతి చేయగా, రష్యా 1.67 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు ఎగుమతి చేసింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఏ దశలోనూ దిగజారలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, బలమైన త్రైమాసిక ఫలితాల వంటి కారణాలు సూచీలను ముందుకు నడిపించాయి. చివరికి సెన్సెక్స్ 709.96 పాయింట్లు పెరిగి 61,764.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 195.40 పాయింట్లు పెరిగి 18,264.40 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఎల్అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు మాత్రమే నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మార్చితో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి కోల్ ఇండియా ప్రకటించిన ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో ఈ కంపెనీ షేర్లు మూడుశాతానికిపైగా నష్టపోయింది. చివరికి 1.83 శాతం క్షీణించి రూ.233.05 వద్ద నిలిచింది. కెనరా బ్యాంకు సోమవారం ఫలితాలను ప్రకటించింది. ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం దాదాపు రెండింతలు పెరిగి రూ.3,174.74కి చేరింది. కంపెనీ షేరు 1.37శాతం పెరిగి 314.20 రూపాయల వద్ద నిలిచింది. పెన్నార్ ఇండస్ట్రీస్‌కు రూ.682 కోట్లు విలువ చేసే ఆర్డర్లు లభించాయి. దీంతో కంపెనీ షేరు సోమవారం 6.08 శాతం పెరిగి 75 రూపాయల వద్ద స్థిరపడింది.

## కేంద్రానికి ఆర్‌బిఐ నుంచి భారీ నగదు బదలీ

**న్యూఢిల్లీ, మే 8:** భారతీయ రిజర్వ్ బ్యాంకు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డివిడెండ్ ఆదాయాన్ని పొందుతుంది. అయితే 2024లో కేంద్రం ఈ మార్గం ద్వారా అధిక ఆదాయాన్ని పొందనుందని తెలుస్తోంది. వివరాలోలకి వెళితే విదేశీ కరెన్సీ ట్రేడింగ్ ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంకు గణనీయమైన లాభాలను ఆర్జించిందని తెలుస్తోంది. అయితే ఇవి పరోక్షంగా భారత ప్రభుత్వానికి మంచి రాబడిని అందించనున్నాయని తెలుస్తోంది. బడ్జెట్ అంచనాల ప్రకారం కేంద్రానికి రూ.48వేల కోట్లు వస్తాయని అంచనా వేశారు. అయితే పెద్ద స్థాయిలో డాలర్ అమ్మకాలు, తక్కువ ప్రొనిజనింగ్ అవసరాల దృష్ట్యా అంచనాలకు మించి డివిడెండ్ చెల్లింపులు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. తాజా పరిస్థితులను చూస్తుంటే రిజర్వ్ బ్యాంకు ఈ సారి కేంద్ర ప్రభుత్వానికి రూ.70 వేల నుంచి రూ.80వేల కోట్ల మధ్య ఉండవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, భారత ఆర్థిక వేత్త గౌరా సేన్‌గుప్తా అంచనా వేశారు. గత సంవత్సరం సెంట్రల్ బ్యాంకు రూ.30,307 కోట్ల మిగులును కేంద్రానికి బదలీ చేసింది. డివిడెండ్లపై అధిక అవుట్ గో సంవత్సరంలో అధిక వడ్డీరేట్లు కారణంగా కూడా ఉండవచ్చు. ఆర్‌బిఐ రివర్స్‌రెపో మోడ్‌లో ఉందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎకనామిస్ట్ మదన్ సబ్నవిస్ తెలిపారు. బాండ్ హోల్డింగ్‌లపై వడ్డీ ఆదాయం, లిక్విడిటీ సర్దుబాటు సౌకర్యం కూడా గణనీయంగా ఎక్కువగా ఉండదని అంచనా. అలాగే సెంట్రల్ బ్యాంకు లోన్స్ అండ్ అడ్వాన్సుల నుంచి వచ్చే వడ్డీ ఆదాయంలో తీవ్ర పెరుగుదలకు దారితీయవచ్చని తెలుస్తోంది.




## కోకాకోలా, పెప్సీలకు సూడాన్ షాక్..

**ముంబై, మే 8:** ప్రపంచ వ్యాప్తంగా కోకాకోలా, పెప్సీ కంపెనీల శీతలపానీయల ఉత్పత్తులు చాలా ప్రాచుర్యం పొందాయి. ఎన్ని స్థానిక ఉత్పత్తులు ఉన్నప్పటికీ, ఈ రెండు కంపెనీల హవా మాత్రం తగ్గడం లేదు. ఈ కంపెనీల వ్యాపారానికి సంబంధించి చరిత్ర పుటల్లో చాలా పేజీలు ఉన్నాయి. అయితే ఈ ప్రపంచ దిగ్గజ కంపెనీలు సుడాన్ దేశంలోని వివాదం కారణంగా ప్రభావితం అవుతున్నాయి. గమ్ అరబిక్ సరఫరా కొరతను అధిగమించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇది అత్యంత డిమాండ్ ఉన్న ఉత్పత్తి. కూల్ డ్రింక్స్, కాస్మెటిక్స్, మిఠాయిలు వంటి వాటి తయారీలో ఇది చాలా ముఖ్యమైన మూలపదార్థంగా ఉంది. అందుకే 1990ల నుంచి గమ్ అరబిక్ అమెరికా ఆంక్షల నుంచి మినహాయించబడింది. గమ్ అరబిక్ అకాసియా చెట్ల నుంచి లభిస్తుంది. ప్రపంచంలో 70శాతం గమ్ అరబిక్ సరఫరా ఆఫ్రికాలోని సూడాన్ సాహెల్ ప్రాంతం నుంచి ఎగుమతి జరుగుతుంటుంది. ఇది శీతల పానీయాల్లో మూలకాలను కలిపి ఉంచేందుకు దోహదపడుతుంది. రానున్న 6నెలల్లో గమ్ అరబిక్ లభ్యతఇబ్బందికరంగా మారుతుందని కంపెనీలు ఆందోళన చెబుతున్నాయి. సుడాన్‌లో పరిస్థితులు ఎప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటాయో తెలియక కొనుగోలుదారులు, విక్రయదారులు ఆందోళనలోఉన్నారు. ఈ పరిస్థితుల్లో గమ్ అరబిక్ కొనుగోలుకు కంపెనీలు ప్రత్యామ్నాయ దేశాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. గమ్ అరబిక్ లేకుండా పెప్సీ, కోక్ వంటి కంపెనీలు ఫార్ములేషన్స్ చేయలేవని గ్లోబల్ టాప్– టెన్ సప్లయర్ అయిన అగ్రిగమ్ డైరెక్టర్ వెల్లడించారు.



## వాణిజ్యం

### కృత్రిమ మేధ అణుబాంబుతో సమానం: వారెన్ బఫెట్

**వాషింగ్టన్, మే 8:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌జిపిటి వినియోగంపై ప్రపంచ దిగ్గజ పెట్టుబడిదారుడు వారెన్‌బఫెట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐని సృష్టించడం అంటే అణుబాంబును తయారు చేయడంతో సమానమని అన్నారు. దీంతో కృత్రిమ మేధస్సు వినియోగంపై ఆందోళన వ్యక్తంచేస్తున్న ప్రముఖుల్లో వారెన్ బఫెట్ కూడా ఒకరు. చాట్‌జిపిటి టూల్స్ వినియోగం వల్ల మానం మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని టెస్లాసిఇఒ ఎలాన్‌మస్క్ వ్యాఖ్యానించారు. ఏఐని నిలిపివేయాలని లేఖలు కూడా రాశారు. తాజాగా ఎలాన్ మస్క్ వ్యాఖ్యలకు ఊతం ఇచ్చేలా వారెన్ బఫెట్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. నెబ్రాస్కాలోని ఒమాహాలో జరిగిన బెర్క్‌షైర్ హాత్‌వే వార్షిక సమావేశంలో చర్చ సందర్భంగా




వారెన్ బఫెట్ ఏఐ సాంతికే పరిజ్ఞానాన్ని అణుబాంబుతో పోల్చారు. ఈ అంశాన్ని న్యూయార్క్ పోస్ట్ నివేదించింది. కొంతకాలం క్రితం ప్రముఖ బిలియనీర్, తన స్నేహితుడు బిల్‌గేట్స్ చాట్‌జిపిటి గురించి చెప్పినప్పుడు, దాని సామర్థ్యాల గురించి తెలుసుకొని ఆశ్చర్య పోయా. కానీ సాంకేతికతపై తాను కొంచెం భయపడుతున్నానని చెప్పారు. అన్ని రకాల పనులు ఒక్కరే చేయగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్నప్పుడు మనం మిగిలిన పనుల్నిచేయలేం. కొత్తగా సృష్టించలేం. మనం చేసే పని మంచిదై ఉండొచ్చు. కానీ అందులోనూ కొన్ని దుష్ప్రయోజనాలు ఉన్నాయి. అందుకు సరికొత్త నిర్వచనమే అణుబాంబు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో అణుబాంబు ప్రయోగం రుజువు చేసిందని గుర్తు చేశారు. మనం ఏం చేసినా, ఏది కనిపెట్టినా 200 యేండ్ల తర్వాత ప్రపంచానికి మేలు చేసేలా ఉండాలి. ప్రపంచం మొత్తాన్ని ఏఐ మార్చేస్తుందని నమ్ముతున్నట్లు చెప్పిన ఆయన ఏ టెక్నాలజీ మానవ మేధస్సు కంటే మెరుగ్గా ఆలోచిస్తాయని తాను అనుకోవడం లేదని స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.